RNI TELTEL/2024/89620

నేటి

శుభోదయం

ప్రతి క్షణం - ప్రజల కోసం

తెలుగు దినపత్రిక





ప్రచురణ : తెలంగాణ, సంపుటి 02, సంచిక 72, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -12, ఆదివారం - 14 - జూన్ - 2026 , వెల రూ.5/-



"వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు ప్రత్యర్థి బీజేపీనే

- వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ ఒంటరిగానే పోటీ చేస్తుంది
- బీఆర్ఎస్ ఒంటరిగానే పోటీ చేయడం మాకు కలిసొచ్చింది
- రేవంత్‌రెడ్డి నిర్ణయాలు కాంగ్రెస్ మరో 20 ఏళ్లు అధికారంలోకి రాకుండా చేస్తుంది
- వ్యక్తిగతంగా రేవంత్ రెడ్డికి నాకు పంచాయితీలు లేవు
- కేసీఆర్ బస్సు యాత్ర అప్పుడే: కేటీఆర్

కేటీఆర్ చెప్పినట్లు కిషన్‌రెడ్డి దిల్లీలో ఆడుతున్నారు

ఈటలకు పేరొస్తుందనే మెట్రోను అడ్డుకుంటున్నారు

- కుదిరితే ఓటు చోరీ.. లేదంటే సీటు చోరీ
- పవన్‌కు ఎంత స్వేచ్ఛ ఉందో... స్పందించే స్వేచ్ఛ మాకూ ఉంటుంది
- ఇదే ప్రస్తుతం భాజపా విధానం
- లేని కేసు అడ్డుపెట్టి మీనాక్షి నామినేషన్‌ను తిరస్కరింపజేశారు
- గాంధీ భావజాలాన్ని అంతమొందించాలని చూస్తున్నారు
- తుమ్మిడిహెట్టి కోసం కేంద్రం మహారాష్ట్ర నుంచి 1,500 ఎకరాలు ఇప్పించలేదా?



హైదరాబాద్: కేటీఆర్ చెప్పినట్లు కిషన్‌రెడ్డి దిల్లీలో ఆడుతున్నారు. ప్రతి మంత్రితో తెలంగాణ గురించి మాట్లాడుతున్నానని చెబుతున్న ఆయన ఆ సమావేశాలకు నన్నెందుకు పిలుచుకెళ్లలేదో చెప్పాలి. కుట్రలు లేకపోతే నన్నెందుకు ఆహ్వానించకూడదు? నిజంగా ఆయన రాష్ట్ర సమస్యలపై ప్రధానమంత్రికి లేఖలు రాసి ఉంటే వాటిని బయటపెట్టమనండి. క్యాబినెట్ సమావేశాల్లో మాట్లాడి ఉంటే ఆ మీటింగ్ మినిట్స్ విడుదల చేయమనండి. రాష్ట్రంలో 8 మంది భాజపా ఎంపీలున్నారు. ప్రస్తుతం తుమ్మిడిహెట్టి ద్వారా తెచ్చే గోదావరి జలాలన్నీ వారి నియోజకవర్గాలకే వస్తాయి. అలాంటిది వారు మహారాష్ట్ర ప్రభుత్వంతో ఎందుకు మాట్లాడరు? ఆ ప్రభుత్వాన్ని ఒప్పించి 1,500 ఎకరాలభూమి ఇప్పించకపోతే రాజీనామా చేస్తామని ప్రకటిస్తే మోదీ ఇవ్వరా? మీనాక్షి విషయంలో కాంగ్రెస్‌వారే వెన్నుపోటు పొడిచారని భాజపా నాయకులు ఆరోపిస్తున్నారు. మిగతా 2 లో

భారత సైన్యానికి కొత్త చీఫ్‌గా
లెఫ్టినెంట్ జనరల్ ధీరజ్ సేథ్



- కొత్త ఆర్మీ చీఫ్‌గా ధీరజ్ సేథ్
- జూన్ 30న బాధ్యతల స్వీకరణ
- ఉపేంద్ర ద్వివేది అదే రోజు రిటైర్
- 1986లో సైన్యంలో చేరిన సేథ్
- పలు కీలక కమాండ్లకు నాయకత్వం



అప్పుల కోసం వందల కోట్ల కమీషన్లు

- ఆ కమీషన్లతోనే ముంబై బ్రోకర్ ఏకంగా విమానం కొన్నాడు
- అన్నీ బయటపెడ్తాం: హరీశ్‌రావు
- లిడ్‌క్యాప్, చేనేత సంస్థను కాదని గుజరాత్‌లోని మార్వాడీకి రూ. 2,000 కోట్ల కాంట్రాక్టు
- కమీషన్ల అంశం తేలకపోవడంతోనే బడుల ప్రారంభం వాయిదా
- మీనాక్షి నటరాజన్ కేసుకు సంబంధించి బీజేపీకి సమాచారం ఇచ్చిందే రేవంత్‌రెడ్డి

యుద్ధాన్ని ముగించేందుకు సమయం ఆసన్నమైంది మిత్రమా!: నెతన్యాహుతో ట్రంప్

ఇరాన్‌తో ఒప్పందం కొన్ని రోజుల్లోనే కుదిరే అవకాశం



- నెతన్యాహుకు ట్రంప్ ఫోన్‌లో స్పష్టమైన సందేశం
- 60 రోజుల కాల్పుల విరమణకు ప్రతిపాదనలు
- హర్ముజ్ జలసంధి పునఃప్రారంభం ప్రతిపాదన
- అణు కార్యక్రమంపై ఇరాన్‌తో మరిన్ని చర్చలు

కూటమి ప్రభుత్వం విజయోత్సవాలు
జరుపుకోవడం సిగ్గుచేటు

సూపర్ సిక్స్ అట్టర్ ఫ్లాప్ అయిందన్న షర్మిల



అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తవుతున్న తరుణంలో... ఏపీ కాంగ్రెస్ చీఫ్ వైఎస్ షర్మిల ప్రభుత్వంపై విమర్శల వర్షం కురిపించారు. మిగతా 2 లో

అప్పులు చేయడంలో ప్రభుత్వం రికార్డులు సృష్టిస్తోందని ఎద్దేవా

పాలన అంతా మాయాబజార్ లా కనిపిస్తోందని విమర్శ

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం



ట్రిపుల్ ఐటీ ప్రవేశాల ఫలితాలు విడుదల చేసిన మంత్రి నారా లోకేశ్..

ఇలా చెక్ చేసుకోండి!

- ఆర్జీయూకేటీ ఆరేళ్ల బీటెక్ కోర్సు ప్రవేశాల ఫలితాలు విడుదల
- 2026--27 విద్యా సంవత్సరానికి 4,040 మంది విద్యార్థుల ఎంపిక
- ఎంపికైన వారిలో 96.7% మంది ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులే
- గ్రామీణ ప్రతిభను ప్రోత్సహించడమే లక్ష్యమన్న విద్యాశాఖ మంత్రి లోకేశ్

కాంగ్రెస్ ప్రభుత్వంపై కేటీఆర్ ఫైర్..
కార్యకర్తలకు దిశానిర్దేశం

సిరిసిల్లలో పార్టీ శ్రేణులతో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమావేశం

- కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు
- తనపై కోపంతో స్థానిక నేతలను వేధించొద్దని ముఖ్యమంత్రికి విజ్ఞప్తి
- ధాన్యం కొనుగోళ్లలో గన్నీ బ్యాగుల కొరతపై విమర్శలు



హైదరాబాద్: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. శనివారం సిరిసిల్లలో నిర్వహించిన పార్టీ నాయకులు, మిగతా 2 లో

మీరు అలా చేస్తే సింధు నీళ్లు రావు..
పాకిస్థాన్‌కు రాజ్‌నాథ్ సింగ్ వార్నింగ్!



- ఉగ్రవాదాన్ని పెంచిపోషిస్తే సింధు నీళ్లు అందకుండా చేస్తామని హెచ్చరించిన రాజ్‌నాథ్ సింగ్
- పహల్గాం దాడి తర్వాత సింధు జలాల ఒప్పందాన్ని నిలిపివేసినట్లు వెల్లడి
- రక్తం, నీళ్లు కలిసి ప్రవహించవన్న ప్రధాని మోదీ మాటలను గుర్తు చేసిన రక్షణ మంత్రి




అమరావతి అభివృద్ధిపై అసత్య ప్రచారం చేయొద్దు

- రాజధాని నిర్మాణ వ్యయాలపై జగన్‌కు మంత్రి నారాయణ ఘాటు కౌంటర్
- గెజిటెడ్ అధికారుల నివాసాలకు చదరపు అడుగుకు రూ. 3,684 చొప్పున కేటాయించామన్న మంత్రి
- అమరావతిలో మొత్తం 69 వంతెనలు నిర్మిస్తున్నామని వెల్లడి

పెట్టుబడులే లక్ష్యం..

నేడు సింగపూర్‌కు సీఎం చంద్రబాబు

- సింగపూర్ పర్యటనలో కీలక భేటీలు
- సింగపూర్ ప్రధాని, మంత్రులు, పారిశ్రామికవేత్తలతో సమావేశం
- అమరావతి నిర్మాణంపై సుర్బానా జురాంగ్ సంస్థతో చర్చలు
- 2026 సీఐఐ భాగస్వామ్య సదస్సు రోడ్‌షోలో పాల్గొననున్న ముఖ్యమంత్రి



అమరావతి: ఏపీకి పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా సీఎం చంద్రబాబు సింగపూర్‌లో పర్యటించనున్నారు. జూన్ 14 నుంచి సాగే ఈ పర్యటనలో రాష్ట్రానికి, ముఖ్యంగా రాజధాని అమరావతి నిర్మాణానికి నిధులు సమీకరించడంపై ఆయన ప్రధానంగా దృష్టి సారించనున్నారు. ఇందుకోసం నేడు ఉదయం బెంగళూరు నుంచి ఆయన సింగపూర్‌కు బయలుదేరి మిగతా 2 లో

భారత్ అరుదైన ఘనత.. ఖండాంతర
క్షిపణులనూ అడ్డుకునే సామర్థ్యం!


ఐసీబీఎం స్థాయి ముప్పును అడ్డుకునే సామర్థ్యం భారత్ సొంతం

వరుసగా మూడు దీవీణ ఫ్లైట్ టెస్టులు సక్సెస్

ఈ సామర్థ్యం ఉన్న అతికొన్ని దేశాల జాబితాలో భారత్

నేవల్ యాంటీ-షిప్ మిసైల్ తొలి పరీక్ష విజయవంతం

ఢిల్లీ: రక్షణ రంగంలో భారత్ మరో కీలక మైలురాయిని చేరుకుంది. దీర్ఘశ్రేణి బాలిస్టిక్ క్షిపణులను గాల్లోనే అడ్డుకుని ధ్వంసం చేసే సామర్థ్యాన్ని డీఆర్‌డీఓ విజయవంతంగా పరీక్షించింది. సముద్రంలో మిగతా 2 లో



భారత సైన్యానికి కొత్త చీఫ్‌గా

లెఫ్టినెంట్ జనరల్ ధీరజ్ సేథ్

ఢిల్లీ: భారత సైన్యానికి కొత్త ఆర్మీ చీఫ్‌గా లెఫ్టినెంట్ జనరల్ ధీరజ్ సేథ్‌ను కేంద్ర ప్రభుత్వం నియమించింది. ప్రస్తుతం ఆయన వైస్ చీఫ్ ఆఫ్ ఆర్మీ స్టాఫ్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. జూన్ 30న కొత్త ఆర్మీ చీఫ్‌గా బాధ్యతలు స్వీకరించనున్నారు. ప్రస్తుత ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది అదే రోజు పదవీ విరమణ చేయనున్నారు. దీంతో ధీరజ్ సేథ్ భారత సైన్యానికి తదుపరి అధిపతిగా బాధ్యతలు చేపట్టనున్నారు. సేథ్ నేషనల్ డిఫెన్స్ అకాడమీలో శిక్షణ పొందారు. 1986 డిసెంబర్‌లో ఆర్మర్డ్ కార్ప్స్‌లో అధికారిగా సైన్యంలో చేరారు. దాదాపు 40 ఏళ్లకు పైగా సాగిన సైనిక జీవితంలో కీలక బాధ్యతలు నిర్వహించారు. ఎడారి ప్రాంతాల్లో ఆర్మర్డ్ రెజిమెంట్‌కు నాయకత్వం వహించిన ధీరజ్ సేథ్, పశ్చిమ సరిహద్దు ప్రాంతంలో ఆర్మ్‌డ్ బ్రిగేడ్‌కు కమాండర్‌గా పనిచేశారు. జమ్మూకశ్మీర్‌లో ఉగ్రవాద వ్యతిరేక కార్యకలాపాలను పర్యవేక్షించే దళాలకు కూడా నాయకత్వం అందించారు. లెఫ్టినెంట్ జనరల్ హోదాలో భారత సైన్యంలో అత్యంత కీలకమైన స్ట్రైక్ ఫార్మేషన్లలో ఒకటైన సుదర్శన్ చక్ర కార్ప్స్‌కు కమాండర్‌గా వ్యవహరించారు. ఢిల్లీ ప్రాంత జనరల్ ఆఫీసర్ ఇన్ కమాండింగ్‌గా కూడా పనిచేశారు. ఈ సమయంలో దేశీయ, అంతర్జాతీయ సైనిక కార్యక్రమాల సమన్వయం బాధ్యతలు నిర్వర్తించారు. సైన్యాన్ని ఆధునిక అవసరాలకు అనుగుణంగా తీర్చిదిద్దడంలో ధీరజ్ సేథ్ కీలక పాత్ర పోషించారు. సైనిక సామర్థ్యాల పెంపు, భవిష్యత్ వ్యూహాల రూపకల్పన, దళాల పునర్వ్యవస్థీకరణ వంటి అంశాల్లో ఆయన సేవలు విశేష గుర్తింపు పొందాయి. ధీరజ్ సేథ్ హయ్యర్ కమాండ్ కోర్స్, నేషనల్ డిఫెన్స్ కాలేజ్‌లో ఉన్నత శిక్షణ పొందారు. ఫ్రాన్స్ రాజధాని ప్యారిస్‌లో నిర్వహించే ప్రతిష్ఠాత్మక కమాండ్ అండ్ స్టాఫ్ కోర్స్‌లో కూడా పాల్గొన్నారు. సమకాలీన సైనిక వ్యూహాలపై ఆయనకు విస్తృత అవగాహన ఉందని అధికారులు చెబుతున్నారు.

అమరావతి అభివృద్ధిపై అసత్య ప్రచారం చేయొద్దు

అమరావతి: అమరావతిలో నిర్మిస్తున్న ఎన్‌పీనెస్ హోమ్స్ నిర్మాణ వ్యయం కేంద్ర ప్రభుత్వ ప్రాజెక్టుల కంటే తక్కువగా ఉందని ఆంధ్రప్రదేశ్ మంత్రి నారాయణ స్పష్టం చేశారు. శనివారం అమరావతిలో పర్యటించిన ఆయన కొండవీటి వాగు, పాలవాగుపై జరుగుతున్న వంతెన నిర్మాణ పనులను పరిశీలించి మీడియాతో మాట్లాడారు. వైసీపీ అధినేత జగన్ అమరావతిపై తప్పుడు ప్రచారం చేస్తున్నారన్న మంత్రి... ఆయన వ్యాఖ్యలు కౌంటర్ ఇచ్చారు. గెజిటెడ్ అధికారుల నివాసాల టెండర్ రూ.1,003 కోట్లకు, చదరపు అడుగుకు రూ.3,684 చొప్పున కేటాయించబడిందని చెప్పారు. అలాగే కేంద్ర ప్రభుత్వ రెసిడెన్షియల్ కాంప్లెక్స్ టెండర్ రూ.1,234 కోట్లకు, చదరపు అడుగుకు రూ.3,945 చొప్పున అమలవుతోందని వివరించారు. అమరావతి అభివృద్ధిలో భాగంగా సీఆర్డీఏ మొత్తం 69 వంతెనలను నిర్మిస్తోందని మంత్రి వెల్లడించారు. ఇందులో ప్రధాన వాగులపై 43 వంతెనలు, ల్యాండ్ పూలింగ్ స్కీమ్ లేఅవుట్లలో మరో 26 వంతెనలు ఉన్నాయని తెలిపారు. వర్షాకాలం దృష్ట్యా వంతెన నిర్మాణ పనులను వేగవంతం చేయాలని అధికారులను మంత్రి నారాయణ ఆదేశించారు. వంతెనల సమీపంలో పేరుకుపోయిన మట్టి, తాత్కాలిక కట్టలు, ఇతర అడ్డంకులను వెంటనే తొలగించి నీటి ప్రవాహానికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు. కొండవీటి వాగు, పాలవాగు, గ్రావిటీ కాలువల పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని, అవసరమైతే అదనపు జేసీబీలను వినియోగించి పనులను వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. వచ్చే ఏడాదిలోగా 69 వంతెనల్లో అధిక భాగం పూర్తవుతాయని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు. అమరావతి అభివృద్ధి పనులపై తప్పుడు ప్రచారం చేయడం మానుకోవాలని ప్రతిపక్ష నేతలకు సూచించిన ఆయన, ఆరోపణలు చేసే ముందు వాస్తవాలను తెలుసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

"వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు ప్రత్యర్థి బీజేపీనే

హైదరాబాద్: బీజేపీకి దగ్గరిగా ఉన్న వాళ్ళే మీనాక్షి నటరాజన్ వ్యవహారంలో బయటపెట్టారని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. శుక్రవారం ఆయన మీడియాతో చిట్‌చాట్ నిర్వహించారు. "ఎవరు బయటపెట్టారో కాంగ్రెస్ వాళ్ళకి తెలుసు. మీనాక్షి నటరాజన్ కాంగ్రెస్ వాళ్లే ఓడ గొట్టారు. కాంగ్రెస్‌లో మీనాక్షి నటరాజన్ విషయం బయట పెట్టిన బ్లాక్ షిప్ ఎవరో తేల్చండి. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ మూడో ప్లేస్‌కి పరిమితమవుతుంది" అని కేటీఆర్ వ్యాఖ్యానించారు. "వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు ప్రత్యర్థి బీజేపీనే. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ ఒంటరిగానే పోటీ చేస్తుంది. బీఆర్ఎస్ ఒంటరిగానే పోటీ చేయడం మాకు కలిసొచ్చింది. వ్యక్తిగతంగా రేవంత్ రెడ్డికి నాకు పంచాయితీలు లేవు. విధానపరమైన నిర్ణయాలపై మాత్రమే పంచాయతీ. రేవంత్‌రెడ్డి నిర్ణయాలు కాంగ్రెస్ మరో 20 ఏళ్లు అధికారంలోకి రాకుండా చేస్తుంది. రేవంత్ నిర్ణయాలు బీఆర్ఎస్‌కు మంచిది. ..అధికారంలోకి రాగానే ఎయిర్ పోర్టు మెట్రో రద్దు చేశారు. మెట్రో పూర్తయి ఉంటే ట్రాఫిక్ చిక్కులు తగ్గేవి. హైడ్రాపై కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. హైడ్రా పేరుతో వసూళ్లు చేస్తున్నారు. మేము నగరంలో వంద చెరువులు బాగుచేశాం.. కానీ చెప్పుకోలేదు. రెండు చెరువులు బాగు చేసి ఉదరగుడుతున్నారు. కేసీఆర్ బస్సు యాత్ర ఉంటుంది సమయం కేసీఆర్ డిసైడ్ చేస్తారు. ఇప్పటికే 60 నియోజకవర్గాల్లో సర్ సభ్యత్వ నమోదుపై సమావేశాలు నిర్వహించాము. మిగతా 59 నియోజక వర్గాల్లో సమావేశాలు నిర్వహిస్తాం" అని కేటీఆర్ పేర్కొన్నారు. "రేవంత్‌రెడ్డి ఫ్యూచర్ లేని నాయకుడు.. ఫ్యూచర్ సిటీ అంతకంటే లేదు. జులై లో డీలిమిటెషన్ బిల్లు చేస్తారని సమాచారం ఉంది. దేశంలో డీలిమిటేషన్ చేయక పోయినా రాష్ట్ర విభజన అంశంలోనే పొందుపరిచారు కాబట్టి రెండు తెలుగు రాష్ట్రాల్లో డీ లిమిటేషన్ చేయాలని ఉంది. డీలిమిటేషన్ తర్వాతనే సీట్లు ఎవరికి అనేది ఆలోచిస్తాం. అమ్మిన భూముల డబ్బు ఎక్కడికి పోతుంది?. ఎందుకు కొత్త పథకాలు అమలు చేయడం లేదు" అంటూ కేటీఆర్ ప్రశ్నించారు.

ట్రిపుల్ ఐటీ ప్రవేశాల ఫలితాలు విడుదల

చేసిన మంత్రి నారా లోకేశ్..

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లోని రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీస్ పరిధిలోని ట్రిపుల్ ఐటీ క్యాంపస్‌లలో ప్రవేశాలకు సంబంధించిన ఫలితాలు విడుదలయ్యాయి. 2026--27 విద్యా సంవత్సరానికి గానూ ఆరేళ్ల ఇంటిగ్రేటెడ్ బీటెక్ కోర్సులో ప్రవేశాల కోసం ప్రొవిజనల్ సెలెక్షన్ జాబితాను ఏపీ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ప్రకటించారు. ఈ ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరచడం విశేషం. ఈ ఏడాది మొత్తం 44,104 దరఖాస్తులు రాగా, వారిలో 4,040 మంది విద్యార్థులను తాత్కాలికంగా ఎంపిక చేసినట్లు మంత్రి లోకేశ్ తెలిపారు. నూజివీడు, ఆర్కే వ్యాలీ (ఇడుపులపాయ), ఒంగోలు, శ్రీకాకుళం క్యాంపస్‌లలో ఈ ప్రవేశాలు కల్పించనున్నారు. ఎంపికైన వారిలో 96.7 శాతం మంది ప్రభుత్వ పాఠశాలలకు చెందిన విద్యార్థులే ఉండటం గర్వకారణమని ఆయన పేర్కొన్నారు. నాణ్యమైన ఉన్నత విద్యను అందిస్తూ గ్రామీణ ప్రతిభను ప్రోత్సహించాలన్న ఆర్జీయూకేటీ లక్ష్యం మరోసారి నెరవేరిందని లోకేశ్ హర్షం వ్యక్తం చేశారు. ఎంపికైన విద్యార్థులందరికీ ఆయన శుభాకాంక్షలు తెలిపారు. అభ్యర్థులు తమ ఎంపిక పత్రాలను (శ్రావశ్రీవష్ఱఅశీఅ ౾ప్‌వతీం) అధికారిక వెబ్‌సైట్ తీస్రబన్.అఅ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు. ఏవైనా సందేహాలుంటే, సహాయం కోసం 9552300009 అనే వాట్సాప్ హెల్ప్‌డెస్క్ నంబర్‌ను సంప్రదించవచ్చని విద్యాశాఖ అధికారులు వెల్లడించారు.

యుద్ధాన్ని ముగించేందుకు సమయం

ఆసన్నమైంది మిత్రమా!: నెతన్యాహుతో ట్రంప్

ఢిల్లీ: ఇరాన్‌తో కొనసాగుతున్న ఉద్రిక్తతలకు త్వరలోనే తెరపడే అవకాశం కనిపిస్తోంది. ఈ మేరకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహుతో ఫోన్‌లో మాట్లాడినట్లు తెలుస్తోంది. ఇరాన్‌తో శాంతి ఒప్పందం కేవలం మరికొన్ని రోజుల్లోనే కుదిరే అవకాశముందని ఆయనకు తెలిపినట్లు యాక్సియోస్ కథనం వెల్లడించింది. "ఇది మంచి ఒప్పందం.. యుద్ధాన్ని ముగించే సమయం వచ్చేసింది" అని నెతన్యాహుకు ట్రంప్ చెప్పినట్లు సమాచారం. అమెరికా, ఇరాన్ మధ్య చర్చలు తుది దశకు చేరుకున్నాయని ఇరు దేశాల అధికారులు చెబుతున్నారు. గతంలో ఇరాన్‌లో పాలన మార్పే లక్ష్యమని వాదించిన నెతన్యాహు.. ఇప్పుడు ట్రంప్ ముందుకు తీసుకెళుతున్న ఒప్పందాన్ని అడ్డుకోలేమనే అభిప్రాయానికి వచ్చినట్లు తెలుస్తోంది. ఇరాన్ అణు కార్యక్రమంపై ఇజ్రాయెల్ ఆందోళనలను ఒప్పందంలో పరిగణనలోకి తీసుకుంటారని ట్రంప్‌పై తనకు నమ్మకం ఉందని ఆయన చెప్పినట్లు అధికారులు వెల్లడించారు. అయితే ప్రతిపాదిత ఒప్పందంపై ఇజ్రాయెల్ పూర్తిగా సంతృప్తిగా లేదని సమాచారం. ఆంక్షల సడలింపుతో ఇరాన్ చమురు విక్రయాలు పెంచుకొని ఆర్థికంగా బలపడొచ్చని, అదే సమయంలో అణు కార్యక్రమాన్ని పూర్తిగా నిలిపివేయకపోవచ్చని ఇజ్రాయెల్ వర్గాలు భావిస్తున్నాయి. ఆ దేశ రక్షణ మంత్రి కాట్జ్ మాట్లాడుతూ.. అమెరికా తన ప్రయోజనాల దృష్ట్యా ఒప్పందం కుదుర్చుకుంటున్నప్పటికీ ఇరాన్ అణు కార్యక్రమం, క్షిపణులు, అనుబంధ తీవ్రవాద సంస్థల విషయంలో తమ భద్రతా ఆందోళనలు కాపాడాలని ఆశిస్తున్నామని చెప్పారు. న్యూయార్క్ టైమ్స్ కథనం ప్రకారం అమెరికా-ఇరాన్ మధ్య త్వరలో ఓ అవగాహన ఒప్పందం (ఎంవోయూ) కుదిరే అవకాశం ఉంది. ఇందులో 60 రోజుల కాల్పుల విరమణ, ఇరాన్‌పై ఆంక్షల సడలింపు, అణు కార్యక్రమంపై తదుపరి చర్చలకు మార్గం సుగమం చేసే అంశాలు ఉండనున్నాయి. అలాగే హర్మూజ్ జలసంధిని తిరిగి పూర్తిగా తెరవడం, ఇరాన్ పోర్టులపై అమెరికా దిగ్బంధనాన్ని ఎత్తివేయడం వంటి ప్రతిపాదనలు ఉన్నట్లు తెలుస్తోంది.

భారత్ అరుదైన ఘనత.. ఖండాంతర

క్షిపణులనూ అడ్డుకునే సామర్థ్యం!

సముద్రంలో శత్రు నౌకలను లక్ష్యంగా చేసుకొనే కొత్త క్షిపణి సామర్థ్యాన్ని ప్రదర్శించింది. వరుసగా నిర్వహించిన మూడు ప్రయోగాత్మక పరీక్షలు విజయవంతం కావడంతో అత్యాధునిక క్షిపణి రక్షణ వ్యవస్థలు కలిగిన దేశాల సరసన భారత్ నిలిచింది. డీఆర్‌డీఓ నిర్వహించిన మూడు వరుస పరీక్షల్లో ఇంటర్‌సెప్టర్ క్షిపణులు తమ లక్ష్యాలను కచ్చితంగా ఛేదించాయి. బహుళస్థాయి బాలిస్టిక్ మిసైల్ డిఫెన్స్ వ్యవస్థ సామర్థ్యాన్ని ఈ పరీక్షలు నిరూపించాయి. ఆధునిక క్షిపణి ముప్పులను ఎదుర్కొనేలా రూపొందించిన ఈ వ్యవస్థ శత్రు బాలిస్టిక్ క్షిపణులను లక్ష్యానికి చేరకముందే నిర్వీర్యం చేయగలదని అధికారులు తెలిపారు. ఈ విజయాలతో భారత్ ప్రపంచంలోని కొన్ని దేశాలకే ఉన్న ప్రత్యేక సామర్థ్యాన్ని సొంతం చేసుకుంది. ఖండాంతర బాలిస్టిక్ క్షిపణులు (ఐసీబీఎంలు) సహా అత్యంత ప్రమాదకరమైన క్షిపణి ముప్పును అడ్డుకునే రక్షణ వ్యవస్థను అభివృద్ధి చేసిన దేశాల జాబితాలో భారత్ చేరిందని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు. ఇది దేశ భద్రతా వ్యవస్థకు కీలక బలాన్ని చేకూర్చనుంది. మరోవైపు నేవల్ యాంటీ-షిప్ మిసైల్ (మీడియం రేంజ్) తొలి ఫ్లైట్ టెస్ట్‌ను కూడా డీఆర్‌డీఓ విజయవంతంగా పూర్తి చేసింది. మధ్యశ్రేణి దూరంలో శత్రు యుద్ధ నౌకలను కచ్చితంగా లక్ష్యంగా చేసుకునే ఈ క్షిపణి భారత నౌకాదళ దాడి సామర్థ్యాన్ని మరింత పెంచనుంది. ఈ విజయాలపై డీఆర్‌డీఓ శాస్త్రవేత్తలను రాజ్‌నాథ్ సింగ్ అభినందించారు.

కేటీఆర్ చెప్పినట్లు కిషన్‌రెడ్డి దిల్లీలో ఆడుతున్నారు

వాస్తవానికి వాళ్ల నాయకులను వాళ్లే వెన్నుపోటు పొడుస్తున్నారు. మెట్రో రైలు వస్తే అత్యధికంగా మల్కాజిగిరి పార్లమెంటు నియోజకవర్గానికి ప్రయోజనం కలుగుతుంది.. దానివల్ల ఈటల రాజేందర్‌కు పేరొస్తుందని దాన్ని రాకుండా చూస్తున్నదే కిషన్‌రెడ్డి.

హైదరాబాద్‌కు ఏటా 3% జనాభా వలసల రూపంలో వస్తున్నారు. ఇలాంటి నగరాల వృద్ధికి దోహదపడే విధంగా కేంద్ర ప్రభుత్వం కార్యాచరణ ప్రణాళిక చేయాలి. కాలుష్యంతో దిల్లీ, భారీవర్షాలతో ముంబయి, ట్రాఫిక్‌తో బెంగళూరులాంటి నగరాలు తీవ్ర ఇబ్బందులుపడుతున్నాయి. వాటన్నింటికంటే హైదరాబాద్ పరిస్థితి మెరుగ్గా ఉన్నా ప్రకృతి వైపరీత్యాల సమయంలో ఇబ్బందులు వస్తున్నందున వాటి పరిష్కారంపై కేంద్రం దృష్టిసారించాలి" అని సీఎం రేవంత్‌రెడ్డి కోరారు.

ప్రధాని మోదీ.. ఉత్తరకొరియా నియంత కిమ్‌లా వ్యవహరిస్తున్నారు. అక్కడ పేరుకు ఎన్నికలు జరుగుతాయి. కానీ బ్యాలెట్ పేపర్లపై ముందే ఓటేయాల్సిన అభ్యర్థిపేరు, గుర్తు ఉంటాయి. ప్రజలు వాటిని తీసుకొని బ్యాలెట్‌బాక్స్‌లో వేసిరావడం ఒక్కటే ఉంటుంది. ఇప్పుడు మధ్యప్రదేశ్‌లో రాజ్యసభ ఎన్నికలు కూడా అలాగే తయారయ్యాయి. మీనాక్షిపై కేసున్న విషయం గురించి కాంగ్రెస్ నేతలే చెప్పారన్న భాజపా నాయకుల ఆరోపణలు పూర్తి నిరాధారం. ఆమెపై ఎఫ్ఐఆరే లేదు. శ్రీలత, శివకుమార్‌రెడ్డి అనే ఇద్దరి మధ్య ఉన్న ప్రైవేటు వివాదం ఆమెకేం సంబంధం? శివకుమార్‌రెడ్డిపై శ్రీలత 2022లో పార్టీకి ఫిర్యాదుచేస్తే అతడిని జిల్లా పార్టీ అధ్యక్షుడిగా తొలగించాం. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో సీటు ఇవ్వలేదు. ప్రైవేటు వ్యక్తులు చేసిన ఫిర్యాదులో మీనాక్షి పేరును ప్రస్తావించారు కాబట్టే కోర్టు ఆమెకు ప్రతివాది హోదాలో సమన్లు జారీచేసింది. ఆమె కోర్టుకు వివరణ ఇస్తే దానిపై నిర్ణయం వెలువరిస్తుంది. ఎన్నికల అఫిడవిట్‌లో తెలపాల్సింది క్రిమినల్ కేసులే కానీ కోర్టులు ఇచ్చిన నోటీసుల గురించి కాదు. మోదీకి దేశంలో వెయ్యిమంది నోటీసులు ఇస్తే వాటన్నింటి గురించి అఫిడవిట్‌లో చెబుతారా? సాధ్యమైతే ఓటు చోరీ.. కాకపోతే సీటు చోరీ అన్నట్లు భాజపా వ్యవహరిస్తోందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ధ్వజమెత్తారు. మధ్యప్రదేశ్ రాజ్యసభ ఎన్నికల్లో అదే చేశారని ఆరోపించారు. కాంగ్రెస్ అభ్యర్థి మీనాక్షి నటరాజన్‌పైన ఎలాంటి క్రిమినల్‌కేసు లేకపోయినా ఉన్నట్లు చూపించి ఆమె నామినేషన్‌ను తిరస్కరించడం దారుణమైన అన్యాయమన్నారు. అతి బలవంతులమన్న అహంతో దుర్యోధనుడు, రావణాసురుడు తాము చిరకాలం ఉంటామన్న భ్రమల్లో విర్రవీగారని, కానీ ఎంత మందీమార్బలం ఉన్నా వారి మరణాన్ని ఎవ్వరూ ఆపలేకపోయారని గుర్తుచేశారు. గాంధీ ఆదర్శాలతో నడుచుకొనే మహిళా నేత మీనాక్షి నామినేషన్‌ను తిరస్కరింపజేయడం ద్వారా భాజపా నాయకులు మహాత్మాగాంధీ భావజాలాన్ని ఓడించారని ధ్వజమెత్తారు. మోదీ ఇప్పుడు ఎన్ని అరాచకాలు చేసినా కాలమే సమాధానం చెబుతుందని హెచ్చరించారు. దిల్లీలోని తన అధికార నివాసంలో విలేకర్లతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. పలు అంశాలపై స్పందించారు.

పార్లమెంటులో తృణమూల్ కాంగ్రెస్ ఎంపీలు 20 మంది వేర్పడి భాజపాలో విలీనం కావడం సాధ్యంకాదు. పార్లమెంటు, శాసనసభాపక్షాలు ఆయా పార్టీల్లో అంతర్భాగం తప్పితే అవే పార్టీలు కావు. అందువల్ల ఎప్పుడైనా విలీనం కావాలంటే పార్టీలో 2/3వంతు అంగీకరించాలి తప్పితే శాసనసభ, పార్లమెంటు పక్షంలో కాదు. పార్టీ నిర్ణయం లేకుండా విలీనం కావడం అసాధ్యం. అలాచేస్తే వారు అనర్హత కిందికి వస్తారు. రాష్ట్రంలో భారాస ఎమ్మెల్యేలెవరూ కాంగ్రెస్‌లో చేరలేదు. ఆ విషయాన్ని వారే స్పీకర్ ముందు స్వయంగా చెప్పారు. అందుకే వారెవ్వరికీ అనర్హత వర్తించలేదు.

మీనాక్షి పిటిషన్‌ను తోసిపుచ్చడం ద్వారా సుప్రీంకోర్టు తప్పు చేయలేదు. ఇది ఎన్నిక వివాదం కాబట్టి ఎన్నికల పిటిషన్ దాఖలు చేసుకోమని చెప్పింది. ఇక్కడ తప్పంతా రిటర్నింగ్ ఆఫీసర్(ఆర్వో)దే ఈసీఐది కాదు. రిటర్నింగ్ అధికారి పూర్తి పక్షపాతంగా, ఒక పార్టీ కార్యకర్తగా వ్యవహరించారు. వాస్తవానికి భాజపాకు తగిన సంఖ్యా బలం లేకపోయినా మూడో అభ్యర్థిని నిలబెట్టి ఓటు చోరీకి ప్రయత్నించింది. అది సాధ్యమయ్యే పరిస్థితి కనిపించకపోవడంతో నామినేషన్‌ను తిరస్కరింపజేయించి సీటు చోరీకి పాల్పడింది. మహిళలు, ప్రజాస్వామ్య వ్యతిరేకులైన గాడ్సే, కిమ్ జాంగ్ వున్ వీర భక్తులు.. మీనాక్షిని ఓడించి గాంధీ భావజాలాన్ని అంతమొందించాలని అనుకున్నారు. రేపు ఎన్నికల పిటిషన్‌లో ఆమె కచ్చితంగా గెలుస్తారు. తెలంగాణ గురించి మాట్లాడేందుకు పవన్ కల్యాణ్‌కు ఎంత స్వేచ్ఛ ఉందో ఆయన మాటలపై స్పందించే స్వేచ్ఛ మాకూ అంతే ఉంటుంది. ఆ స్వేచ్ఛతోనే పొన్నం ప్రభాకర్ మాట్లాడారు. పవన్‌కల్యాణ్ కార్యక్రమానికి అనుమతి ఇవ్వడం అన్నది నాచేతుల్లో లేదు. శాంతిభద్రతల సమస్యను దృష్టిలో ఉంచుకొని పోలీసులు తీసుకున్న నిర్ణయమది. ఆంధ్రప్రదేశ్‌లో జగన్ సభలకు అనుమతులు తిరస్కరించిన సందర్భాలున్నాయి. దానికి ఉపముఖ్యమంత్రిగా పవన్‌కల్యాణ్ ఏం సమాధానం చెబుతారు? ఆయన తెలంగాణకు స్వేచ్ఛగా రావొచ్చు... పోటీ చేయొచ్చు... నాకెలాంటి అభ్యంతరమూ లేదు.

అప్పుల కోసం వందల కోట్ల కమీషన్లు

హైదరాబాద్: రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా రేవంత్‌రెడ్డి ప్రభుత్వం అప్పుల కోసం ముంబైలోని బ్రోకర్‌కు వందల కోట్ల కమీషన్లు ముట్టచెప్పిందని బీఆర్ఎస్ఎల్పీ ఉపనాయకుడు హరీశ్‌రావు తీవ్రస్థాయిలో ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన కమీషన్లతోనే ఆ బ్రోకర్ ఏకంగా విమానం కొన్నా రని ఆయన స్పష్టం చేశారు. తాము కేంద్ర కార్పొరేషన్ల నుంచి రుణాలు తెస్తే రేవంత్ సర్కార్ మాత్రం రుణాలు తెచ్చుకోవడానికి కొత్తగా కమీషన్లు ఇచ్చే సంస్కృతి మొదలెట్టిందన్నారు. ఇందుకు సంబంధించిన ఆధారాలతో సహా త్వరలోనే బయటపెడతామని ఆయన స్పష్టం చేశారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ప్రగతి భవన్ నిర్మించి అక్కడ ప్రజలను కలిసేవారని, దానిని కూడా రాజకీయం చేసిన రేవంత్‌రెడ్డి ఇప్పుడు వీవీఐపీ గెస్ట్ హౌస్ పేరిట రూ. 7 కోట్లకు జీవో ఇస్తే ఇప్పటికే దానికి రూ.70 కోట్ల వ్యయం అయిందన్నారు. దాని చుట్టూ రక్షణ కోసం 17 కోట్లతో ఇనుప కంచె వేశారని, మరో 10 కోట్లతో ఫుట్‌బాల్ స్టేడియం నిర్మించుకుని బోధి పెవిలియన్ అని పేరు పెట్టుకున్నారని విమర్శించారు. సిటీ పోలీసు కమిషనర్ కార్యాలయం, ఫ్యూచర్‌సిటీ, సచివాలయం, ఎంసీఆర్ హెచ్‌ఆర్‌డీలో క్యాంపు కార్యాల యాలు ఉన్నా మరొకటి ఎందుకని విమ ర్శించారు. సీఎం ప్రతీనెలా హెలికాప్టర్‌కు రూ. 2 కోట్లు వ్యయం చేస్తున్నారని, అదీ చాలదని ఇప్పుడు రూ.5 కోట్లకు మరింత అధునాతన హెలికాప్టర్‌ను అద్దెకు తీసుకోవాలని నిర్ణయించారన్నారు. పాఠశాల, గురుకుల విద్యార్థులకు అవసర మైన దుస్తులు, బూట్లు, బెల్ట్ వంటివి చేనేత సహకార సంస్థ, లిడ్‌క్యాప్ నుంచి తమ ప్రభుత్వ హయాంలో ఇచ్చేవారని, సీఎం రేవంత్‌రెడ్డి మాత్రం కమీషన్లకు కక్కుర్తిపడి దాదాపు రూ. 2,000 కోట్ల కాంట్రాక్టును గుజరాత్‌కు చెందిన మార్వాడీకి కట్టబెట్టారని ఆరోపించారు. విద్యార్థుల కు పాఠశాల తెరిచే నాటికి దుస్తులు ఇవ్వాల్సి ఉన్నా ఇప్పటి వరకు కనీసం వస్త్రం రానేలేదని, అందుకే సాధారణంగా జూన్ 12న ప్రారంభం కావాల్సిన పాఠశాలలు వాయి దా వేశారని ఆరోపించారు. కాంట్రాక్టు పొందిన సంస్థతో కమీషన్లకు సంబంధించి తుది నిర్ణయం కాకపోవడంతో ఆలస్యమవుతోందని ఆరోపించారు. గురుకులాల విద్యార్థుల కు పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్‌లు, దుస్తులు కూడా రాలేదని దుయ్యబట్టారు. మధ్యప్రదేశ్ నుంచి రాజ్యసభకు మీనాక్షి నటరాజన్ వేసిన నామినేషన్ తిరస్కరించడానికి సీఎం రేవంత్‌రెడ్డి సన్నిహితుడే బీజేపీ నేతలకు కేసు వివరాలను అందించారని హరీశ్‌రావు స్పష్టం చేశారు. ప్రతీ దానికి సిట్, న్యాయ విచారణ, సీబీఐ, సీఐడీ విచారణ అనే సీఎం రేవంత్‌రెడ్డి మీనాక్షి కేసు సమాచారం లీక్ చేసిన ఘటనపై విచారణ జరిపించి నిగ్గదేల్చాలన్నారు. ఫార్మాసిటీ రద్దుతో రూ. 70 వేల కోట్ల పెట్టుబడులు రాష్ట్రం నుంచి తరలిపోయాయన్నారు. తాము అధికారంలోకి వచ్చాక ఫ్యూచర్ సిటీ ని రద్దు చేస్తామని, జర్నలిస్టులకు ఇళ్ల స్థలా లు ఇస్తే తాము వ్యతిరేకించమని, అయితే వివాదాలు లేని స్థలాలు ఇవ్వాలని కోరారు. ఔటర్ రింగ్ రోడ్డు లోపల జీవో 111ను ఎత్తేసేందుకు ప్రభుత్వం కుట్ర చేస్తోందని ఆరోపించారు. తమ పార్టీ గురించి పదేపదే సీఎం మాట్లాడుతున్నారంటేనే.. తమ పార్టీ బలంగా ఉన్నట్లు లెక్క అని అన్నారు. ప్రతీరోజు కేసీఆర్, బీఆర్ఎస్ పార్టీ పేరెత్తకుండా సీఎం ఉండలేరని వ్యాఖ్యానించారు.

పెట్టుబడులే లక్ష్యం..

మొదటి పేజీ తరువాయి

ఇందుకోసం నేడు ఉదయం బెంగళూరు నుంచి ఆయన సింగపూర్‌కు బయలుదేరి వెళ్లనున్నారు. ముఖ్యమంత్రి వెంట పురపాలక శాఖ మంత్రి నారాయణ, పలువురు ఉన్నతాధికారులు కూడా ఈ పర్యటనకు వెళ్లనున్నారు. పర్యటనలో భాగంగా చంద్రబాబు సింగపూర్ ప్రధాని లారెన్స్ వాంగ్‌తో పాటు ఆ దేశ ఉప ప్రధాని, వాణిజ్య మంత్రి గాన్ కిమ్ యాంగ్, విదేశాంగ మంత్రి వివియన్ బాలకృష్ణన్, హోం మంత్రి షణ్ముగమ్ వంటి కీలక నేతలతో సమావేశమవుతారు. రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను, ప్రభుత్వ విధానాలను వారికి వివరించనున్నారు. తొలుత సింగపూర్‌లోని భారత హై కమిషనర్ శిల్పక్ అంబులేతో భేటీ అయి పర్యటన అజెండాపై చర్చిస్తారు. పారిశ్రామిక, వాణిజ్య రంగాల్లో పెట్టుబడులను ఆకర్షించేందుకు గూగుల్ క్లౌడ్, జీఐసీ, వైసీహెచ్ లాజిస్టిక్స్ వంటి దిగ్గజ సంస్థల ప్రతినిధులతో చంద్రబాబు భేటీ కానున్నారు. స్టార్టప్ వెంచర్ క్యాపిటలిస్టులతో జరిగే రౌండ్‌టేబుల్ సమావేశంలో పాల్గొంటారు. నేషనల్ యూనివర్శిటీ ఆఫ్ సింగపూర్ అధ్యక్షుడితోనూ సమావేశమై విద్యా రంగంలో భాగస్వామ్యంపై చర్చిస్తారు. ఈ పర్యటనలో అత్యంత కీలకమైన అంశం రాజధాని అమరావతి. రాజధాని మాస్టర్ ప్లాన్ రూపొందించిన సుర్బానా జురాంగ్ సంస్థ ప్రతినిధులతో అమరావతి ప్రణాళికపై ప్రత్యేకంగా సమావేశం కానున్నారు. పర్యటనలో భాగంగా 'వరల్డ్ సిటీస్ సమ్మిట్'లో పాల్గొని ప్రసంగిస్తారు. అనంతరం 2026లో విశాఖలో జరగనున్న సీఐఐ భాగస్వామ్య సదస్సుకు నన్నాహకంగా ఏర్పాటు చేసిన బిజినెస్ రోడ్‌షోలో చంద్రబాబు పాల్గొంటారు. పర్యటన ముగించుకుని 16న రాత్రి 10 గంటలకు ఆయన తిరిగి స్వదేశానికి రానున్నారు. ముఖ్యమంత్రి వెంట పరిశ్రమల శాఖ కార్యదర్శి యువరాజ్, పురపాలక శాఖ ముఖ్యకార్యదర్శి సురేశ్ కుమార్, సీఆర్డీఏ అధికారుల బృందం కూడా ఈ పర్యటనలో పాల్గొంటుంది.

కూటమి ప్రభుత్వం విజయోత్సవాలు

జరుపుకోవడం సిగ్గుచేటు

మొదటి పేజీ తరువాయి

బెటర్మెంట్ లో సత్తా చాటిన ఆర్జేసి విద్యార్థులు



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఇంటర్మీడియట్ బెటర్మెంట్ ఫలితాల్లో ఖమ్మం ఆర్జేసి జూనియర్ కళాశాల విద్యార్థులు సత్తా చాటారు. సీహెచ్.త్రిష జూనియర్ ఇంటర్మీడియట్ బైపిసిలో 433/440 మార్కులు సాధించగా, సి హెచ్. సాహితీ ఇంటర్మీడియట్ జూనియర్ బైపిసి లో 424/440మార్కులు సాధించింది. కాగా ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్ లో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. తమ కళాశాలలో విద్యతో పాటు విద్యార్థులు ఆసక్తి కనబరిచే రంగాల్లో కూడా శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎస్. లక్ష్మీపతి, ఇన్చార్జి టి. ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రయాణికుల ఆరోగ్య భద్రతలో సత్తుపల్లి ఆర్టీసీ ముందుంటుంది

: డిపో మేనేజర్ గురిజాల లక్ష్మీనారాయణ

– ఐదేళ్లుగా దాతల సహకారంతో కల్లూరు బస్టాండులో మజ్జిగ పంపిణీ

– ఆర్టీసీ సేవలు అభినందనీయం : కల్లూరు మున్సిపల్ చైర్మన్ మోహన్ నాయక్, ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు పసుమర్తి చందర్రావు



ఖమ్మం,కల్లూరు, నేటి శుభోదయ ::: ప్రయాణికుల ఆరోగ్య భద్రతకు పెద్దపీట వేస్తూ సత్తుపల్లి ఆర్టీసీ వారు వేసవిలో దాతల సహకారంతో ఉచితంగా మజ్జిగ పంపిణీ, ఓ ఆర్ ఎస్ పాకెట్ల పంపిణీ అభినందనీయమని కల్లూరు మున్సిపల్ చైర్మన్ ధారావత్ మోహన్ నాయక్, ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు పసుమర్తి చందర్రావు లు అన్నారు. శనివారం కల్లూరు బస్టాండ్లో 65 రోజుల మజ్జిగ పంపిణీ కార్యక్రమం ముగింపు సందర్భంగా వారు ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రసంగించారు. గత ఐదు సంవత్సరాలుగా కల్లూరు బస్టాండులో ప్రయాణికుల సౌకర్యార్థం వేసవిలో వడదెబ్బ నుండి ఉపశమనం పొందేందుకు దాతల సహకారంతో మజ్జిగ పంపిణీ చేస్తూ ఉండడం అభినందనీయమని పలువురు ప్రశంసించారు. ఈ వేసవిలో ఏప్రిల్ 10వ తేదీ నుండి జూన్ 13వ తేదీ వరకు దాతల సహకారంతో మజ్జిగ పంపిణీ చేసి అందరి మనసులను గెలుచుకున్న సత్తుపల్లి డిపో అధికారులను వారు అభినందించారు. డిపో మేనేజర్ గురిజాల లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ఇదే వరవడిని ప్రతి సంవత్సరం కొనసాగించే విధంగా ప్రయత్నం చేస్తామని ప్రయాణికుల ఆరోగ్య భద్రత ముఖ్యమని అన్నారు. ఎక్కడా లేనివిధంగా కల్లూరు బస్టాండులో ఓఆర్ఎస్ పాకిట్ల పంపిణీ ,మజ్జిగ పంపిణీ, మినరల్ వాటర్ ఏర్పాట్లు దాతలు సహకారంతో జరగడం సంతోషకరమని అన్నారు. గత ఐదు సంవత్సరాలుగా ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమానికి సహకరిస్తున్న దాతలను డిపో మేనేజర్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ధారావత్ మోహన్ నాయక్, ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు పసుమర్తి చందర్రావు, వార్డు కౌన్సిలర్లు ఉబ్బన రాంబాబు, దాసరి సుధారాణి, గుండ్ల పుల్లారావు, నాయకులు ఖమ్మంపాటి వీరాస్వామి, యాసా శ్రీకాంత్, ఆళ్లకుంట నరసింహారావు, యనుముల రాము, ధరావత్ రవిలతో పాటు విలేజ్ బస్ ఆఫీసర్ కిన్నెర ఆనందరావు, కంట్రోలర్ యంగల వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

80 వేలతో ఉచిత చేతి పంపు ఏర్పాటు.

-ప్రజల దాహార్తిని తీర్చేందుకు..

సిడిఏ కార్యదర్శి ఏఐసీసీ రాష్ట్ర అధ్యక్షులు రెవ ఎనోష్ కుమార్



ఏన్మూర్, నేటి శుభోదయ::మండల పరిధిలో పైనంపల్లి గ్రామంలో సెంటర్ ఫర్ డెవలప్మెంట్ యాక్షన్ సంస్థ ఆధ్వర్యంలో 80 వేల రూపాయలతో ఏర్పటుచేసిన మంచినీటి చేతి పంపును శనివారం సిడిఏ కార్యదర్శి, ఏఐసిసి రాష్ట్ర అధ్యక్షులు ఏనోష్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... ప్రజలు కొన్ని సంవత్సరాలుగా మంచినీటి సమస్యతో ఇబ్బంది పడుతున్నామని గ్రామస్తులు తెలియజేయటం జరిగిందన్నారు. ప్రజలు త్రాగు నీటి కోసం ఇబ్బందులు పడుతున్న విషయం తెలిసిన వెంటనే స్పందించి సెంటర్ ఫర్ డెవలప్మెంట్ యాక్షన్ సంస్థ ద్వారా 80 వేల రూపాయల విలువగల ఉచిత చేతి పంపును ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. మండల పరిసర ప్రాంతాల్లో ప్రజల దాహార్తిని తీర్చేందుకుగాను ప్రజలు ఇబ్బందులు పడుతున్న చోట గుర్తించి వారి అవసరాలకు అనుగుణంగా ఉచితంగా చేతిపంపులను వేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఉచిత మంచినీటి పంపును ఏర్పాటు చేయటం ద్వారా గ్రామస్తులు సిడిఏ సంస్థ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మీడియా సెల్ జిల్లా అధ్యక్షులు దాసరి డేవిడ్ రాజు, దైవ సేవకులు ఎఐసిసి మండల అధ్యక్షులు బి పౌలు, ఆంధ్రేయ, యోహాను , ప్రకాష్ , భాష, మహిళలు పాల్గొన్నారు.

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఖమ్మం ప్రాంతీయ కార్యాలయం ఆధ్వర్యంలో సైబర్ మోసాలపై అవగాహన కార్యక్రమం



ఖమ్మం, నేటి శుభోదయ ::: స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్ బిఐ) ఖమ్మం ప్రాంతీయ కార్యాలయం, ఖమ్మం సైబర్ క్రైమ్ పోలీస్ విభాగంతో కలిసి ఖమ్మంలోని సర్దార్ పటేల్ స్టేడియంలో సైబర్ మోసాలు అనే సైబర్ మోసాల నివారణ అవగాహన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించింది.ఈ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన వాకథాన్లో ఎస్ బి ఐ ప్రాంతీయ మేనేజర్ వి. శ్రీనివాసరావు సుమారు 50 మంది ఎస్ బిఐ సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు. ఖమ్మం సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ డిఎస్పీ సిహెచ్ ఆర్ వి ఫణీందర్, అక్కడి ఇన్స్పెక్టర్, సబ్-ఇన్స్పెక్టర్లు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు.ఈ కార్యక్రమంలో కొత్తగా వస్తున్న సైబర్ మోసాలు, నివారణ చర్యలు, సురక్షితమైన డిజిటల్ బ్యాంకింగ్ పద్ధతులు, నేషనల్ సైబర్ హెల్ప్లైన్ 1930, అధికారిక సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ ఎఎవతీఎతీఅఎవ.స్థశీఅ.అఅ, ఎస్బిఐ టోల్-ఫ్రీ కస్టమర్ సపోర్ట్ నంబర్ 1800 1234 ద్వారా సైబర్ నేరాలను సకాలంలో రిపోర్ట్ చేయడం యొక్క ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించడంపై దృష్టి సారించారు.ప్రజా అవగాహన ర్యాలీ నిర్వహించి, పాల్గొన్నవారికి సాధారణ ప్రజలకు సమాచార కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి మంచి స్పందన లభించింది. ఇది సైబర్ భద్రతపై అవగాహనను పెంపొందించడానికి, బాధ్యతాయుతమైన డిజిటల్ బ్యాంకింగ్ పద్ధతులను ప్రోత్సహించడానికి, బ్యాంక్ యొక్క వినియోగదారుల రక్షణ ప్రయత్నాలను బలోపేతం చేయడానికి గణనీయంగా దోహదపడింది. "అప్రమత్తంగా ఉండండి – సురక్షితంగా ఉండండి సైబర్ మోసం ప్రారంభం కాకముందే దాన్ని ఆపండి." అనే నినాదంతో ముందుకు వెళ్ళాలని నిర్ణయించారు.

చొప్పకట్లపాలెంలో రెండు బోర్ వెల్స్ రిపేర్



ఖమ్మం, బోనకల్, నేటి శుభోదయ :::మండల పరిధిలోని చొప్పకట్లపాలెం గ్రామంలో గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో శనివారం రెండు బోర్ వెల్స్ రిపేర్ చేశారు. స్థానిక భక్తాంజనేయ స్వామి దేవాలయం, ఎస్.సి కాలనీలో మర్రి వీరబాబు ఇంటిదగ్గర బోర్ పంపులు గత కొంత కాలంగా మరమ్మతులు లేకపోవడంతో ఉపయోగం లేకుండా మూలన పడ్డాయి. ఈ రెండింటినీ మరమ్మతులు చేసి వాడకంలోకి తెచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పల్లా కొండలరావు, బీ.ఆర్.ఎస్ గ్రామ నాయకుడు కాటేపల్లి చంద్రశేఖర్, సిపిఎం ఒకటవ గ్రామ శాఖ కార్యదర్శి బండి శ్రీనివాసరావు, ఆంజనేయ స్వామి దేవాలయం చైర్మన్ బొగ్గారపు రామచంద్రయ్య, కమిటీ సభ్యులు సాతెల్లి ఈశ్వరాచారి, పూజారి వజ్రాల రాధాకృష్ణ,శివాలయం చైర్మన్ తాళ్లూరి రామారావు, గ్రామస్తులు ఏడునూతల నేతాజీ, పుసులూరి వెంకటేశ్వర్లు,మండెపుడి మోహన్ రావు, కొర్లపాటి జోగయ్య, గ్రామ పంచాయతీ సిబ్బంది బోయన సుధాకర్, కొత్తపల్లి రమేష్, షేక్ హస్సాన్ సాహెబ్, మిషన్ భగీరథ వాటర్ మెన్ అబ్బూరి ప్రసాద్, మెకానిక్ నిమ్మతోట శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

జువ్వా లక్ష్మీనారాయణ ధన్యజీవి



సత్తుపల్లి , నేటి శుభోదయ ::: వ్యవసాయ కుటుంబంలో జన్మించి ఉపాధ్యా యునిగా కవిగా భిన్న రంగాలలో కృషిచేసిన జువ్వా లక్ష్మీనారాయణ ధన్యజీవి అని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘ సత్తుపల్లి యూనిట్ అధ్యక్షులు ఎస్.కేశవరెడ్డి అన్నారు. శనివారం సత్తుపల్లి లో జి.వి.రమణ నిర్వహణలో జరిగిన సంతాప సమావేశంలో తొలుత లక్ష్మీనారాయణ మృతి పట్ల నివాళి ఘటించి మౌనం పాటించారు. అనంతరం సమావేశంలో పాల్గొన్న పలువురు లక్ష్మీనారాయణతో తమకు గల అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు.ప్రభుత్వ ఉపాధ్యాయునిగా తన బాధ్యతలను నిర్వర్తించి ఉద్యోగ విరమణ అనంతరం సాహిత్యం పట్ల ఆకర్షితుడై పలు పుస్తకాలు రచించి, ప్రచురించారని అన్నారు. కవిగా సామాజిక బాధ్యతను సైతం స్వీకరించి నేటి తరానికి ఆదర్శంగా నిలిచారని లక్ష్మీనారాయణ గురించి పేర్కొన్నారు. ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘ నాయకులు కేశవరెడ్డి, ఏ.యస్.ప్రకాశరావు,జి.కృష్ణయ్య, చెన్నారెడ్డి, సాంబశివరెడ్డి,చల్లగుళ్ల అప్పారావు, బూరుగు దాసు,నల్లంటి నర్సయ్య,జి.వి.రమణ,మధుసూదన రాజు, రామిశెట్టి సుబ్బారావు, సుందరయ్య,సాధు యోగానంద్ తదితరులు పాల్గొని తమ సంతాపాన్ని తెలియచేసారు.

బడిబాట రేపటి భవితవ్యానికి విజయ బాట

పి ఎం శ్రీ జడ్.పి.హెచ్.ఎస్ మల్లెమడుగు కు విశేష స్పందన



ఖమ్మం, నేటి శుభోదయ ::: పీఎం శ్రీ జడ్పీహెచ్ఎస్ మల్లెమడుగులో ప్రధానోపాధ్యాయులు కె సాంబమూర్తి ఆధ్వర్యంలో మే 14 నుండి ప్రారంభమైన బడిబాట కార్యక్రమంకు విశేష స్పందన లభించిందని ప్రైవేట్ పాఠశాలలకు వెళుతున్న విద్యార్థులు సైతం మల్లెమడుగు పాఠశాలకు రావడానికి ఆసక్తి చూపుతున్నారని పాఠశాల ప్రధానో పాధ్యాయులు కె సాంబమూర్తి, పిడి బియ్యని కృష్ణయ్య ఒక ప్రకటనలో తెలియ జేశారు. మల్లెమడుగు పాఠశాలలో చదువుతోపాటు ఆటల్లో రాష్ట్రస్థాయి ఫుట్బాల్ లో ఒక గోల్డ్ , 2 సిల్వర్ , 3 కాంస్య పతకాలు సాధించారని, విశాలమైన క్రీడా మైదానం, ప్రయోగశాల ,కంప్యూటర్ ల్యాబ్, డైనింగ్ హాల్, రుచికరమైన ఉచిత భోజనం, రెండు జతల బట్టలు, ఉచిత పాఠ్య పుస్తకాలు ,నోట్ బుక్స్, చక్కటి క్రమశిక్షణ కు మా పాఠశాల నిలయముగా నిలిచిందని వారు తెలియ జేశారు. మీ పిల్లల బంగారు భవిష్యత్ కు పి ఎం శ్రీ జెడ్పిహెచ్ఎస్ మల్లెమడుగు పాఠశాల లో మీ పిల్లలను చేర్పించండి వారికి బంగారు భవిష్యత్తు అందజేయండి అనే నినాదంతో పాఠశాల ఉపాధ్యాయులు కృష్ణవేణి, శారద, హేమలత, సుధాకర్, స్వర్ణలత, బ్రహ్మచారి, దేవమనెమ్మ, వెంకటేశ్వరరావు, కృష్ణయ్య, అరుణ, సుజాత, బాలమణి, సహదేవ్, రాజకుమారి, జానమ్మ, సోమవారం నుండి ప్రారంభమయ్యే ఈ విద్యా సంవత్సరానికి స్వాగతం పలుకుతున్నారు.

భవన నిర్మాణ కార్మికుల వేతనాల పెంపు కోరుతూ నిరసన

హెల్త్ కార్డులు, బీమా పథకాలు అమలు చేయాలని విజ్ఞప్తి

శివాలయం చౌరస్తాలో భారీగా కార్మికుల ఆందోళన



అమీన్పూర్, జూన్ 13:(నేటి శుభోదయ)అమీన్పూర్ మండలం తాపీ మేస్త్రీల యూనియన్ అధ్యక్షుడు కుంచాల నాగేంద్రబాబు ఆధ్వర్యంలో భవన నిర్మాణ కార్మికులు శనివారం భారీ ర్యాలీ నిర్వహించి శివాలయం చౌరస్తా వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న మేస్త్రీలు, కార్మికులకు వేతనాలు పెంచాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.నిరసన కార్యక్రమాన్ని ఉద్దేశించి కుంచాల నాగేంద్రబాబు మాట్లాడుతూ, నిత్యావసర వస్తువుల ధరలు, జీవన వ్యయం రోజురోజుకు పెరుగుతున్నప్పటికీ భవన నిర్మాణ కార్మికుల వేతనాలు మాత్రం అందుకు అనుగుణంగా పెరగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తినే తిండి నుంచి కాలే కట్టె వరకు ప్రతి వస్తువు ధర పెరిగిందని, అయితే కార్మికుల పరిస్థితి మాత్రం "గొర్రెకు బెత్తెడు తోక" అన్న చందంగా ఉందని అన్నారు.ప్రభుత్వానికి పెద్ద ఎత్తున ఆదాయాన్ని అందించే భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికుల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన కోరారు. కార్మికులకు హెల్త్ కార్డులు, ప్రమాద బీమా, సంక్షేమ పథకాలు అందుబాటులోకి తీసుకురావాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.భవన నిర్మాణ కార్మికుల సమస్యలను పరిష్కరించి వారి జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని నిరసనకారులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అమీన్పూర్ మండలానికి చెందిన భవన నిర్మాణ కార్మికులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

సర్కారు బడి పిల్లలకు ఏఐ పాఠాలు

– 'అన్న, అక్క మెంటార్ షిప్' పేరుతో టీచింగ్– డిగ్రీ, పాలిటెక్నిక్ విద్యార్థులే టీచర్లు

– ఇంటర్న్ చేసిన స్టూడెంట్లకు అకాడమిక్ క్రెడిట్



హైదరాబాద్, నేటి శుభోదయ ::: రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులను భావి సాంకేతిక నిపుణులుగా తీర్చిదిద్దేందుకు పాఠశాల విద్యా డైరెక్టరేట్ 'అన్న అక్క మెంటార్ షిప్' పేరుతో వినూత్న టీచింగ్ ఇంటర్న్ షిప్ ప్రోగ్రామ్ ను ప్రారంభించబోతోంది. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్, డిజిటల్ లెర్నింగ్ పై విద్యార్థులకు అవగాహన కల్పించడమే లక్ష్యంగా రూపొందించిన ఈ కార్యక్రమం జులై నుంచి సెప్టెంబర్ 2026 మధ్య రాష్ట్రవ్యాప్తంగా అమలు కానుంది. గతంలో 19 ప్రభుత్వ స్కూళ్లలో నిర్వహించిన పైలట్ ప్రాజెక్ట్ విజయవంతం కావడంతో, ఇప్పుడు దీనిని 33 జిల్లాల పరిధిలోని 8,522 సర్కారు హైస్కూళ్లకు విస్తరిస్తున్నారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా 6 నుంచి 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు సరికొత్త టెక్నాలజీపై శిక్షణ ఇస్తారు.

– ఏ తరగతికి ఏం నేర్పిస్తారంటే రాష్ట్రవ్యాప్తంగా 196 డిగ్రీ, పాలిటెక్నిక్ కాలేజీల నుంచి 39,828 మంది విద్యార్థులను ప్రభుత్వం ఏఐ మెంటార్లుగా గుర్తించింది. పాలిటెక్నిక్, డిగ్రీ 5వ సెమి స్టర్, ఏఈడీపీ కోర్సులో 3వ సెమిస్టర్ చదువుతున్న విద్యార్థులు తమ కాలేజీలకు సమీపంలో ఉన్న స్కూళ్ల కువెళ్లి ఈ క్లాసులు బోధిస్తారు. ఇందులో భాగంగా 6 నుంచి 8వ తరగతి పిల్లలకు డిజిటల్ లిటరసీ, ఇంటర్ నెట్ సేఫ్టీ, కంప్యూటేషనల్ థింకింగ్, ఏఐ ప్రాథమిక అంశాలు, గేమ్ డిజైనింగ్ నేర్పిస్తారు. అదేవిధంగా 9,10 తరగతుల విద్యార్థులకు మెషిన్ లెర్నింగ్ బేసిక్స్, పైథాన్ ప్రోగ్రామింగ్, ప్రాంప్ట్ ఇంజినీరింగ్, ఏఐ ఎథిక్స్ వంటి అడ్వాన్స్ డ్ అంశాలపై అవగాహన కల్పిస్తూ మినీ ప్రాజెక్టులు చేయిస్తారు. ఈ కార్యక్రమం మొత్తాన్ని పకడ్బందీగా పర్యవేక్షించేందుకు ప్రభుత్వం 'కోడ్ మిత్ర' అనే డిజిటల్ పోర్టల్ ను అందుబాటులోకి తెచ్చింది. దీని ద్వారా ఇంటర్న్ రిజిస్ట్రేషన్, అటెండెన్స్, స్కూల్కాలేజ్ మ్యాపింగ్ ను ట్రాక్ చేస్తారు. ఐఐటీ హైదరాబాద్, జేఎన్టీయూ, ఓయూ వంటి విశ్వవిద్యాలయాల ప్రొఫెసర్లు మాస్టర్ ఫ్యాకల్టీగా వ్యవహరిస్తూ ఈ మెంటార్లకు గైడెన్స్ ఇస్తారు. ఈ ప్రాజెక్టులో అత్యధికంగా హైదరాబాద్ జిల్లా నుంచి 9,001 మంది కాలేజీ విద్యార్థులు భాగస్వాములు కాబోతున్నారు. జిల్లా స్థాయిలో డీఈవోలు, మండల స్థాయిలో ఎంఈవోలు, స్కూల్ లెవల్లో హెడ్ మాస్టర్లు పర్య వేక్షిస్తారు. కాగా, ప్రభుత్వ బడుల్లో విజయవంతంగా 30 గంటల పాటు టీచింగ్ ఇంటర్న్ షిప్ పూర్తి చేసిన కాలేజీ విద్యార్థులకు ప్రోత్సాహకంగా ఒక 'నాన్ సీజీ పీఏ' అకాడమిక్ క్రెడిట్ ను కేటాయించనున్నారు.

మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలి

26 వేలు అమలు చేయాలి.సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు గణేష్



మంథని, జూన్ -13, నేటిశుభోదయ : మంథని మున్సిపల్ కార్యాలయం ఆవరణంలో శనివారం మున్సిపల్ కార్మికుల జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎర్రవెల్లి ముత్యంరావు, జిల్లా కమిటీ సభ్యులు బూడిద గణేష్ హాజరై వారు మాట్లాడుతూ.... అనేక సంవత్సరాలుగా మున్సిపల్ కార్మికులు చాలీచాలని వేతనాలతో విధులు నిర్వహిస్తున్నారని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టో ప్రకారం వీరందరినీ పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు.కనీస వేతనం 26 వేల రూపాయలు అమలు చేయాలని సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు అలాగే కేంద్ర ప్రభుత్వం అడ్డు అదుపు లేకుండా గ్యాస్ గ్యాస్ పెట్రోల్ డీజిల్ ధరలు మరియు నిత్యావసర సరుకుల ధరలు పెంచడంతో కార్మిక కుటుంబాలపై తీవ్రమైన బారాలు పడుతున్నారని అన్నారు.ఈ మాసంలో జరిగే దిశల వారి ఉద్యమాలలో కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ నాయకులు మల్లేష్, చందు,గట్టయ్య,రాజేష్, పోచమ్మ,సుక్కమ్మ,భాగ్య, తదితరులు పాల్గొన్నారు.

పి.ఎం.శ్రీ తెలంగాణ మోడల్ స్కూల్ జూనియర్ కళాశాల, అతిథి ఉపాధ్యాయుల అవకాశాలు



(నిజామాబాద్ రూరల్ సిరికొండ నేటి శుభోదయ ప్రతినిధి)జీబఅ13:?పి.ఎం.శ్రీ తెలంగాణ మోడల్ స్కూల్ ఁ జూనియర్ కళాశాల, సిరికొండ నందు ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరడమైనది.బోధించాల్సిన సబ్జెక్టులు: బోటనీ, జువాలజీ, కెమిస్ట్రీ.?తరగతులు: 9వ, 10వ తరగతి మరియు ఇంటర్మీడియట్ (ప్రథమ ఁ ద్వితీయ సంవత్సరం).విద్యార్హతలు: సంబంధిత సబ్జెక్టులో పోస్ట్ గ్రాడ్యుయేషన్ డిగ్రీతో పాటు, సంబంధిత సబ్జెక్టు మెథడాలజీతో బి.ఎడ్ (దీ.ఙఽ) ఉత్తీర్ణులై ఉండాలివేతనం: ప్రతి గంటకు 182/- చొప్పున, నెలకు గరిష్టంగా 18,200/- వరకు (పనిదినాలను బట్టి) గౌరవ వేతనం చెల్లించబడుతుంది.దరఖాస్తు విధానం:ఆసక్తి గల అభ్యర్థులు తమ దరఖాస్తులను సిరికొండలోని మోడల్ స్కూల్ ప్రధానోపాధ్యాయుల కార్యాలయంలో 17/06/2026 లోపు, పనిదినాల్లో ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల లోపు సమర్పించవలెను.డెమో వివరాలు:దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు 18/06/2026 న ఉదయం 10 గంటలకు పాఠశాల ప్రాంగణంలో డెమో నిర్వహించబడుతుంది.మరిన్ని వివరాలకు పాఠశాల ప్రధానోపాధ్యాయులను (9490771237) సంప్రదించగలరు.గడ్డం రాజేష్ రెడ్డి ప్రిన్సిపాల్ పి.ఎం.శ్రీ తెలంగాణ మోడల్ స్కూల్ ఁ జూనియర్ కళాశాల, సిరికొండ.

మరణించినా జీవించేలా సమాజ హితం కోసం శరీర దానం

లయన్స్ క్లబ్ మంథని అధ్యక్షుల వెంకటేష్ గౌడ్, జ్యోతిల మహోన్నత నిర్ణయం



మంథని, జూన్ -13 , నేటిశుభోదయ :మరణం తర్వాత కూడా మరో నలుగురి ప్రాణాలను నిలబెట్టేందుకు,వైద్య విద్యార్థుల పరిశోధనలకు ఉపయోగపడేలా తమ శరీరాలను దానం చేసేందుకు ఇద్దరు మానవతావాదులు ముందుకు వచ్చారు. సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ ఆఫ్ మంథని అధ్యక్షులు మేడగోని వెంకటేష్ గౌడ్ తన జన్మదినాన్ని పురస్కరించుకుని మరణానంతర శరీర దాన పత్రాలపై సంతకం చేశారు. సమాజ శ్రేయస్సు కోరి ఆయన తీసుకున్న ఈ నిర్ణయం అందరికీ స్ఫూర్తిదాయకంగా నిలిచింది.ఆయనతో పాటు సమాజ సేవలో భాగస్వామ్యం కావాలనే ఉద్దేశంతో బోడకుంటి జ్యోతి సైతం స్పందించి, తన మరణానంతర శరీర దాన పత్రాలపై సంతకం చేసి తన ఉదారతను చాటుకున్నారు.జన్మదిన వేడుకలను కేవలం సంబరాలకే పరిమితం చేయకుండా సమాజానికి ఉపయోగపడేలా ఇలాంటి మహోన్నత నిర్ణయం తీసుకోవడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా సదాశయ ఫౌండేషన్ అధ్యక్షులు వెల్ది ఆనంతరాములు మాట్లాడుతూ..... సమాజంలో అవయవ దానం, శరీర దానం పట్ల ప్రజల్లో అవగాహన పెరగాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మరణించిన తర్వాత మట్టిలో కలిసిపోయే దేహాన్ని,వైద్య పరిశోధనల కోసం దానం చేయడం ద్వారా సమాజానికి ఎంతో మేలు జరుగుతుందని కొనియాడారు.సదాశయ ఫౌండేషన్ పెద్దపల్లి మహిళా అధ్యక్షురాలు వెల్ది కవిత మాట్లాడుతూ.... మహిళలు కూడా ఇలాంటి సామాజిక చైతన్య కార్యక్రమాల్లో ముందుకు రావడం అభినందనీయమన్నారు.ఈ చైతన్యవంతమైన కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కమాన్ పూర్ అధ్యక్షులు సాన రామకృష్ణ రెడ్డి,లయన్స్ క్లబ్ విజన్ కేర్ వ్యవస్థాపక అధ్యక్షులు పూదరి దత్తాగౌడ్,లయన్స్ క్లబ్ విజన్ కేర్ అధ్యక్షులు బుద్దారి సతీష్ కుమార్, వయోవృద్ధుల సంక్షేమ సంఘం అధ్యక్షులు మేడగోని రాజమోగిలి గౌడ్,కార్యదర్శి నల్లవల్లి శంకర్,శరీర దాతలు మేడగోని వెంకటేష్ గౌడ్, బోడకుంటి జ్యోతి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దాతలను ప్రతినిధులు ప్రత్యేకంగా అభినందించి శాలువాలతో ఘనంగా సత్కరించారు.

ట్రిపుల్ ఐటి కి ఎంపికైన సత్యశోధక్ పాఠశాల విద్యార్థిని



(నిజామాబాద్ రూరల్ సిరికొండ నేటి శుభోదయప్రతినిధి)జూన్ 13: -అభినందించిన ప్రిన్సిపాల్ ఆర్.నర్సయ్య రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీస్ , ట్రిపుల్ ఐటి బాసరకు సత్యశోధక్ పాఠశాల విద్యార్థిని కె. శ్రీనిధి ఎంపికైనదని తెలుపుటకు సంతోషిస్తున్నాము. పదవ తరగతిలో 576 మార్కులు సాధించి సత్యశోధక్ పాఠశాల టాపర్ గా నిలిచిన కె. శ్రీనిధి నిన్న విడుదల చేసిన రెండవ విడుత జ్యూ (చిల్డ్రన్ అఫ్ ఆర్మీడ్ పర్సనల్) జాబితాలో ట్రిపుల్ ఐటి కి ఎంపిక కావడం వలన పాఠశాలకు, తల్లిదండ్రులకు గర్వకారణంగా నిలిచిందని పాఠశాల ప్రిన్సిపాల్ రావుట్ల నర్సయ్య తెలిపారు.ఈ సందర్భంగా శనివారం పాఠశాలలో విద్యార్థిని శ్రీనిధిని ప్రిన్సిపాల్ నర్సయ్య ప్రత్యేక జ్ఞాపికను అందించి అభినందించారు. ఈ సందర్భంగా నర్సయ్య మాట్లాడుతూ ఉన్నత విద్యలో ఉత్తమ లక్ష్యాన్ని నిర్దేశంచుకొని క్రమశిక్షణ, పట్టుదలతో సాధించుటకు కృషి చేయాలన్నారు భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించి సమాజానికి సేవ చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని తల్లిదండ్రులు గీత సంజీవ్ పాఠశాల ఉపాధ్యాయులు గంగారెడ్డి, రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

టీజీఎస్ ఆర్టీసీ ప్రభుత్వంలో విలీనం తాజా పురోగతిపై స్పష్టత

: ఖమ్మం రీజియన్ టిజిఎస్ ఆర్ టి సి రీజినల్ మేనేజర్ ఏ సరిరాం



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఈ చారిత్రాత్మక నిర్ణయానికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత సానుకూలంగా ఉందనే విషయాన్ని మీ అందరికి తెలియజేయడానికి నేను ఎంతో సంతోషిస్తు న్నాను. గత ఏప్రిల్ సమ్మె సమయంలో ముఖ్యమైన మూడు అంశాలను ప్రభుత్వం ఏర్పాటు చేసిన క్యాబినెట్ సబ్ కమిటీ పరిశీలించి సానుకూలంగా పరిగణించింది అని ఖమ్మం రీజియన్ టిజిఎస్ ఆర్ టి సి రీజినల్ మేనేజర్ ఏ సరిరాం పేర్కొన్నారు. శనివారం ఖమ్మం లో గల టిజిఎస్ ఆర్ టి సి ఆర్ ఎం ఛాంబర్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇందులో 2021 వేతన సవరణ, యూనియన్ల పునరుద్ధరణ, ఆర్టీసీ సంస్థను ప్రభుత్వంలో విలీనం చేసే అంశంపై నిర్ణయం తీసుకోవడం జరిగింది అని వివరించారు. అనంతరం ఈ ప్రక్రియను క్యాబినెట్ సబ్ కమిటీ పరిధిలోకి తెచ్చి విలీన ప్రక్రియ అత్యంత ప్రాధాన్యత కలిగిన అంశంగా ప్రభుత్వం పరిగణిస్తోంది. ఆర్టీసీ విలీన అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలిం చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఒక ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేసింది.ఈ కమిటీ ఇప్పటికే ప్రత్యేకంగా సమావేశమై, విలీనానికి సంబంధించిన అన్ని సాంకేతిక,ఆర్థిక, పరిపాలనాపరమైన అంశాలపై లోతైన సమీక్ష నిర్వహించింది అని తెలిపారు. అదేవిధంగా సమ్మెకాలంలో మిగిలిన డిమాండ్లపై ఆర్టీసీ ఈడీ ల కమిటీ కార్మిక సంఘాల తో చర్చలు జరుపుతోంది.విలీన ప్రక్రియలో ప్రతి ఒక్క కార్మికుడి స్వరం వినిపించాలనేది క్యాబినెట్ సబ్ కమిటీ యాజమాన్యం ఉద్దేశ్యం అని చెప్పారు. త్వరలో రాష్ట్రంలోని అన్ని డిపోలలో కార్మిక శాఖ పర్యవేక్షణలో అత్యంత పారదర్శక పద్ధతిలో యూనియన్ వెరిఫికేషన్ ప్రక్రియను నిర్వహించ డానికి తగిన చర్యలు తీసుకుంటున్నారు అని తెలిపారు. ఈ ఎన్నికల్లో ప్రజాస్వామ్యబద్ధంగా మెజార్టీ సాధించిన కార్మిక సంఘాల ప్రతినిధులను విలీన ప్రక్రియలో ప్రత్యక్ష భాగస్వాములను చేసి, వారి నుంచి వచ్చే విలువైన సూచనలు, సలహాలను క్యాబినెట్ సబ్ కమిటీ పరిశీలనకు పంపి.అందరికీ ఆమోదయోగ్యం గా, నూటికి నూరు శాతం పారదర్శకంగా విలీన తుది ప్రక్రియను పూర్తి చేస్తారు అని తెలిపారు.ఆర్టీసీ కార్మిక ఉద్యోగ సోదరుల భవిష్యత్తుకు భద్రత కల్పించడమే ప్రభుత్వ ధ్యేయం అని తెలిపారు. ఎప్పటిలాగే మన ఆర్టీసీ ఖమ్మం రీజియన్ సోదరులు విధులను అంకిత భావంతో నిర్వహిస్తూ సంస్థ అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో టిజిఎస్ ఆర్ టి సి డిప్యూటీ ఆర్ ఎం వి మల్లయ్య పాల్గొన్నారు.

అర్ధరాత్రి అక్రమ మట్టి రవాణాపై పోలీసుల దాడి..!

రెండు మట్టి లారీలు పట్టివేత.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, జూన్ 13,(నేటి శుభోదయం),బూర్గంపాడు మండలం నుండి భద్రాచలం పట్టణానికి ఎలాంటి అనుమతులు లేకుండా అర్ధరాత్రి సమయంలో అక్రమంగా మట్టి తరలిస్తున్న రెండు మట్టి లారీలను భద్రాచలం పోలీసులు గత రాత్రి పట్టుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించినట్లు సమాచారం. అనుమతులు లేకుండా మట్టి రవాణా జరుగుతున్నట్లు వచ్చిన సమాచారంతో పోలీసులు అప్రమత్తమై చర్యలు చేపట్టినట్లు తెలుస్తోంది.పట్టుబడిన లారీలు, వాటి యజమానులు మరియు అక్రమ మట్టి రవాణాకు సంబంధించిన పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది. ఈ ఘటనపై పోలీసులు మరింత విచారణ కొనసాగిస్తున్నట్లు సమాచారం. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు అధికారికంగా వెల్లడికావాల్సి ఉంది.

రానున్న ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా పని చేద్దాం

: బానోత్ మనీషా లక్ష్మీ మదన్ లాల్



ఖమ్మం, ఏన్కూరు, నేటి శుభోదయ ::: రానున్న ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా పని చేద్దాం అని వైరా అసెంబ్లీ నియోజకవర్గ బిఆర్ ఎస్ నాయకురాలు వైరా మాజీ ఎమ్మెల్యే బానోత్ మదన్ లాల్ కుమార్తె బానోత్ మనీషా లక్ష్మీ మదన్ లాల్ పేర్కొన్నారు. శనివారం ఏన్కూరు మండలంలో బిఆర్ ఎస్ పార్టీ నాయకురాలు బానోత్ మనీషా మదన్ లాల్ పలు చోట్ల విసృతంగా పర్యటన చేసి, ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పార్టీ నాయకులు, కార్యకర్తలు కష్టపడి పనిచేయాలని పిలుపునిచ్చారు. పార్టీకి కార్యకర్తలే వెన్న ముక్క కాంగ్రెస్ పార్టీ చేసే మోసాలను తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. మేడిపల్లిలో వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. సోడా తిరుపతయ్య కోటమ్మ కుమారుడైన హరీష్ లావణ్య వివాహానికి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, సర్పంచ్ జార సాంబయ్య, మాజీ సర్పంచ్ భూక్య విజయ కుమారి, మల్లెంపాటి మాధవరావు, ఈశ్వర్ నాయక్, చీటీ కోటేశ్వరరావు, చిట్టి మూతులు నరసరావు, పుల్లయ్య, నరేష్, వినోద్, గణేష్ ల బాబు, బుల్లయ్య, భానుమతి, బుక్య శివ గౌడ్, నరసరావు, పోనం వీరబాబు, పూణెం బాలకృష్ణ, పూనం గోపాల్, పుల్లయ్య, ముత్తయ్య, కిషోర్, బండ్ల కృష్ణ, నరసింహారావు, దావీద్, రైలు నరసింహ, దంగు నరసింహ, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

విద్యార్థుల స్వాగతానికి సిద్ధమైన తాళ్ల రామడుగు 'సర్కారు బడి



(నిజామాబాద్ రూరల్ సిరికొండ నేటి శుభోదయ ప్రతినిధి)జీబఅ13:ప్రభుత్వ పాఠశాలల పునఃప్రారంభాన్ని పురస్కరించుకుని తాళ్ల రామడుగు లో విద్యాసంస్థల ఆవరణలను శుభ్రపరిచే కార్యక్రమాన్ని గ్రామపంచాయతీ సిబ్బంది ముమ్మరంగా చేపట్టారు. శనివారం స్థానిక ప్రభుత్వ పాఠశాల ఆవరణలో పేరుకుపోయిన పిచ్చిమొక్కలు, చెత్తాచెదారాన్ని సిబ్బంది తొలగించారు.వేసవి సెలవుల అనంతరం విద్యార్థులు తిరిగి బడి బాట పట్టనున్న నేపథ్యంలో, వారి ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా ఈ ప్రత్యేక పారిశుధ్య చర్యలు చేపట్టినట్లు పంచాయతీ ప్రతినిధులు తెలిపారు. పాఠశాల పరిసరాలు ఆహ్లాదకరంగా ఉంటేనే విద్యార్థులు ఉత్సాహంగా చదువుకోగలుగుతారని, అందుకే ఈ శ్రమదాన కార్యక్రమం నిర్వహించినట్లు గ్రామ సర్పంచ్ వరలక్ష్మి సంతోష్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సుమన్ గ్రామపంచాయతీ సిబ్బంది, పాల్గొన్నారు.



తెలుగును సరళతరం చేస్తే తెలుగు కలకాలం నిలుస్తుంది

తెలుగు సులభతరం "లిపి" సృష్టికర్త-చంద్రగిరి వెంకటేశ్వర్లు ఎంపిపిఎస్ బస్వాపురం



ఖమ్మం, నేటి శుభోదయ ::: తెలుగును సరళతరం చేస్తే తెలుగు కలకాలం నిలుస్తుందని, అటువంటి తెలుగును మరింత అర్థవంతంగా సులభతరంగా చేసి ప్రపంచానికి తెలియజేసేందుకు తన వంతు పాత్రగా తెలుగును సరళతరం చేసేందుకు "లిపి" ని కనుగొన్నట్లు ఖమ్మం జిల్లా కొణిజర్ల మండలం ఎంపిపిఎస్ బస్వాపురం కు చెందిన ఉపాధ్యాయుడు చంద్రగిరి వెంకటేశ్వర్లు వెల్లడించారు.ఖమ్మం ప్రెస్ క్లబ్ లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇసుక దిబ్బలపైన, తాళపత్ర గ్రంథములపై, శిల్పాలపైన చెక్కిన ప్రతి సందర్భంలోనూ మన పూర్వీకులు "లిపి" సరళతకు చోటు కల్పిస్తూ వచ్చారు. అలా రేపటి డిజిటల్ యుగపు అవసరాలకు అనుగుణంగా అక్షరాలను సంస్కరిస్తే అనే ఆలోచనతో తెలుగు భాషను తరళతరం చేయడం ద్వారా ఇప్పటి తరం తెలుగును నేర్చుకునేలా చేస్తే తెలుగు వెలుగు ఎప్పటికీ ప్రతికి ఉంటుందని అన్నారు. ప్రస్తుతం విద్యార్థి దశలో ఉన్న వారు తెలుగును నేర్చుకోవడంలో ఎన్ని ఇబ్బందులు పడుచున్నారో మనం గమనిస్తున్నామని, ఇంగ్లీషు భాషను నేర్చుకున్నంత త్వరగా తెలుగును నేర్చుకోవడంలో విఫలం చెందుతున్నారని, దీనికి అతి పెద్ద కారణం ఒత్తులు. ఒత్తులకు ఎటువంటి ప్రాధాన్యత లేకున్నా, ఆ ఒత్తులను గుర్తు పెట్టుకోవడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ దశలో ఒత్తులను ఉపాక్షర సహిత, హంసగీత ఆధారంగా సంస్కరిస్తే మన తెలుగు మరింత వికసిస్తుందని, శ్రీశ్రీ స్ఫూర్తిగా ముత్యాల్లాంటి తెలుగక్షరాలంటూ లిపి మీద లేనిపోని సెంటిమెంట్ పెట్టుకోవడం మాని,



దాన్ని సంస్కరించినట్లయితే తన నిశ్చిత అభిప్రాయంగా ఆయన ప్రపంచ తెలుగు మహాసభ వారు ఈ విషయమై ఆలోచించడం మంచిదని "అనంతం" (1975 సం॥లో) అనే పుస్తకంలో 196వ పేజీలో ఉటంకించారని గుర్తు చేశారు. దీనిని బట్టి మనం అర్థం చేసుకోవలసింది తెలుగు లిపిని సంస్కరిస్తే కలకాలం తెలుగును భావతరాల వారు సైతం ఆస్వాదిస్తారని, ప్రస్తుతం ఎవ్వరూ తెలుగంకెలను రాసే పరిస్థితిలో లేరాని ,వాటి జాడ దాదాపుగా కనుమరుగై పోయింది. ఈ దుస్థితి తెలుగు లిపికి రాకుండా ఉండాలన్నదే మన అభిప్రాయం అన్నారు.ఒత్తులను ఎలా సంస్కరించవచ్చు అనే దానిపై వివిధ కోణాల్లో తెలుగు లిపిపై దాదాపు 11 సంవత్సరాలుగా కృషి చేసి కొన్ని సవరణలను ప్రతిపాదించడం జరిగింది. దీనిపై ఉస్మానియా యూనివర్సిటీ, రవీంద్రభారతి, శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ, ఆంధ్రా యూనివర్సిటీలలో జరిగిన పలు చర్చా కార్యక్రమాలలో పాల్గొని చర్చించడం జరిగింది. దీనికి పలువురు విద్యావేత్తలు, భాషాపండితులు, మేధావులు నన్ను ప్రశంసించడం జరిగింది. కానీ తెలుగు లిపి సంస్కరణకు మరింత ప్రచారం కల్పించాలని, భావితరాలు తెలుగు లిపికి ప్రాధాన్యం ఇవ్వాలనే ఉద్దేశ్యంతో ముందుకు వచ్చానని తెలిపారు. తెలుగు ను బతికించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.

మాజీ సర్పంచ్ నర్సింగరావును హెచ్చరించిన కనవేన శ్రీనివాస్ యాదవ్

అసత్య ఆరోపణలు చేస్తే సహించేది లేదు



మంథని, జూన్ -13, నేటిశుభోదయ :తనపై అసత్య ఆరోపణలు చేస్తే సహించేది లేదని రచ్చపల్లి మాజీ సర్పంచ్ జనగామ నర్సింగరావును మాజీ సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు కనవేన శ్రీనివాస్ యాదవ్ హెచ్చరించారు.శనివారం మంథని ప్రెస్ క్లబ్ లో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పాత్రికేయుల సమావేశాన్ని ఏర్పాటు చేసి ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ.... మాజీ సర్పంచ్ జనగామ నర్సింగరావు తనపై తప్పుడు ఆరోపణలు చేశాడని విమర్శించారు. తాను గతంలో పాలు అమ్మిన మాట నిజమేనని ఆ తర్వాత ఎల్ఐసి ఏజెంట్ గా మారి ఎక్కువ పాలసీలు చేసి ఇప్పుడు సంవత్సరానికి దాదాపు 12 లక్షలకు పైగా కమిషన్ రూపంలో తీసుకుంటున్నానని, తర్వాత వ్యాపారాలు నిర్వహిస్తూ ఎక్కువ మొత్తంలో సంపాదిస్తున్నానని అంతేకానీ ఫైరవిలు చేసి కమిషన్లతో కక్కుర్తి పడటం లేదన్నారు. తాను సంపాదించిన మొత్తం నుండే భూములు పొలాలు కొనడం జరుగుతుందన్నారు. నీవు ఎలాంటి వ్యవసాయాలు, వ్యాపారాలు చేయడం లేదు కద మరి నువ్వు మంథనిలో కరీంనగర్ లో హైదరాబాదులో భూములు కొని ఇండ్లు ఎలా కడుతున్నావు.ఏ బ్రోకరిజం చేస్తున్నావో సమాధానం చెప్పాలన్నారు. నేను సంపాదించిన ప్రతి దానికి ఆధారాలు ఉన్నాయని కావాలంటే నా అకౌంట్ నెంబర్లను సైతం అందజేస్తానన్నారు. మా ప్రభుత్వం అందిస్తున్న ఉచిత కరెంటు వాడుకోవడం లేదా అని ప్రశ్నించావని నేను ఇప్పటివరకు ఉచిత కరెంటు వాడుకోవడం లేదని దానికి సంబంధించిన రుజువులను చూపిస్తున్నానన్నారు. ఇన్ని రోజులు నీకు కండ్లు కనబడవు అనే విషయం అందరికీ తెలుసునని ఇప్పుడు చెవులు కూడా వినబడడం లేదనే విషయం మాకు అర్థమయిందన్నారు. ఎందుకంటే అప్పటి ముత్తారం టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు కిషన్ రెడ్డి ఇంట్లో మీ నాయకుడు దుద్దిళ్ల శ్రీధర్ బాబు గంజాయి ప్యాకెట్లు పెట్టమని చెప్పడం నిజం కాదా అని ప్రశ్నించారు. ఇప్పుడు కాదు ఎప్పటికీ నేను మీ నాయకుని గంజాయి బాబు అనే పిలుస్తానని పేర్కొన్నారు. నీవు కాంగ్రెస్ పార్టీలో ఉండి మీ సారు అప్పుడు ఎమ్మెల్యేగా ఉండి కూడా నీవు మా నాయకుడు పుట్ట మధు దగ్గరికి వచ్చి పనులు చేయించుకుంది నిజం కాదా అని ప్రశ్నించి రుజువులు చూపించారు. నీవు మంత్రి శ్రీధర్ బాబు శ్రీను బాబుల మెప్పుకోసం నన్ను విమర్శించడం మానుకోవాలని హెచ్చరించాడు. జనగామ నర్సింగరావు ఊరికి మంచి చేసే నాయకుడు అయితే ప్రజలు ఆదరించే వారని కానీ మొన్న జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో నీవు ఎంత ఖర్చు పెట్టినా మీ నాయకుడు ఎంత పంపిన నిన్ను ప్రజలు తిరస్కరించడం నిజం కాదా అన్నారు. ఇకనైనా నోరు అదుపులో పెట్టుకుని బాధ్యతగా వ్యవహరించమని సూచించారు. ఈ పాత్రికేయుల సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఏగోలపు శంకర్ గౌడ్, సర్పంచ్ కరెంగుల సుధాకర్,నాయకులు కనవేన కొమురయ్య, జంజర్ల శేఖర్ మంథని లక్ష్మణ్, పుప్పాల తిరుపతి, వేల్పుల గట్టయ్య, కాయితి సమ్మయ్య, గుర్రం సదానందం, పోలు కనకరాజు, ఆసిఫ్ ఖాన్, ఇర్ఫాన్, పిల్లి సత్తయ్య, వాంకుడోతు తిరుపతి, వాంకుడోతు శ్రీకాంత్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

అక్రమ ఇసుక రవాణాపై వైరా పోలీసుల ఉక్కుపాదం



వైరా, నేటి శుభోదయ ::: వ్యవస్థీకృత నేరాలకు పాల్పడుతున్న ఇసుక మాఫియాపై కఠిన చర్యలుపునరావృత నేరస్తులపై హిస్టరీ షీట్లు, ప్రత్యేక నిఘా ఏర్పాటు ప్రభుత్వానికి చెందిన సహజ వనరులైన ఇసుకను అక్రమంగా తవ్వి, రవాణా చేసి, విక్రయించడం ద్వారాప్రభుత్వ ఆదాయానికి భారీ నష్టం కలిగిస్తూ వ్యవస్థీకృత నేర కార్యకలాపాలకు పాల్పడుతున్న ఇసుక మాఫియా పై వైరా పోలీసులు మరోసారి ఉక్కుపాదం మోపారు. వైరా పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం నిర్వహించిన వాహన తనిఖీల సందర్భంగా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, ఎన్టీఆర్ జిల్లా, కంచికచర్ల మండలం, దొనబండ రీచ్ నుండి ఎటువంటి ప్రభుత్వ అనుమతులు, మైనింగ్ పర్మిట్లు, ట్రాన్స్పోర్ట్ చలానాలు, ఈ-వే బిల్లులు లేకుండా సుమారు 25 టన్నుల ఇసుకను అక్రమంగా తరలిస్తున్న ముఠాను పోలీసులు గుర్తించి పట్టుకున్నారు.ఈ కేసులో ఖమ్మం జిల్లాకు చెందిన చల్లమల్ల వెంకటేశ్వరరావు, ఆయన కుమారుడు చల్లమల్ల సుమంత్ కుమార్ అలాగే లారీ డ్రైవర్ కొండేటి ఉపేందర్లను అరెస్టు చేశారు. అక్రమ ఇసుక రవాణాకు ఉపయోగించిన అశోక్ లేలాండ్ లారీ, ఎస్కార్ట్ వాహనంగా వినియోగించిన మహీంద్రా థార్ కారు, అలాగే ఇసుక విక్రయాల కోసం వినియోగిస్తున్న టిప్పర్ వాహనాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. దర్యాప్తులో నిందితులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తక్కువ ధరకు ఇసుకను కొనుగోలు చేసి, ఖమ్మం, తెలంగాణ రాష్ట్రంలోని ఇతర ప్రాంతాల్లో అధిక ధరలకు విక్రయిస్తూ అక్రమ లాభాలు పొందుతున్నట్లు అంగీకరించారు. నిందితుల నేర చరిత్రను పరిశీలించగా, చల్లమల్ల సుమంత్ కుమార్ పై మొత్తం 12 క్రిమినల్ కేసులు నమోదై ఉండగా, వాటిలో పలు కేసుల్లో శిక్షలు కూడా విధించబడినట్లు గుర్తించబడింది.అదేవిధంగా,చల్లమల్ల వెంకటేశ్వరరావుపై ప్రస్తుత కేసుతో కలిపి మొత్తం 4 కేసులు నమోదైనట్లు దర్యాప్తులో వెల్లడైంది. గతంలోకూడా అక్రమ ఇసుక రవాణా, దొంగతనం, మోసం తదితర నేరాలలో వీరి ప్రమేయం ఉన్నట్లు నిర్ధారణ అయింది. అలవాటుగా నేరాలకు పాల్పడుతున్న ఇటువంటి వ్యక్తులపై హిస్టరీ షీట్లు ప్రారంభించడం, నిరంతర నిఘా ఏర్పాటు చేయడం, అవసరమైతే రౌడీ షీట్లు తెరవడం వంటి కఠిన చర్యలు చేపట్టనున్నట్లు వైరా పోలీసులు స్పష్టం చేశారు. వైరా పోలీసులు హెచ్చరిక అక్రమ ఇసుక తవ్వకం, రవాణా, నిల్వ, కొనుగోలు లేదా విక్రయాలలో పాల్గొనే వ్యక్తులు, వాహన యజమానులు, డ్రైవర్లు, మధ్యవర్తులు లేదా సహకరించే ఎవరైనా చట్టపరమైన చర్యల నుండి తప్పించు కోలేరు. ప్రభుత్వ ఆదాయానికి నష్టం కలిగించే, పర్యావరణ సమతుల్యతను దెబ్బతీసే ఇటువంటి అక్రమ కార్యకలాపాలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని పోలీసులు హెచ్చరించారు. ఇలాంటి నేరాలకు పాల్పడే వారిపై కేసులు నమోదు చేయడమే కాకుండా, వాహనాలను స్వాధీనం చేసుకోవడం, హిస్టరీ షీట్లు తెరవడం, పునరావృత నేరస్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం వంటి చర్యలు కచ్చితంగా అమలు చేయబడతాయని తెలిపారు. అక్రమ ఇసుక రవాణా, నిల్వ లేదా విక్రయాలకు సంబంధించిన సమాచారం తెలిసిన ప్రజలు వెంటనే పోలీసులకు తెలియజేసి చట్ట పరిరక్షణలో భాగస్వాములు కావాలని వైరా పోలీసులు విజ్ఞప్తి చేశారు. అక్రమ ఇసుక మాఫియాకు వైరా పోలీసులు స్పష్టమైన హెచ్చరిక - చట్టాన్ని ధిక్కరించే వారికి కఠిన శిక్షలు తప్పవు. అక్రమ ఇసుక రవాణా ఏ రూపంలోనైనా సహించబడదు."

ఆర్య వైశ్యులకు రాష్ట్రంలో గుర్తింపు తెచ్చిన వనమా విశ్వేశ్వరరావు

ఘన సన్మానం చేసిన రాష్ట్ర మహాసభ రాజకీయ వైస్ చైర్మన్ వజినేపల్లి చక్రవర్తి



వైరా, నేటి శుభోదయ ::: వైరా కు చెందిన ప్రముఖ ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు వనమా విశ్వేశ్వరరావు ఆర్యవైశ్య సభ్యులకు రాష్ట్రంలో గుర్తింపు తెచ్చిన మంచి మనిషి అని గత 20 సంవత్సరాలుగా చాంబర్ ఆఫ్ కామర్స్ వైరా అధ్యక్షులుగా వుంటూ నేనున్నాను అంటూ ఆర్యవైశ్యులకు కష్ట సుఖాలు పాలుపంచుకుంటూ ఆర్యవైశ్యులకు వన్నెతెచ్చిన మనిషి విశ్వేశ్వరరావు అని ఆర్యవైశ్య రాష్ట్ర మహాసభ రాజకీయ కార్యదర్శి వజినేపల్లి చక్రవర్తి పేర్కొన్నారు. శనివారం వారి నివాసం లో వనమా విశ్వేశ్వరరావును ఆర్యవైశ్య రాష్ట్ర రాజకీయ వైస్ చైర్మన్ నూకల శ్రీనివాస రావు ను ఘనంగా సన్మానం చేశారు. వైరా లో మహిళలకు కూడా రాష్ట్రంలో పదవులు అందించి వన్నె తెచ్చారని ఆయన తెలిపారు. అనంతరం ఇటీవలే ఆర్య వైశ్య రాజకీయ కార్యదర్శిగా నియమితులైన వజినేపల్లి చక్రవర్తిని వనమా విశ్వేశ్వరరావు అభినందన తెలిపి సన్మానించారు. అనంతరం వనమా విశ్వేశ్వర రావు మాట్లాడుతూ రాజకీయంగా కూడా వైశ్య సోదరులందరూ ఎదగాలని తద్వా రా అందరికీ సేవ చేసే భాగ్యంకలగా లని సూచించారు పదవులు అలంకార ప్రాయముగా మారకుండ మనస్ఫూర్తితో ప్రతి ఒక్కరు పనిచేయాలని సేవాభావం సేవ స్ఫూర్తితో అడుగు లు వేయాలని కోరారు. రాష్ట్రంలో పదవులు చేపట్టిన మహిళా సభ్యులకు ఆర్యవైశ్య సభ్యులు కు అభినందన కార్యక్రమం ఏర్పాటు చేస్తామని ఆయన తెలిపారు.



ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శిగా

తుడుం ప్రవీణ్ ఏకగ్రీవంగా ఎన్నిక



ఖమ్మం, నేటి శుభోదయ ::: భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశాలు ములుగు జిల్లా గోవిందరావుపేటలో ఈనెల 11, 12 వ తేదీలలో నిర్వహించారు. ఈ విస్తృతస్థాయి సమావేశాలలో ఖమ్మం జిల్లా కార్యదర్శిగా పనిచేస్తున్న ప్రవీణ్ ను రాష్ట్ర సహాయ కార్యదర్శిగా రాష్ట్ర కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకుంది ఎన్నికైన సందర్భంగా పలువురు ప్రవీణ్ కు అభినందనలు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రవీణ్ మాట్లాడుతూ 2013 వ సంవత్సరం నుంచి విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం చదువుతూ పోరాడు చదువుకై పోరాడు అనే నినాదంతో అనేక పోరాటాలు నిర్వహిస్తూ ప్రస్తుతం ఖమ్మం జిల్లా కార్యదర్శిగా పనిచేస్తున్న నన్ను రాష్ట్ర కమిటీ రాష్ట్ర సహాయ కార్యదర్శిగా ఎన్నుకోవడం చాలా సంతోషంగా ఉందని నా బాధ్యతను మరింత పెంచుతూ నాకు ఇచ్చిన బాధ్యతను వినియోగించుకుంటూ భవిష్యత్తులో మరింత ఉత్తేజంతో ఖమ్మం జిల్లా వ్యాప్తంగా విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థుల సమస్యలను పరిష్కరించే దాంట్లో కృషి చేస్తానని తెలియజేశారు.

సుపరిపాలనకు 12 వసంతాలు- ఖమ్మం అభివృద్ధికి కేంద్రమే అండ

- ప్రపంచ పటంలో దేశాన్ని శిఖరాగ్రాన నిలిపిన ప్రధాని మోదీ- విలేకరుల సమావేశంలో బీజేపీ రాష్ట్ర కోశాధికారి దేవకి వాసుదేవరావు



ఖమ్మం, నేటి శుభోదయ ::: గడచిన 12 ఏళ్లలో ప్రధాని మోదీ నాయకత్వంలో దేశం అన్ని రంగాల్లో సుభిక్షంగా వర్ధిల్లుతోందని, ప్రపంచ దేశాల ముందు భారతదేశం అత్యంత గౌరవప్రదమైన శిఖరాగ్ర స్థాయికి చేరుకుందని బీజేపీ తెలంగాణ రాష్ట్ర కోశాధికారి దేవకి వాసుదేవరావు ఉద్ఘాటించారు.ప్రధాని నరేంద్ర మోదీ పదవీ బాధ్యతలు చేపట్టి విజయవంతంగా 12 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా శనివారం స్థానిక కిన్నెర రెస్టారెంట్లో బీజేపీ జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పార్టీ రాష్ట్ర కోశాధికారి దేవకి వాసుదేవరావు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో రాజకీయ పరిస్థితులు ఎలా ఉన్నప్పటికీ, ఖమ్మం జిల్లా సర్వతో ముఖాభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం వేల కోట్ల రూపాయల నిధులను పారదర్శకంగా మంజూరు చేస్తోందని నాయకులు స్పష్టం చేశారు. కేవలం మాటలకే పరిమితం కాకుండా, సంక్షేమం మరియు మౌలిక వసతుల కల్పనలో కేంద్రం అందిస్తున్న సహకారాన్ని గణాంకాలతో సహా వివరించి ప్రతిపక్షాలకు దీటైన సమాధానం ఇచ్చారు. వివిధ శాఖల ద్వారా జిల్లాలో జరుగుతున్న ప్రగతిని ఈ సందర్భంగా కళ్లకు కట్టినట్లు వివరించారు.

మహిళలు, బడుగు వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా సంక్షేమ పర్వం

జిల్లాలో మహిళలు, శిశువులు, వికలాంగుల సాధికారత కోసం కేంద్రం పెద్దపీట వేసింది. సప్లిమెంటరీ న్యూట్రిషన్ ప్రోగ్రామ్ ద్వారా 52,243 మందికి పౌష్టికాహారం అందించగా, ఆరోగ్య లక్ష్మి పథకం ద్వారా 12,291 మంది గర్భిణీలు, బాలింతలకు లబ్ధి చేకూర్చారు. సఖి కేంద్రం ద్వారా వందల మందికి కౌన్సెలింగ్, పునరావాసం కల్పించారు. మిషన్ శక్తి, వాత్సల్య, బేటీ బచావో-బేటీ పఢావో వంటి పథకాల ద్వారా మహిళలకు రక్షణ కల్పిస్తున్నారు. పేదల ఆకలి తీర్చేందుకు జాతీయ ఆహార భద్రతా చట్టం కింద జిల్లాలో 4.68 లక్షల కార్డుదారులకు అండగా నిలుస్తూ, సన్నబియ్యం పంపిణీని విజయవంతంగా అమలు చేస్తున్నారు. ప్రధానమంత్రి ఉజ్వల యోజన కింద 70 వేలకు పైగా దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న మహిళలకు ఉచిత గ్యాస్ కనెక్షన్లు అందించారు. గ్రామీణాభివృద్ధి సంస్థ ద్వారా ఉపాధి హామీ వేతనాన్ని రూ. 307 కు పెంచి, ఏకంగా 30.47 లక్షల పనిదినాలు కల్పించడం ద్వారా పేదల ఖాతాల్లో రూ. 111.04 కోట్లు జమ చేశారు. జాతీయ సామాజిక సహాయ కార్యక్రమం కింద లక్షలాది మంది వృద్ధులు, వికలాంగులకు పింఛన్లు అందిస్తూ కేంద్రం తన సామాజిక బాధ్యతను చాటుకుంది.

రైతే రాజు వ్యవసాయం, ఉద్యానవనాలకు మహర్దశ

అన్నదాతల ఆర్థిక స్వావలంబన కోసం పీఎం కిసాన్ పథకం కింద జిల్లాలోని 1.43 లక్షల మంది రైతుల ఖాతాల్లోకి దళారుల ప్రమేయం లేకుండా రూ. 57.36 కోట్లు నేరుగా జమ అయ్యాయి. భూసార పరీక్షల కింద పది వేల మందికి కార్డులు పంపిణీ చేసి శాస్త్రీయ వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తున్నారు. ఆయిల్ పామ్ మిషన్ కింద 9,519 ఎకరాల్లో తోటల పెంపకం పూర్తి చేసి రూ. 21.89 కోట్ల సబ్సిడీని రైతుల ఖాతాల్లోకి చేర్చారు. మైక్రో ఇరిగేషన్, పశు సంవర్ధక శాఖ ద్వారా ఎన్ఎల్ఎం పథకంలో భాగంగా కోట్లాది రూపాయల సబ్సిడీతో గొర్రెలు, పౌల్ట్రీ యూనిట్లను ప్రోత్సహించారు. గాలికుంటు వ్యాధి నివారణకు జిల్లాలో 3.02 లక్షల పశువులకు ఉచిత వ్యాక్సినేషన్ పూర్తి చేశారు. మత్స్యకారుల సంక్షేమం కోసం పీఎంఎంఎస్వై కింద నిధులు విడుదల చేయడమే కాకుండా, ప్రమాదవశాత్తు మరణించిన మత్స్యకారుల కుటుంబాలకు రూ. 5 లక్షల చొప్పున గ్రూప్ ఇన్సూరెన్స్ పరిహారాన్ని అందించారు.

- ఆరోగ్యం, విద్య రంగాల్లో విప్లవాత్మక మార్పులు

ప్రజలందరికీ నాణ్యమైన వైద్యం అందించాలన్న లక్ష్యంతో జననీ శిశు సురక్ష కార్యక్రమం కింద వేలాది మంది గర్భిణీలకు రక్షణ కల్పించారు. నాన్-కమ్యూనికేబుల్ వ్యాధుల స్క్రీనింగ్ కింద 8 లక్షల మందికి ఉచితంగా పరీక్షలు నిర్వహించడం గొప్ప విజయం. ఖమ్మం హెడ్క్వార్టర్స్లో రూ. 23.75 కోట్లతో 50 పడకల అత్యాధునిక క్రిటికల్ కేర్ బ్లాక్ నిర్మాణం శరవేగంగా సాగుతోంది. మధిర, సత్తుపల్లి, కల్లూరు ప్రాంతాల్లోని ఆసుపత్రులను అప్గ్రేడ్ చేస్తూ కోట్లాది రూపాయల నిధులతో నూతన భవనాలను అందుబాటులోకి తెచ్చారు. ఆయుష్మాన్ భారత్ హెల్త్ అకౌంట్ ద్వారా 64 వేల మందికి డిజిటల్ కార్డులు అందించారు. విద్యా రంగంలో పీఎం శ్రీ స్కూల్స్ కింద జిల్లాలో 28 పాఠశాలలను ఎంపిక చేసి రూ. 2.22 కోట్ల వ్యయంతో మౌలిక వసతులు, ల్యాబ్లు అభివృద్ధి చేశారు. పీఎం పోషణ్ ద్వారా మధ్యాహ్న భోజనానికి రూ. 19.22 కోట్లు ఖర్చు చేయడంతో పాటు, 70 వేల మందికి పైగా విద్యార్థులకు ఉచిత యూనిఫారాలు అందజేశారు.

- పట్టణ ప్రగతి, గృహ నిర్మాణం, ఉపాధి కల్పన

సొంతింటి కల నెరవేర్చే పీఎం ఆవాస్ యోజన - అర్బన్ కింద మొదటి దశలో రూ. 127.33 కోట్లతో 2,762 ఇండ్ల నిర్మాణం పూర్తి చేసి, రెండో దశలో మరో 547 ఇండ్ల పనులను వేగవంతం చేశారు. యువతకు ఉపాధి కల్పనలో భాగంగా పీఎంఈజీపీ, పీఎం విశ్వకర్మ, పీఎంఎఫ్ఎంఈ పథకాల ద్వారా వందలాది మందికి భారీ సబ్సిడీతో కూడిన బ్యాంకు రుణాలు అందించి స్వయం ఉపాధికి బాటలు వేశారు. ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో అమృత్ స్కీమ్ ద్వారా పార్కుల అభివృద్ధి, వైరా, సత్తుపల్లి, మధిర మున్సిపాలిటీల్లో 15వ ఆర్థిక సంఘం నిధులతో సీసీ డ్రెయిన్లు, తాగునీటి ప్రాజెక్టులు, పబ్లిక్ టాయిలెట్ల నిర్మాణం పనులు రికార్డు స్థాయిలో పూర్తయ్యాయి. పీఎం సూర్య ఘర్ కింద కొణిజర్లను మోడల్ సోలార్ విలేజ్గా ఎంపిక చేసి గృహ వినియోగదారులకు భారీ సబ్సిడీలను అందిస్తున్నారు.

జాతీయ రహదారులు, రైల్వే నెట్వర్క్ తో కనెక్టివిటీలో నవశకం

రవాణా రంగంలో జిల్లా దశ దిశలు మారుతున్నాయి. కోదాడ-ఖమ్మం, సూర్యాపేట-ఖమ్మం జాతీయ రహదారుల 4-లేన్ల పనులు వంద శాతం పూర్తయి ప్రజలకు అందుబాటులోకి వచ్చాయి. వేల కోట్ల రూపాయలతో ఖమ్మం-దేవరపల్లి, వరంగల్-ఖమ్మం-విజయవాడ గ్రీన్ఫీల్డ్ హైవేల నిర్మాణం శరవేగంగా జరుగుతోంది. ధంసలాపురం ఆర్ఓబీ నిర్మాణం తుది దశకు చేరుకుంది. దానికి తోడు పీఎంజీఎస్వై ద్వారా మారుమూల గ్రామాలకు సైతం వందల కోట్ల నిధులతో తారు రోడ్లు, ఉపాధి హామీ కింద 2,257 సీసీ రోడ్ల నిర్మాణం పూర్తయింది. అమృత్ భారత్ స్టేషన్ పనుల కింద ఖమ్మం, భద్రాచలం రైల్వే స్టేషన్లను ఆధునీకరిస్తున్నారు. డోర్నకల్ జంక్షన్ వరకు మూడో రైల్వే లైన్ పూర్తి కావడం, కొత్త లైన్ల కోసం భూసేకరణ వేగంగా జరగడం ఈ ప్రాంత అభివృద్ధికి కేంద్రం ఇస్తున్న ప్రాధాన్యతకు అద్దం పడుతోంది. టెలికాం రంగంలో బీఎస్ఎన్ఎల్ ఆధ్వర్యంలో 175 హై-స్పీడ్ 4జి టవర్ల ఏర్పాటు, వేలాది ఇళ్లకు బ్రాడ్బ్యాండ్ కనెక్షన్లతో డిజిటల్ విప్లవం కొనసాగుతోంది. మైనింగ్ ప్రభావిత ప్రాంతాల అభివృద్ధికి జిల్లా ఖనిజ ఫౌండేషన్ ద్వారా ఏకంగా రూ. 307 కోట్ల నిధులు క్రెడిట్ కావడం, అటవీశాఖలో కాంపా నిధులతో ప్లాంటేషన్ పనులు విజయవంతం కావడం జిల్లా పచ్చదనానికి, ప్రగతికి సాక్ష్యంగా నిలుస్తున్నాయి. అభివృద్ధికి మారుపేరుగా మారిన మోదీ ప్రభుత్వానికి ప్రజలు ఎల్లప్పుడూ అండగా ఉంటారని బీజేపీ నాయకులు ఈ సందర్భంగా ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధులు వాకధాని పుల్లారావు యాదవ్, నంబూరి రామలింగేశ్వర రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రుద్ర ప్రదీప్, గోంగూర వెంకటేశ్వర్లు, జిల్లా ప్రధాన కార్యదర్శులు గుత్తా వెంకటేశ్వరరావు, నల్లగట్టు ప్రవీణ్ కుమార్,జిల్లా ఉపాధ్యక్షులు నకిరేకంటి వీరభద్రం, రవి రాథోడ్, బండారి నరేష్ కిసాన్ మోర్చా రవి గౌడ్, బోయినపల్లి సురేష్, కందుల శ్రీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

దశదిన కర్మకు హాజరైన సత్తుపల్లి మాజీ శాసన సభ్యులు సండ్ర వెంకట వీరయ్య



కల్లూరు, నేటి శుభోదయ ::: మండల పరిధి చెన్నూరు గ్రామంలో బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు పాటిబండ్ల సురేంద్ర తండ్రి అయినటువంటి పాటిబండ్ల నాగయ్య ఇటీవల కాలంలో మృతి చెందిన విషయం అందరికీ తెలిసిందే. అందులో భాగంగా, పాటిబండ్ల నాగయ్య యొక్క దశదిన కార్యక్రమంలో శనివారం సత్తుపల్లి మాజీ శాసన సభ్యులు సండ్ర వెంకట వీరయ్య తో పాటుగా బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు, చెన్నూరు సొసైటీ అధ్యక్షులు పాలెపు రామారావు లు మాట్లాడుతూ నాగయ్య మృతి ఆ యొక్క కుటుంబానికి తీరని లోటు అని ఆ లోటు ఎవరు తీర్చలేనిదని అన్నారు.అనంతరం నాగయ్య కుటుంబ సభ్యులు లకు ప్రగాఢ సానుభూతిని జేశారు.కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ పార్టీ మండల అధ్యక్షులు, చెన్నూరు సొసైటీ అధ్యక్షులు పాలెపు రామారావు, మాజీ జెడ్పీటీసీ కట్టా అజయ్ కుమార్ చెన్నూరు గ్రామ సర్పంచ్ జినుగు శ్రీనివాసరావు, వివిధ గ్రామాల మాజీ ప్రజా ప్రతినిధులు చిన్నారావు, మాదల వెంకటేశ్వరరావు, మాదల రవి, బి.ఆర్.ఎస్ పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు, పాలెపు అనుచరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

చింతకాని మండలంలో సుడి గాలి పర్యటన చేసిన లింగాల కమల్ రాజు

ఖమ్మం, చింతకాని, నేటి శుభోదయ ::: చింతకాని మండలంలో పలు కార్యక్రమాల్లో పాల్గొన్న మాజీ జడ్ పి మాజీ ఛైర్మన్ లింగాల కమల్ రాజు.శనివారం మధిర అసెంబ్లీ నియోజకవర్గం చింతకాని మండలంలోని నాగులవంచ రైల్వే కాలనీ, తిర్లాపురం గ్రామాల్లో పర్యటించి పలు కుటుంబాలను పరామర్శించారు. ఖమ్మం జిల్లా మాజీ జడ్పీ ఛైర్మన్, బిఆర్ ఎస్ పార్టీ మధిర నియోజకవర్గం ఇన్చార్జి లింగాల కమల్ రాజు ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం హామీల అమలు విషయంలో ఘోరంగా వైఫల్యం చెందిందని విమర్శించారు. ముందుగా నాగలవంచ రైల్వేకాలని మాజీ సర్పంచ్ పరిటాల యలమంద నాయనమ్మ మరణించినందున వారిని పరామర్శించి వారి కుటుంబానికి సానుభూతి తెలిపారు. అనంతరం తిర్లాపురం మాజీ సర్పంచ్ బండి రామారావు తండ్రి బండి వెంకటేశ్వర్లు దశదిన కర్మకు హాజరై వారి చిత్రపటానికి నివాళులర్పించి వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల బిఆర్ ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

దోపిడీకి పాల్పడుతున్న వ్యాపారులు

- పట్టించుకోని అధికార యంత్రాంగం

- నష్టపోతున్న అమాయక రైతాంగం : కొల్లు వెంకటేశ్వర రావు



కోదాడ , నేటి శుభోదయ ::: ఫర్టిలైజర్స్ వ్యాపారులు అమాయకపు రైతన్నలను నిలువునా దోచుకుంటున్నా అధికారులు తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారని తెలుగు రైతు సంఘం రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి కొల్లు వెంకటేశ్వరరావు ఆరోపించారు. శనివారం కోదాడ లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఓపక్క ఒక్కో యూరియా బస్తా 470/-రూ.లు, ఒక్కో డిఏపీ బస్తా 1,650/-రూ.ల చొప్పున నిస్సిగ్గుగా, నిర్భయంగా అమాయక రైతులకు బహిరంగంగా అమ్ముతున్నా, మరోపక్క దండలు వేయించుకుంటంలో ఎమ్మెల్యేలు, దందుకోవడంలో ఫర్టిలైజర్స్ డీలర్లు బిజీగా ఉన్నారని ఏద్దేవా చేసారు. యూరియా బస్తా ఒక్కంటికి 266.50, డిఏపీ బస్తా ఒక్కంటికి 1,350/- రూ.ల కంటే ఎక్కువ ధరకు అమ్మటం నేరమని చెప్పారు. ఐనప్పటికీ నిలువునా రైతన్నలను దోచుకుంటూ డీలర్లు బహిరంగంగా నేరానికి పాలుపడుతున్నా తమకేమి పట్టనట్లు, తమకేమీ బాధ్యత లేనట్లు వ్యవహరిస్తూ ప్రజల సొమ్మును జీతాలుగా తీసుకొని కడుపు నింపుకొనే అమాత్యులు, అధికారులు సిగ్గు పడాలని ఆగ్రహం వ్యక్తం చేసారు. ఇప్పటికైనా అమాత్యులు, అధికారులు తక్షణమే ఫర్టిలైజర్స్ డీలర్ల దోపిడీకి అడ్డుకట్టవేయాలని, లేనిపక్షంలో రైతుల ఉసురు తగిలి పతనం కాక తప్పదని ప్రజాప్రతినిధులను, వ్యవసాయశాఖ అధికారులను హెచ్చరించారు.

ప్రభుత్వ బడిని సద్వినియోగం చేసుకోవాలి



నేలకొండపల్లి, నేటి శుభోదయ ::: ప్రభుత్వ పాఠశాలలను సద్వినియోగం చేసుకోవాలని బోదులబండ సర్పంచ్ కట్టెకోల నాగార్జున సూచించారు. మండలం లోని బోదులబండ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనుంతుల నరేందర్ ఆధ్వర్యంలో శనివారం బడిబాట కార్యక్రమం ను నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి విస్తృతంగా ప్రచారం చేశారు. ప్రభుత్వ బడిలో ప్రభుత్వం అందించే సౌకర్యాల గురించి వివరించారు. తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాల లో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో బోధన అందిస్తారని పేర్కొన్నారు. ఉచిత నోట్, పాఠ్య పుస్తకాలు, ఏక రూప వస్త్రాలు. మధ్యాహ్నం భోజనం తో పాటు కూడిన నాణ్యమైన విద్య ను అందిస్తారని తెలిపారు. ప్రవేట్ మోజు లో పడి ప్రభుత్వ విద్య ను నిర్లక్ష్యం చేయవద్దని సూచించారు. ప్రభుత్వం విద్య ను బలోపేతం చేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అనంతుల నరేందర్, యువజన సంఘాల ప్రతినిధి గుండు మహేష్, గ్రామ పెద్దలు యల్లయ్య, కె.మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

నూతన సీఐ నరసింహారెడ్డికి శుభాకాంక్షలు

మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా ఆర్టీఏ సభ్యుడు జైపాల్రెడ్డి



శామీర్పేట్, జూన్ 13 (నేటి శుభోదయ):శామీర్పేట్ సర్కిల్ ఇన్స్పెక్టర్గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన నరసింహారెడ్డిని మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ఆర్టీఏ సభ్యుడు బి. జైపాల్రెడ్డి శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువాతో సత్కరించి, మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ పి. బాలేష్, కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు వై. శంకర్ గౌడ్, మాజీ సర్పంచ్ యాదగిరి, మాజీ వార్డు సభ్యుడు ఎస్. ఆనంద్, ఇందిరమ్మ కమిటీ సభ్యుడు ఆర్. శ్రీనివాస్ యాదవ్, మేడ్చల్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కె. రమేష్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నూతన సీఐ నరసింహారెడ్డి శామీర్పేట్ ప్రాంత ప్రజలకు మెరుగైన పోలీసు సేవలు అందిస్తూ, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆకాంక్షించారు. నూతన బాధ్యతల్లో విజయవంతంగా ముందుకు సాగాలని కోరుతూ తమ అభినందనలు తెలియజేశారు.

సర్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

నిమ్మ వాగు 3.60 కోట్ల మంజూరు. ఈనెల 16న బి.ఆర్ పురం సబ్ స్టేషన్ భూమి పూజ, -తిమ్మరావుపేట ఎ.డి ఆఫీస్ కు శంకుస్థాపన.



ఏన్కూర్, నేటి శుభోదయ::వైరాలో నిర్వహించే ఎస్ ఐ ఆర్ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీకి చెందిన బిఎల్ఓలు , గ్రామ అధ్యక్షులు, వివిధ గ్రామాల సర్పంచులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని ఏన్కూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు స్వర్ణ నరేందర్ పిలుపునిచ్చారు. ఏన్కూరు మండల కేంద్రంలోని మార్కెట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ..... ఈనెల 15న వైరాలో నిర్వహించే ఎస్ ఐ ఆర్ కార్యక్రమానికి గ్రామ శాఖ అధ్యక్షులు, సర్పంచులు, బిఎల్ఓలు, కార్యకర్తలు హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ముఖ్య నాయకులు తగిన సలహాలు సూచనలు ఇవ్వడం జరుగుతుందని, ఈనెల 16న బురద రాఘవాపురం సబ్ స్టేషన్. కు భూమి పూజ కార్యక్రమం .అదేవిధంగా తిమ్మారావుపేట ఏడి ఆఫీసుకు ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ శంకుస్థాపన చేస్తారని ఈ కార్యక్రమాన్ని పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున విజయవంతం చేయాలని కోరారు. ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న నిమ్మ వాగు బ్రిడ్జి నిర్మాణానికి 3.60 కోట్ల రూపాయలు ఎమ్మెల్యే చొరవతో మంజూరు చేసినట్లు తెలిపారు. నిమ్మ వాగు నిర్మాణం ఎన్నో ఏళ్ల కల నెరవేరిందని, ఈసందర్భంగా వైరా ఎమ్మెల్యే ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైర్మన్ లచ్చిరాం నాయక్ , రేపల్లె వాడ సర్పంచి సురేష్ నాయక్, నిమ్మల నరేందర్, మాలోతు నరసింహారావు, ప్రసాద్, సీతారాములు తదితరులు పాల్గొన్నారు

దారెంట చెత్త వాహనదారుల తంటా

- జిల్లా కలెక్టర్ ఆదేశాలు పాటించని వైనం

- కంపు కొడుతున్న రహదారుల వెంట పెంట దిబ్బలు



నేలకొండపల్లి, నేటి శుభోదయ ::: ఖమ్మం-కోదాడ ప్రధాన రహదారి వెంట పెంట కుప్పలు, తీవ్ర దుర్గంధం వెదజల్లుతున్నాయి.

నేలకొండపల్లి మండలం లోని తిరుమలాపురం గ్రామంలో ఖమ్మం-కోదాడ రహదారి వెంట పెంట కుప్పలు కంపు కొడుతున్నాయి. ప్రయాణికులు ఆ రహదారి వెంట వచ్చే, పోయే వారు ముక్కు మూసుకుని పోవాల్సిందే. స్థానికులు కూడ అనారోగ్యం బారిన పడే అవకాశం ఉంది. రోడ్డు వెంట పెంట కుప్పలను పెట్టనీయవద్దని, నిబంధనలు ఉల్లంఘించే వారి పై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. కానీ స్థానిక అధికారులకు ఆదేశాలు బేఖాతరు చేస్తున్నారు. దీంతో రోడ్ల వెంట "పెంట కుప్పలు దర్శనమిస్తున్నాయి. కొందరు ఇంటి వ్యర్థాలు. ప్లాస్టిక్ సంచులు, కుళ్లిపోయిన ఆహార పదార్థాలను రహదారి పక్కనే పడేస్తున్నారు. దీంతో వాహనదారులు, పాదచారులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. ఇప్పటికైనా స్పందించి వెంటనే పెంట కుప్పలను తొలిగించి కలెక్టర్ ఆదేశాలను అమలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

తెలంగాణ రాష్ట్ర మహాసభ మహిళా ఉపాధ్యక్షులుగా కొదమూరు భాగ్యలక్ష్మి కార్యవర్గ సభ్యురాలు నాగ మల్లీశ్వరి



వైరా, నేటి శుభోదయ ::: తెలంగాణ రాష్ట్ర మహా సభ మహిళ ఉపాధ్యక్షులుగావైరా కు చెందిన కొదమూరు భాగ్యలక్ష్మి కార్యవర్గ సభ్యురాలగా నాళ్ళ నాగమల్లేశ్వరి లను నియమిస్తూ నియామక పత్రాన్ని రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ మహిళ సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు రాయపూడి భవాని అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్యవైశ్య మహాసభ కార్యక్రమాలో చురుకుగా పాల్గొంటామని వారు తెలిపారు మహాసభ కార్యక్రమాల్లో అందరూ చేరే విధంగా కృషి చేస్తామని వారు తెలిపారు. వనమా విశ్వేశ్వరరావు ద్వారా మాకు పదవుల లభించటం పట్ల వారు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు వనమా విశ్వేశ్వరరావు, ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర రాజకీయ కమిటీ వైస్ చైర్మన్ నూకల శ్రీనివాసరావు, నూకల ప్రసాద్ రావు, డాక్టర్ పెరుమాళ్ళ కృష్ణమూర్తి, వజినే పల్లి చక్రవర్తి, కొదమూరు రవి, మిట్టపల్లి కిరణ్, కొల్లా రాంబాబు, గజ్జల కృష్ణ, రంగా వాసవి, నూకల అన్నపూర్ణ, రాయపూడి రజిని, గజ్జల మణి, మిట్టపల్లి మహాలక్ష్మి, రాయల అన్నపూర్ణ తదితరులు హర్షం ప్రకటించారు.

మహిళల ఆర్థికాభివృద్ధిలో నైపుణ్యాలే ఆస్త్రాలు

: తహసిల్దార్ అరుణ

ఖమ్మం, నేటి శుభోదయ ::జన్ శిక్షణ సంస్థాన్ ఖమ్మం జిల్లా డైరెక్టర్ వై రాధాకృష్ణ ఆధ్వర్యంలో శనివారం తనికెళ్ళ గ్రామ సర్పంచ్, సెక్రటరీ సహకారంతో మహిళలకు ఉచిత టైలరింగ్, బ్యూటిషన్ శిక్షణలు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా కొణిజర్ల తహసీల్దార్ అరుణ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో వృద్ధి చెందాలంటే నైపుణ్యాలను అస్త్రాలుగా చేసుకోవాలని, అప్పుడే మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందుతారని తహసీల్దార్ అరుణ పేర్కొన్నారు. కొణిజర్ల మండల తనికెళ్ళ గ్రామంలో సర్పంచ్ కళావతి అధ్యక్షతన జన శిక్షణ సంస్థాన్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో తహసిల్దార్ అరుణ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. మహిళలు అవని నుండి ఆకాశం వరకు అన్ని రంగాలలో పాల్గొని తమ ప్రతిభను చాటుకుంటున్నారని ప్రశంసించారు. సమాజంలో సగభాగమైన మహిళలు ఆర్థిక రంగంలో కూడా తమ వంతు పాత్రను పోషిస్తూ దేశ ప్రపంచ దేశాల ఆదాయాల పెంపకంలో, ఉత్పత్తిలో విశేష ప్రతిభప్రదర్శనలు చూపెడుతున్నానని కొనియాడారు. మహిళలు, విద్య ఆరోగ్యంగా, ఆర్థిక రంగాలలో విషయాలను నేర్చుకున్నట్లయితే ఆ కుటుంబం, ఆ సమాజం ఉన్నత స్థాయిలో ఉంటుందని అన్నారు. ముఖ్యంగా నానాటికి కుటుంబ విలువలు సామాజిక విలువలు అంతరార్థనమై పోయి సమాజం చిన్నాభిన్నమై పోతున్నదని, ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో మహిళలు ప్రధాన భూమిక పోషించి ఆ విలువలను కాపాడాలని కోరారు.ప్రస్తుతం ప్రపంచం దేశం ఎదుర్కొంటున్న ఆర్థిక అస్తవ్యస్త పరిస్థితుల్లో పొదుపు మంత్రాన్ని పాటించి కుటుంబాన్ని కాపాడుకోగలిగిన శక్తి స్త్రీలకు మాత్రమే సాధ్యమని అన్నారు. తనికెళ్ల గ్రామపంచాయతీ సర్పంచ్ ఆధ్వర్యంలో గ్రామంలోని మహిళలు యువతలకు, కుట్టు మిషన్, బ్యూటిషన్ కోర్సుల్లో శిక్షణ వంటి అవకాశాలు కల్పించడం ప్రశంసనీయమని తెలిపారు. ఉప సర్పంచ్ చల్లా నరసింహారావు ఈ కార్యక్రమంలో జనశిక్షణ సంస్థాన్ డైరెక్టర్ రాధాకృష్ణ, బ్యూటిషన్ టీచర్ యం.ప్రవంతి, టైలటింగ్ కోర్స్ నిర్వాహకులు చాందిని, మహిళా మండలి సభ్యులు పద్మిని తిలకం, గ్రామ సెక్రటరీ తదితరులు పాల్గొన్నారు.

పంజాల ఐలయ్యకు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పురస్కారం



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మంకు చెందిన విశ్రాంతి ఉపాధ్యా యుడు, కవి రచయిత, సామాజిక సేవకులు పంజాల ఐలయ్యకు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ గౌరవ పురస్కారం లభించింది.తెలుగు వెలుగు సాహితీ వేదిక జాతీయ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం2026 పురస్కారాల ప్రదానోత్సవం కార్యక్రమం వరంగల్ టీవీన్డీవో భవనములో శనివారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డాక్టర్ ముంగాల శాంతి కృష్ణ ఆచార్య పోలోజు రాజకుమార్ పొడిసెట్టి విష్ణువర్ధన్ పద్మావతి కిరణ్ కుమార్ చేతుల మీదుగా అవార్డును మెడల్ జ్ఞాపిక శాలువతో సత్కరించి అందజేశారు.

ప్రభుత్వానికి మంచి పేరు తెచ్చుకోనే విధంగా పని చేద్దాం



ఖమ్మం, నేటి శుభోదయ ::: ప్రభుత్వానికి మంచి పేరు తెచ్చుకునే ప్రయత్నం అందరం కలిసి కృషి చేద్దాం అని వక్తలు పేర్కొన్నారు. జిల్లా ఐ యన్ టి యు సి అధ్యక్షులు కొత్తా సీతారాములు అధ్యక్షతన జిల్లాలోని ఐ యన్ టి యు సి వీ ఓ ఏ ల సమావేశం శనివారం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిలుగా హాజరైన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్, సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ సభ్యులు మట్టా రాగమయి దయానంద్గ్రామ దీపకల సమస్యలు ఐ యన్ టి యు సి ద్వారానే ప్రజా ప్రభుత్వంలో తీర్చిదిద్దుకుంటామ్ అని తెలిపారు. ఖమ్మం జిల్లా ఐ యన్ టి యు సి అధ్యక్షులు కొత్త సీతారాములు ఆధ్వర్యంలో వీ ఓ ఏ ల మహాసభ స్థానిక జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ నందు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున గ్రామ దీపికలు ఐ యన్ టి యు సి లో జాయిన్ అయ్యారు. వారి సమస్యలనుద్దేశించి ముఖ్య అతిథులు సత్తుపల్లి నియోజక వర్గ ఎంమ్మెల్యే మట్ట రాగమయి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ వీ ఓ ఏ ల సమస్యలు కనీసం వేతనం ఉద్యోగ భద్రత , ఆరోగ్య భద్రతను ప్రజా ప్రభుత్వంలో కలిసి పరిష్కార దిశా గా తీసుకెళ్తామని ఉప ముఖ్యమంత్రి వర్యులు భట్టి విక్రమార్క దృష్టికి , సీతక్క దృష్టికి తీసుకెళ్లి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈకార్యక్రమానికి అతిథిగా వీ ఓ ఏ ల రాష్ట్ర అధ్యక్షురాలు అరుణ , జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సౌజన్య , ఐ యన్ టి యు సి నగర అధ్యక్షులు నరాల నరేష్ మోహన్ నాయుడు , రాష్ట్ర ఐ యన్ టి యు సి మహిళా నాయకురాలు పద్మ,రాష్ట్ర మిషన్ భగీరథ అధ్యక్షులు తలారి రాములు , నగర ఐ యన్ టి యు సి ఉపాధ్యక్షులు , కార్యదర్శి సిద్దల నగేష్ , మెహరాజ్,అంగన్వాడీ జిల్లా నాయకురాలు పద్మ , భవాని , మెప్మా ఆర్ పి సంఘం జిల్లా అధ్యక్షురాలు అంజుం వీ ఓ ఏ ల జిల్లా అధ్యక్ష కార్యదర్శులు శ్రీనివాసరావు , పాపారావు తదితరులు పాల్గొన్నారు.

జూన్ 15 నుంచి పాఠశాలలు పునఃప్రారంభానికి సిద్ధం

విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించాము...

మండల విద్యాధికారి తోట మల్ల రమ....



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, జూన్ 13,(నేటి శుభోదయ),భద్రాచలం మండలంలోని ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మరియు మధ్యాహ్న భోజన కార్మికుల సమావేశాన్ని భద్రాచలం మండల విద్యాధికారి తోటమల్ల రమ అధ్యక్షతన నిర్వహించినారు. జూన్ 15వ తారీకు నుంచి పాఠశాలలు ప్రారంభమవుతున్నాయని మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు .తాగునీటి వసతి మరుగుదొడ్లు ,పరిశుభ్రతతో పాటు ఇతర సౌకర్యాలు సిద్ధంగా ఉన్నాయని పేర్కొన్నారు , ఇప్పటికే పాఠ్యపుస్తకాలు ఆయా పాఠశాలలకు పంపిణీ చేసినట్లు వెల్లడించారు. తొలి రోజు నుంచే మధ్యాహ్న భోజనము, రాగి జావా ఇవ్వనున్నట్లు తెలిపారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని చర్యలు తీసుకున్నట్లు తెలియజేశారు.

తిరుపతిలో తెలంగాణ భవన నిర్మాణ కమిటీ చైర్మన్ గా దోసపాటి

ప్రమాణ స్వీకారం చేసిన ఎస్ కె టి గ్రూప్స్ అధినేత దోసపాటి వెంకటేశ్వరావు.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి,జూన్ 13,(నేటి శుభోదయ),తెలంగాణ రాష్ట్ర ఆర్య వైశ్య మహాసభ భక్తుల సౌకర్యార్థం తిరుపతిలో తెలంగాణ భవన నిర్మాణ కమిటీ చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేసిన ఎస్ కె టి గ్రూప్ సంస్థల చైర్మన్ దోసపాటి వెంకటేశ్వరావు.. భక్తుల కోసం తిరుమలలో తెలంగాణ భవనం నిర్మాణం చేయదలిచి దాని కోసం చైర్మన్ గా తెలంగాణ రాష్ట్ర ఆర్య వైశ్య మహాసభ అధ్యక్షులు అమరవది లక్ష్మి నారాయణ ఆంధ్ర ప్రదేశ్ రాజకీయవేత్త ప్రముఖ పారిశ్రామికవేత్త టీజీ వెంకటేష్ చేతుల మీదుగా తిరుపతిలో తెలంగాణ భవన నిర్మాణ కమిటీ చైర్మన్ గా నియామక పత్రం అందుకున్న ఎస్ కె టి గ్రూప్ సంస్థల చైర్మన్ దోసపాటి వెంకటేశ్వరావు. ఈ సందర్భంగా దోసపాటి మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి తిరుపతిలో తెలంగాణ భవన నిర్మాణ కమిటీ చైర్మన్ గా బాధ్యతలను వమ్ము చేయకుండా తెలంగాణ రాష్ట్ర ఆర్య వైశ్య మహాసభ భక్తుల కొరకు తిరుపతిలో భవన నిర్మాణం చైర్మన్గా బాధ్యతలు నిర్వహిస్తానని ఈ సందర్భంగా వారు అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జిల్లాల నుండి ఆర్య వైశ్యులు పాల్గొన్నారు

ఔదార్యం చాటుకున్న అన్నం శ్రీనివాసరావు



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఎక్కడ కష్టం వచ్చినా ఆ కష్టాన్ని తన మీద వేసుకుని సక్సెస్ కావడం ఆ అన్నం శ్రీనివాసరావు కే దక్కిన అరుదైన గౌరవం లభించింది. ఖమ్మం నగరం సరిత క్లినిక్ సెంటర్ ఏరియాలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు చెందిన పూనమల్ల కాంతమ్మ (75) సంవత్సరాలు కూతురు వద్ద గత కొంతకాలంగా నివసిస్తూ దీర్ఘకాల వ్యాధితో మృతి చెందగా సొంత ఇల్లు లేక చిన్న కిరాయి ఇంట్లో బిడ్డ వద్ద ఉంటున్నారు. మృతదేహాన్ని ఖమ్మం నుండి స్వస్థలమైన బూర్గంపాడు కి మృతదేహాన్ని తీసుకెళ్లే ఆర్థిక స్థోమత లేక అన్నం ఫౌండేషన్ ని సంప్రదించగా స్పందించిన అన్నం ఫౌండేషన్ మృతదేహం వద్దకు చేరుకొని అన్నం ఫౌండేషన్ అంబులెన్స్ లో ఖమ్మం నుండి బూర్గంపాడు కి అన్నం ఫౌండేషన్ సొంత ఖర్చులతో తీసుకెళ్లి బూర్గంపాడులో కుమారుడు శ్రీను ఇంటి వద్ద మృతదేహాన్ని అప్పగించిన అన్నం ఫౌండేషన్. ఈ కార్యక్రమంలో అన్నం ఫౌండేషన్ చైర్మన్ అన్నం శ్రీనివాసరావు తో పాటు ది గాడ్ థెరిసా మహిళా మండలి సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ప్రముఖ పూజారి పురాణం రామప్ప

శాస్త్రి మనుమరాలి నామకరణ మహోత్సవంలో పాల్గొన్న

- డిసిఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల దంపతులు



పాల్వంచ, నేటి శుభోదయ ::: ప్రముఖ పూజారి పాల్వంచ పట్టణం గట్టాయిగూడెంనకు చెందిన పురాణం రామప్ప శాస్త్రి మనమరాలు పాత పాల్వంచ మైసమ్మ తల్లి దేవాలయం పూజారి పురాణం పవన్ కుమార్ శర్మ, నాగసాయి వేదవతిల పుత్రిక నామకరణ మహోత్సవం సందర్భంగా రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్, డి సి ఎం ఎస్ మాజీ చైర్మన్, పాల్వంచ సొసైటీ అధ్యక్షులు, కొత్వాల శ్రీనివాసరావు సతీమణి కొత్తగూడెం కార్పొరేషన్ పాత పాల్వంచ 46వ డివిజన్ కార్పొరేటర్ కొత్వాల విమలాదేవి దంపతులు పాల్గొని చిరంజీవిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో రామప్పశాస్త్రి కుమారులు సుమన్ శాస్త్రి, కిరణ్ శాస్త్రి, మైసమ్మ తల్లి దేవాలయం కమిటీ సభ్యులు మసనం శరత్, వంగా రమేష్, కోసూరి కిరణ్ కుమార్, రౌతు మల్లేష్, కొండపల్లి నాగరాజు, శిరిడి సాయిబాబా దేవాలయం నిర్వాహకులు ముత్యాల కోటేశ్వరరావు, గ్రామస్తులు.వి.సుబ్రహ్మణ్యం,బర్ల పాపారావు, వంగా జ్యోతి, మసనం అపర్ణ, కోసూరి శైలజ, రౌతు జాహ్నవి, రాఘవమ్మ, గడదేశి సుధా, గడదేశి శిరీష, తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి అండగా ఉంటా

పెద్ద తండా లో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో పూరిల్లు దగ్ధమైన సంఘటనకు

స్పందించిన వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్- ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తానని హామీ



వైరా, జూలూరుపాడు, నేటి శుభోదయ ::: జూలూరుపాడు మండలం మాచినేనిపేట తండా గ్రామపంచాయతీ పరిధిలోని పెద్దతండ గ్రామంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో ధారావత్ శంకర్ కు చెందిన పూరిల్లు పూర్తిగా దగ్ధమైన సంఘటన తెలుసుకున్న వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ బాధిత కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటానని ఓ ప్రకటనలో హామీ ఇచ్చారు. అగ్ని ప్రమాదంలో ఇల్లు కోల్పోయిన బాధిత కుటుంబ సభ్యులకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు. తన పంతుగా కుటుంబ సభ్యులను ఆర్థికంగా కూడా ఆదుకుని అన్ని విధాలుగా అండగా నిలుస్తానని ఓ ప్రకటనలో తెలిపారు.తక్షణమే అధికారులను సంఘటన స్థలానికి చేరుకొని ప్రమాదానికి కారణాలను తెలుసుకోవాల్సిందిగా ఆదేశాలు జారీ చేస్తానన్నారు. బాధిత కుటుంబ సభ్యులు అధైర్య పడవద్దు అని, కాంగ్రెస్ పార్టీ తాను అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

ఎదులాపురం చెరువు తూము ధ్వంసం

- వృథాగా పోయిన నీరు, మున్సిపాలిటీ తాగునీటి భద్రతపై మళ్లీ ప్రశ్నలు



ఖమ్మం రూరల్, నేటి శుభోదయ ::: ఎదులాపురం మున్సిపాలిటీకి ప్రధాన జీవనాధారంగా ఉన్న ఎదులాపురం చెరువు శనివారం తెల్లవారుజామున మరోసారి దుండగుల చర్యలకు గురికావడం ఆందోళన కలిగిస్తోంది. గుర్తు తెలియని వ్యక్తులు చెరువు తూమును ధ్వంసం చేసినట్లు సమాచారం. దీంతో నిండుగా నిల్వ ఉన్న నీరు పెద్ద ఎత్తున వృథాగా వెళ్లిపోగా, మున్సిపాలిటీ ప్రజల అవసరాలకు కీలకమైన నీటి నిల్వలకు గండిపడింది.ఈ చెరువు కేవలం సాగునీటి వనరు మాత్రమే కాకుండా స్థానిక తాగునీటి అవసరాలకు, రక్షిత మంచినీటి పథకానికి కూడా ఆధారంగా ఉండటంతో ఘటన తీవ్రత మరింత పెరిగింది. నీటి వృథాతో భవిష్యత్తులో సరఫరాపై ప్రభావం పడే అవకాశం ఉందనే ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి.సమాచారం అందుకున్న అధికారులు ఘటనాస్థలానికి చేరుకుని నీటి ప్రవాహాన్ని నియంత్రించే చర్యలు చేపట్టినట్లు తెలిసింది. అయితే ఇక్కడే ప్రజల ప్రశ్న మొదలవుతోంది. పదేపదే ఇదే చెరువు తూము ధ్వంసానికి గురవుతుంటే ఇప్పటివరకు బాధ్యులపై కఠిన చర్యలు ఎందుకు తీసుకోలేదు భద్రతా చర్యలు ఎందుకు బలోపేతం కాలేదు ప్రజల అవసరాలకు కీలకమైన ప్రజా వనరులపై దాడులు జరుగుతున్నా, దోషులను గుర్తించడంలో నిర్లక్ష్యం కొనసాగితే ఇలాంటి ఘటనలు పునరావృతమయ్యే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చెరువు పరిరక్షణ, నిరంతర పర్యవేక్షణ, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

ఎలెక్ట్రానిక్ మీడియా ప్రెస్

క్లబ్ భద్రాచలం రెండవ నూతన కమిటీ ఎన్నిక



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి,జూన్ 13,(నేటి శుభోదయ),సర్వ సభ్య సమావేశంలో పాల్గొన్న 20 మంది ఎలెక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు ఏకగ్రీవంగా నూతన కమిటీ ని ఎన్నుకున్నారు రెండవ నూతన కమిటీ గౌరవ అధ్యక్షులు కుప్పాల నాగరాజు,గౌరవ సలహాదారులు పూనెం ప్రదీప్ అధ్వర్యంలో రెండవ నూతన కమిటీ ని ఎన్నుకున్నారు.రెండవ నూతన కమిటీ ఎలెక్ట్రానిక్ మీడియా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా పోకల శ్రీనివాస్ ,కార్యదర్శిగా చెట్టి జస్వంత్ , కోశాధికారి గా లంకా రాజేష్ ,ఉపాధ్యక్షుడు తమ్మల్ల రాజేష్ ,సహాయ కార్యదర్శిగా పోలిశెట్టి రాజు (స్వతంత్ర టీవీ) ప్రతినిధులను ఎన్నుకున్నారు. గత ఏడాది మీడియా ప్రెస్ క్లబ్ సభ్యుల సహాయ సహకారాలతో బాధ్యతలు నిర్వహించిన మొదటి కమిటీ ధన్యవాదాలు తెలిపారు. .ఈ సందర్భంగా నూతనంగా ఎన్నుకున్న కొత్త కమిటీ సభ్యుల సహాయ సహకారాలతో అందరికీ అందుబాటులో ఉంటూ,ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి,అధికారులకు తెలియచేస్తూ ప్రజా సమస్యల పరిష్కరించే దిశగా కృషి చేస్తామని నూతన కమిటీ తెలిపారు.ప్రజా సమస్యలను మీడియా ప్రెస్ క్లబ్ కి తెలియచేయాలని,మీడియా ప్రెస్ క్లబ్ అందుబాటులో ఉంటుంది అని తెలిపారు...

దేవాలయాల అభివృద్ధికి కృషి చేస్తాం

: తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క



మంచిర్యాల, నేటి శుభోదయ దేవాలయాల అభివృద్ధికి కృషి చేస్తామని తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు. మంచిర్యాల నియోజకవర్గ పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన గూడెంగుట్ట శ్రీ సత్యనారాయణ స్వామి దేవాలయ అభివృద్ధి పనులకు శనివారం భూమిపూజ చేసిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధ్యాత్మికతతో పాటు ప్రజా సంక్షేమం, విద్య, వైద్య రంగాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పెద్దపీట వేస్తోందన్నారు. రాష్ట్రంలోని దేవాలయాల అభివృద్ధికి ఇప్పటికే రూ.2,216 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. గూడెంగుట్ట సత్యనారాయణ స్వామి ఆలయాన్ని దాదాపు రూ.70 కోట్లతో అభివృద్ధి చేయనున్నట్లు వెల్లడించిన ఆయన, రాబోయే గోదావరి పుష్కరాల కోసం రూ.1,000 కోట్లు, బాసర నుంచి భద్రాచలం వరకు ఆధ్యాత్మిక కారిడార్ అభివృద్ధికి రూ.802 కోట్లు కేటాయించినట్లు పేర్కొన్నారు.ప్రజల విశ్వాసాలను గౌరవిస్తూ ఆధ్యాత్మిక, సామాజిక, వ్యవసాయ రంగాల సమగ్ర అభివృద్ధే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్యేలు ప్రేమ్సాగర్ రావు, రాజ్ ఠాకూర్, గంద్ర సత్యనారాయణ, ఎంపీ గడ్డం వంశీ కృష్ణ తో పాటు పలువురు ప్రజాప్రతినిధులు హాజరయ్యారు.




అల్లాపూర్ డివిజన్‌లో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పర్యటన

ప్రజా సమస్యలపై అధికారులకు ఆదేశాలు



కూకట్‌పల్లి, (నేటిశుభోదయ) జూన్ 13:కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అల్లాపూర్ డివిజన్‌లో విస్తృతంగా పర్యటించి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా యూసఫ్‌నగర్ హిందూ స్మశానవాటికను సందర్శించిన ఆయన, అక్కడ కార్యక్రమాల నిర్వహణ కోసం కమిటీ ఏర్పాటు చేసి ప్రజలకు స్మశానవాటికను పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు.అనంతరం రాజీవ్ గాంధీ నగర్ బీ-బ్లాక్, సెంట్రల్ అల్లాపూర్, లక్ష్మీనగర్ ప్రాంతాల్లో నెలకొన్న తాగునీటి సమస్యలు, కలుషిత నీటి సరఫరాపై స్థానికుల నుంచి వివరాలు తెలుసుకుని సంబంధిత ప్రాంతాలను పరిశీలించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సమస్యలను తక్షణమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.పర్వత్‌నగర్‌లో శ్వేలింగంపల్లి నియోజకవర్గానికి సంబంధించిన సేవరేజ్ పైప్‌లైన్ ఇక్కడ కలవడం వల్ల ఇబ్బందులు ఎదురవుతున్నాయని గుర్తించిన ఎమ్మెల్యే, ఈ సమస్యకు కూడా శాశ్వత పరిష్కారం చూపాలని అధికారులకు సూచించారు.తదనంతరం గాయత్రినగర్ వార్డు కార్యాలయంలో అసోసియేషన్ సభ్యులతో సమావేశమైన ఆయన, వారు ప్రస్తావించిన సమస్యలను విని అధికారులతో అక్కడికక్కడే మాట్లాడి పరిష్కార చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ముఖ్యంగా పలు కాలనీల్లో నీటి కొరత, రోడ్లు, డ్రైనేజీ సమస్యలను సభ్యులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండున్నర సంవత్సరాలు గడిచినా కూకట్‌పల్లి నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేకంగా చేసిందేమీ లేదని విమర్శించారు. గతంలో కూకట్‌పల్లి అభివృద్ధికి ప్రత్యేక గుర్తింపు ఉండేదని, రోడ్లు, డ్రైనేజీ, మంచినీటి సరఫరా, పార్కుల అభివృద్ధి వంటి అనేక కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు.సున్నం చెరువు నుంచి మైసమ్మ చెరువు అభివృద్ధికి రూ.69 కోట్లు మంజూరై మూడేళ్లు గడిచినా పనులు ముందుకు సాగడం లేదని, అలాగే భారత్‌నగర్ వరకు రూ.31 కోట్లతో చేపట్టాల్సిన నాలా అభివృద్ధి పనులు కూడా నిలిచిపోయాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.నిరుపేదలకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పంపిణీపై స్పందిస్తూ, గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిర్మించిన సుమారు 31 వేల డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు అందుబాటులో ఉన్నాయని, ప్రతి అర్హ కుటుంబానికి ఇల్లు అందేలా తాను కృషి చేస్తానని చెప్పారు. అలాగే ఓటరు జాబితా (ఎస్ఐఆర్) అంశంపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఓటు హక్కును కాపాడుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అని సూచించారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సబియా గౌసుద్దీన్, మేడ్చల్ జిల్లా మైనార్టీ అధ్యక్షుడు మొహమ్మద్ గౌసుద్దీన్, డివిజన్ అధ్యక్షుడు లింగాల ఐలయ్య, తిరుపతి, బాబా, జావీద్, నూర్, ఖాదిర్ తదితరులు, వివిధ శాఖల అధికారులు, అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

కొండ లక్ష్మణ్ బాపూజీ పద్మశాలి అభివృద్ధి కమిటీ ఏకగ్రీవ ఎన్నిక



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జూన్ 13 నేటి శుభోదయ :నిజామాబాద్ నగరంలో నిర్వహించిన శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ పద్మశాలి అభివృద్ధి కమిటీ సర్వసభ్య సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఎన్నికల అధికారి చౌటి భూమేశ్వర్ పర్యవేక్షణలో పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు పెంట దత్తాద్రి,సలహాదారులు అమృతాపూర్ గంగాధర్,ఎస్సార్ సత్యపాల్,బిళ్ళ మహేష్,బొట్టు వెంకటేష్ ల సమక్షంలో ఈ ఎన్నిక ప్రక్రియ అత్యంత పారదర్శకంగా ముగిసింది.ఈ నూతన కార్యవర్గం 2026 నుండి 2028 వరకు రెండేళ్ల కాలపరిమితితో బాధ్యతల్లో కొనసాగనుంది.పద్మశాలి సామాజికవర్గ అభివృద్ధికి,సంస్థ నియమావళికి లోబడి నిబద్ధతతో సేవ చేస్తామని నూతన సభ్యులు స్పష్టం చేశారు.నూతన కార్యవర్గ వివరాలు: అధ్యక్షులు భీమర్తి రవి,ప్రధాన కార్యదర్శి కొండవత్రి రాజేందర్ (లక్కోర),కోశాధికారి మేక శ్రీనివాస్,ఉపాధ్యక్షులు క్యాతం జగన్మోహన్,తేలి ప్రదీప్,చిలువేరి గణేష్,సహాయ కార్యదర్శి ఇరుముల్ల శివలింగం,సురుకుట్ల భాస్కర్,అంకం రాజేందర్,ప్రచార కార్యదర్శి పల్నాటి రఘు,ఆర్గనైజింగ్ కార్యదర్శి ధోర్నాల రవి,ఈసీ మెంబర్స్ శ్రీరాం దత్తాద్రి,గోవిందరాజులు,గంగుల రవి,గుండెల్లి కృష్ణ లు ప్రమాణ స్వీకారం చేశారు.

పాలిటెక్నిక్ కళాశాలలో
జూన్ 16న పాలీసెట్ ధ్రువపత్రాల పరిశీలన



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జూన్ 13 నేటి శుభోదయ :నందిపేట్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల హెల్ప్‌లైన్ కేంద్రంలో జూన్ 16న పాలీసెట్ చివరి విడత ధ్రువపత్రాల పరిశీలన నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.రాజ్‌కుమార్ తెలిపారు.ఇంజనీరింగ్ డిప్లొమా ప్రవేశాల కోసం అర్హత సాధించిన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.అభ్యర్థులు జూన్ 15లోపు స్వజూశీశీఎఇవీ.అఱఎ.అఱవెబ్‌సైట్‌లో స్లాట్ బుకింగ్ చేసుకోవాలని తెలిపారు.స్లాట్ బుక్ చేసుకున్న విద్యార్థులు జూన్ 16న తమకు కేటాయించిన సమయానికి ఒరిజినల్ సర్టిఫికెట్లు,రెండు సెట్ల జిరాక్స్ కాపీలతో వెరిఫికేషన్ కేంద్రానికి హాజరు కావాలన్నారు.ధ్రువపత్రాల పరిశీలన పూర్తైన అనంతరం జూన్ 17లోపు వెబ్ ఆప్షన్లు నమోదు చేసుకోవాలని సూచించారు.నందిపేట్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో మెకానికల్ ఇంజనీరింగ్,ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ (ఈసీఈ),కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ (సీఎస్ఈ) కోర్సులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.ప్రతి విభాగంలో 60 సీట్లు చొప్పున ప్రవేశాలు కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు.పాలిటెక్నిక్ డిప్లొమా పూర్తి చేసిన విద్యార్థులకు ప్రభుత్వ,ప్రైవేటు రంగాల్లో ఉపాధి అవకాశాలతో పాటు ఉన్నత విద్య,స్వయం ఉపాధి అవకాశాలు కూడా విస్తృతంగా ఉన్నాయని ప్రిన్సిపాల్ రాజ్‌కుమార్ తెలిపారు.అర్హత సాధించిన విద్యార్థులు సకాలంలో కౌన్సెలింగ్ ప్రక్రియలో పాల్గొనాలని ఆయన కోరారు.



మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం




నేటిశుభోదయ: తలకొండపల్లి: రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామంలో మొగిలి శెట్టి పెద్దయ్య వృద్ధాప్య అనారోగ్యంతో శుక్రవారం రాత్రి మరణించడం జరిగింది. వారి కుటుంబాన్ని పరామర్శించి పెద్దయ్య కుమారుడు కృష్ణయ్యకు అన్ని విధాల తోడుగా ఉంటామని భరోసనిస్తూ తమ వంతు సహాయంగా బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మాజీ ఎంపీపీ సి ఎల్ శ్రీనివాస్ యాదవ్ 3000/- రూ లు,రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, మాజీ జెడ్పిటిసి సభ్యులు ఉప్పల వెంకటేష్ గారు 3000/-ల రూపాయలు, వెల్జాల్ గ్రామ సర్పంచ్ వానరాసి రాములమ్మ తనయుడు వెంకటేష్ 50 కేజీల బియ్యం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కో ఆప్షన్ సభ్యులు ముజే బుర్ రెహమాన్, ఈనాడు రిపోర్టర్ విష్ణువర్ధన్ యాదవ్,వార్డు సభ్యుడు ఎండి సుభాన్, పెంటయ్య గౌడ్ కరోబార్ రవి నరసింహ లు పాల్గొన్నారు


భారతీయ వైతాళికుల పోరాట స్ఫూర్తితో ఉద్యమించాలి



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జూన్ 13 నేటి శుభోదయ :పి డి ఎస్ యు రాష్ట్ర రాజకీయ శిక్షణ తరగతులు మూడవ రోజుకు చేరుకున్నాయి.ఉట్నూరు మండలం బిజ్వార్ గ్రామం శ్రామిక భవన్లో కొనసాగుతున్నాయి.ఈ తరగతులకు అధ్యక్షతగా డాక్టర్ కర్క గణేష్ వహించగా,సిపిఐ(ఎంఎల్)మాస్ లైన్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.కృష్ణ మాట్లాడుతూ....ఈ దేశంలోని యువత మోడీ విధానాలపై ఉద్యమించాలన్నారు.నేడు దేశంలో నిరుద్యోగ సమస్య తీవ్రమవుతుందన్నారు ఆర్థిక అసమానతలు విద్యా వైద్యం ప్రజలకు అందుబాటులో లేకుండా నేడు వ్యాపారంగా మారిందన్నారు.ఇలా దేశంలో ప్రతి రంగాన్ని మోడీ ప్రైవేటు రంగాన్ని ప్రోత్సహించి ప్రజల మధ్య అంతరాలను పెంచారన్నారు.అలాగే దేశంలో జస్టిస్ సతీష్ చంద్ర శర్మ వ్యాఖ్యల పై దేశంలోని యువత స్పందన చూస్తుంటే ప్రభుత్వ విధానాల పట్ల ఎంత వ్యతిరేకత ఉందనో అర్థమవుతుందన్నారు.కాబట్టి ఈ దేశంలోని యువత భారతీయ వైతాళికులు అయినా వేమన,గురజాడ అప్పారావు,మహాత్మా జ్యోతిరావు ఫూలే,సావిత్రి భాయ్ ఫూలే,శ్రీ శ్రీ,భగత్సింగ్,డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ తదితరుల స్ఫూర్తితో వారి సంస్కరణలతో నేటి తరం విద్యార్థి లోకం,యువత భవిష్యత్తు ఉద్యమాలకు సన్నద్ధం కావాలని తెలిపారు.ప్రజలపై ప్రశ్నించే వారిపై ఎంత నిర్బంధం ప్రయోగిస్తే ఉద్యమం ఏ రూపంలో అయినా వస్తుందని తెలియజేశారు.సమాజంలో ఉన్న మూఢనమ్మకాలు,కుల వివక్ష,మతాంధత్వం,అసమానతలకు వ్యతిరేకంగా పోరాడారని తెలిపారు.భారత దేశ వైతాళికులు ప్రజల్లో హేతువాద దృక్పథాన్ని పెంపొందించేందుకు,శాస్త్రీయ ఆలోచనలను వ్యాప్తి చేసేందుకు కృషి చేశారని తెలిపారు.నేటి సమాజంలో కూడా కులం,మతం,జెండర్ వివక్షలు కొనసాగుతున్న నేపథ్యంలో వారి ఆలోచనల ప్రాముఖ్యత మరింత పెరిగిందన్నారు.ప్రస్తుత సమాజంలో విద్యార్థులు,యువత వైతాళికుల ఆలోచనలను అధ్యయనం చేసి శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలని,మూఢనమ్మకాలను ప్రశ్నించాలని,కుల-మత విద్వేషాలను వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు.సమానత్వం,సోదరభావం,మానవతా విలువలను పెంపొందించేందుకు కృషి చేయాలని సూచించారు.విద్యను వ్యాపార వస్తువుగా మార్చే విధానాలకు వ్యతిరేకంగా పోరాడుతూ,అందరికీ నాణ్యమైన విద్య అందేలా ఉద్యమాలు నిర్మించాలని కోరారు.రాజ్యాంగం కల్పించిన హక్కులను కాపాడుతూ సామాజిక న్యాయం సాధనకు కృషి చేయడం ద్వారానే వైతాళికుల ఆశయాలను సాకారం చేయగలమని అన్నారు.ఈ సందర్భంగా భారత దేశ వైతాళికుల రచనలు,ఆలోచనలను విస్తృతంగా అధ్యయనం చేసి సమాజ మార్పు కోసం వినియోగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు రాష్ట్ర అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు కాంపాటి పృధ్వి,ఎస్. అనిల్, రాష్ట్ర ఉపాధ్యక్షులు పంపండి నరసింహ రావు,శివ కుమార్,రాష్ట్ర సహాయ కార్యదర్శులు సురేష్, అజయ్,కోశాధికారి కుమార్,రాష్ట్ర నాయకులు అనుష, ఆశూర్, అనిల్, మారుతి, మహేష్,వెంకటేష్, హరీష్, లక్ష్మణ్, బాలకృష్ణ, వినయ్, సీతారాం, నిఖిల్ ఆయా జిల్లాల విద్యార్థి నాయకులు ప్రతినిధులు పాల్గొన్నారు.



గట్టుఇప్పలపల్లి, గ్రామానికి నిధులు
మంజూరు చేయాలని ఎమ్మెల్యే కు విన్నతి,
-సర్పంచ్ జినుకుంట్ల చంద్రశేఖర్



నేటిశుభోదయ: తలకొండపల్లి : కల్వకుర్తి నియోజకవర్గం శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డిని హైదరాబాదులో మర్యాదపూర్వకంగా కలిసిన తలకొండపల్లి మండలం గట్టు ఇప్పలపల్లి,గ్రామ సర్పంచ్ జీనుకుంట్ల చంద్రశేఖర్,గ్రామంలో ఉన్న సమస్యలు గురించి మరియు అభివృద్ధి గురించి మాట్లాడడం జరిగింది, గ్రామంలో అండర్ డ్రైనేజ్,సిసి రోడ్లు,బీటీ రోడ్ల నిర్మాణం గురించి, గ్రామ పంచాయతీ భవనం అసంపూర్తిగా ఉంది మరియు కల్వకుర్తికి వెళ్లే దారిలో కల్వేట్ గురించి పలు అభివృద్ధి పనుల గురించి అడగడం జరిగింది,ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు, రేణు రెడ్డి, శెట్టి రాజశేఖర్, ఎం అశోక్ గౌడ్, కోల శ్రీను,యంగిరాజు, మాజీ వైస్ ఎంపీపీ, శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు ప్రశాంత్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ మండల ప్రెసిడెంట్, ఇంద్ర కంటి,శివగౌడ్, శ్రీధర్ రెడ్డి, బోయ కిషన్, ఏదుల శంకర్,సురేష్,తదితరులు పాల్గొనడం జరిగింది.

క్రీస్తు రెండవ రాక సందేశంతో
సికింద్రాబాద్‌లో ట్రంపెట్ ఫెస్టివల్ ర్యాలీ



సికింద్రాబాద్ జిల్లా నేటి శుభోదయం జూన్ 13 : హైదరాబాద్ ట్రంపెట్ ఫెస్టివల్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో గ్రేటర్ హైదరాబాద్ ట్రంపెట్ ఫెస్టివల్ ర్యాలీ సికింద్రాబాద్‌లో శనివారం ఘనంగా నిర్వహించారు. ట్విన్ సిటీస్ పాస్టర్స్ ఫెలోషిప్ కన్వీనర్ రెవ. టీ. ఎం. కుమార్ ముఖ్య అతిథిగా హాజరై మిల్లీనియం మెథడిస్ట్ చర్చి వద్ద జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు.ఈ సందర్భంగా పాల్గొన్న వారితో మాట్లాడిన రెవ. కుమార్, ట్రంపెట్ ఫెస్టివల్ క్రైస్తవుల మూడవ ముఖ్య ఉత్సవమని, యేసుక్రీస్తు ద్వారా మరణించినవారి పునరుత్థానం మరియు జీవించి ఉన్నవారి రూపాంతరం అనే ఆశీర్వాదిత ఆశను స్మరించుకునే వేడుకగా దీన్ని నిర్వహిస్తారని తెలిపారు.మిల్లీనియం మెథడిస్ట్ చర్చి నుండి ప్రారంభమైన ర్యాలీ క్లాక్ టవర్, సికింద్రాబాద్ రైల్వే స్టేషన్, రాథిఫైల్ బస్ స్టేషన్, అపోలో ఆసుపత్రి మార్గంగా సాగి తిరిగి ప్రారంభ స్థలానికి చేరుకుంది.నగరంలోని వివిధ క్రైస్తవ సంఘాల నుండి సుమారు 300 మంది విశ్వాసులు ర్యాలీలో పాల్గొన్నారు. అలంకరించిన రథంపై ట్రంపెట్ వాయిద్యకారులు బూరలు ఊదగా, పాల్గొన్న వారు క్రీస్తు రెండవ రాకడపై నినాదాలు చేస్తూ ఆధ్యాత్మిక ఉత్సాహాన్ని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మిల్లీనియం చర్చి అధిపతి రెవ. ఆర్. శామ్యూల్, పటాన్ చెరు బిషప్ యెహోషువ, మౌలాలీ బిషప్ బక్క ఎలియా, నేషనల్ క్రిస్టియన్ కౌన్సిల్ జనరల్ సెక్రటరీ రెవ. గోనా ఫిలిప్, రీజినల్ డైరెక్టర్ ఎన్‌సీసీ రెవ. నవీన్ చితాయి, అల్వాల్ పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు, ట్రంపెట్ ఫెస్టివల్ ఫెలోషిప్ జాయింట్ సెక్రటరీ బ్రదర్ సెల్విన్ రాజ్, ఎవాంజలిస్ట్ పాల్ రాజేష్ తదితరులు పాల్గొని క్రీస్తు తిరిగి వచ్చి ప్రపంచాన్ని పరిపాలించే సమయం సమీపంలోనే ఉందని సందేశం ఇచ్చారు.చివరిగా ట్రంపెట్ ఫెస్టివల్ ఫెలోషిప్ జనరల్ సెక్రటరీ డా. సంపత్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు.

మట్టి వ్యాపారమే ఇప్పుడు లాభాల పంట
పుష్కలంగా అధికార పార్టీ నేతల అండదండలు
రెండు టిప్పర్ల నుంచి పదుల సంఖ్యలోకి ఎదిగిన మట్టి మాఫీయా వ్యాపారులు
- మంత్రి అనుచరులం, మేము చెప్పిందే శాసనం





ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం జిల్లాలో ఎక్కడ చూసినా మట్టి మాఫీయా వ్యాపారుల ఆగడాలు చెప్పనలవి కావు. మట్టి వ్యాపారమే ఇప్పుడు లాభాల పంట పండిస్తున్న సందర్భాన్ని ఇక్కడ గుర్తు చేయక తప్పదు మరి. ఒకప్పుడు సమాజంలో విలువలతో కూడిన వ్యాపారం చేసేవారు. ఇప్పుడు మాత్రం అంతా అక్రమే అని చెప్పక తప్పదు. ఖమ్మం జిల్లాలో ఎక్కడ చూసినా మట్టి మాఫీయా వ్యాపారుల చేతివాటం వలన పర్యావరణం పూర్తి స్థాయిలో దెబ్బ తింటున్న వైనం ఆలస్యంగా వెలుగులోకి వస్తోంది. ఖమ్మం నగరానికి కూత వేటు దూరంలోనే ఈ మట్టి తోలకాలపై అధికారులు దృష్టి సారించిన పాపన పోలేదు అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. మట్టి వ్యాపారమే ఇప్పుడు లాభాల బాటలో పండుగ చేసుకున్నారు డానులు . ఈ వ్యాపారానికి పుష్కలంగా అధికార పార్టీ నేతలే ఉన్నారంటే అతిశయోక్తి కాదు మరి. ఈ వ్యాపారంలో అందెవేసిన చేయిలా మట్టి మాఫీయా వ్యాపారులు మరింత రెచ్చిపోయి మట్టిని సేకరించి అమ్మకం చేస్తున్నారు. రెండు టిప్పర్ల నుంచి పదుల సంఖ్యలోకి ఎదిగిన మట్టి మాఫీయా వ్యాపారులు. ఈ వ్యాపారం వెనుక ఎవరూ ఉన్నారంటే ఆశ్చర్యం వేస్తుంది. మట్టి మాఫీయా వ్యాపారులకు మంత్రి అనుచరులు కొమ్ము కాస్తున్న విషయం తెలిసిందే. తాము మంత్రి మనుషులం, మేము చెప్పిందే శాసనం అంటూ బీరాలు పలికినా సందర్భాలు లేకపోలేదు. ఖమ్మం నగరానికి అతి కొద్ది దూరంలో అక్రమ మట్టి తవ్వకాలు యథేచ్ఛగా సాగుతున్నాయి. ఈ విషయంలో కలెక్టర్ ఆదేశాలు బేఖాతరు చేస్తున్నారా అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. ఖమ్మంకు కొద్ది దూరంలోనే రఘునాధపాలెం మండలంలో గల అనేక గ్రామ పరిధిలోని ప్రభుత్వ భూములకు సంబంధించిన ప్రాంతాల నుండి ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండానే భారీ స్థాయిలో మట్టి తవ్వకాలు జరుగుతున్నాయనే ఆరోపణలు స్థానికంగా తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. రోజూ ట్రాక్టర్లు, లారీలు, టిప్పర్ ల ద్వారా మట్టిని తరలిస్తున్నప్పటికీ సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.జిల్లా కలెక్టర్ అక్రమ మట్టి తవ్వకాలు, రవాణాపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినప్పటికీ, అనేక చోట్ల మట్టి తవ్వకాలు జరుగుతున్న ఈ వ్యవహారంపై అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి.స్థానికుల కథనం ప్రకారం, మట్టి తవ్వకాలు బహిరంగంగానే జరుగుతున్నప్పటికీ రెవెన్యూ, మైనింగ్ శాఖ అధికారులు ఎలాంటి తనిఖీలు నిర్వహించడం లేదని ఆరోపిస్తున్నారు. అక్రమంగా తరలిస్తున్న మట్టి వల్ల ప్రభుత్వ ఆదాయానికి నష్టం వాటిల్లడమే కాకుండా పర్యావరణ సమతుల్యత కూడా దెబ్బతింటుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.“అనుమతులు లేకుండా మట్టి తరలింపు జరుగుతుంటే అధికారులు ఎందుకు మౌనం వహిస్తున్నారు.. అక్రమార్కులకు ఎవరి అండ ఉంది.. కలెక్టర్ ఆదేశాలు క్షేత్రస్థాయిలో అమలవుతున్నాయా లేదా..?” అనే ప్రశ్నలు ప్రజల నుంచి వ్యక్తమవుతున్నాయి.ఈ వ్యవహారంపై జిల్లా ఉన్నతాధికారులు వెంటనే స్పందించి ఖమ్మం పరిసర ప్రాంతాల్లో జరుగుతున్న మట్టి తవ్వకాలపై సమగ్ర విచారణ చేపట్టి, అక్రమాలకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

పేదల ఆరోగ్యానికి అండగా..
నిమ్స్ వైద్య చికిత్సకు అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ ఎల్వోసీ అందజేత...



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జూన్ 13 నేటి శుభోదయ :పేదలకు ఎల్లప్పుడూ అండగా నిలుస్తామని,అవసరమైన వారికి నిమ్స్ లో ఎల్వోసీ అందజేస్తున్నట్లు అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ తెలిపారు.నగరంలోని క్యాంపు కార్యాలయంలో శనివారం ఎల్వోసీ అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ....నియోజకవర్గంలో అర్హులైన పేదలకు ఎల్ఓసి ఇప్పించేందుకు ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నట్లు పేర్కొన్నారు.ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారి పరిస్థితిని సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళుతున్నట్లు తెలిపారు.నగరంలోని గౌతంనగర్ కు చెందిన హేమగ్న మూత్ర పిండాల వ్యాధితో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు.దీంతో నిమ్స్ లో చికిత్స పొందుతున్న నేపథ్యంలో రూ. 2.40 లక్షల ఎల్వోసీ అందజేశామన్నారు.పార్టీలకతీతంగా పేదల ప్రాణాలను కాపాడటమే తన లక్ష్యమన్నారు.ప్రభుత్వం సానుకూలంగా స్పందించి రోగికి తక్షణ సహాయం అందించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

మ్యాపింగ్‌పై ప్రజలు అపోహలు నమ్మొద్దు



నిజామాబాద్ రూరల్ సిరికొండ నేటి శుభోదయప్రతినిధి జూన్ 13:ఓటరు జాబితా ప్రత్యేక సవరణ (ూ×=) ప్రక్రియలో భాగంగా ప్రజలు ఎలాంటి అపోహలకు గురికావద్దని సిరికొండ తహశీల్దార్ రవీందర్ రావు సూచించారు.2002 ఓటరు జాబితా ఆధారంగా సెల్ఫ్ మ్యాపింగ్, యాడ్ ప్రొజెని, సెల్ఫ్ ప్రొజెని వంటి విధానాల ద్వారా అర్హులైన ఓటర్ల వివరాలను మ్యాపింగ్ చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రజలు తమకు సంబంధించిన వివరాలను బీఎల్ఓ (దీూా)లకు ఇవ్వాలన్నారు. ఓటు హక్కు కోల్పోకుండా అవసరమైన పత్రాలతో మ్యాపింగ్ చేసుకోవాలని ఆయన కోరారు.

నూతన వధూవరులను
ఆశీర్వదించిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్




హైదరాబాద్, ఏలూరు, నేటి శుభోదయ ::: పవిత్ర వివాహ బంధంతో ఒకటైన నూతన దంపతులకు ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ శుభాకాంక్షలు తెలిపారు. ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెం పట్టణానికి చెందిన టిడిపి సీనియర్ నేత ముస్తఫా మేనల్లుడు సిద్ధికి వివాహం ఇటీవల జరుగగా, వలిమా (రిసెప్షన్) వేడుక శుక్రవారం రాత్రి హైదరాబాద్ అత్తాపూర్ లోని రోహిడిమ్- 7 కన్వర్షన్ సెంటర్ లో వైభవంగా జరిగింది. ఈ వలీమా వేడుకకు ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు.


ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనది

: జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్
- జిల్లాలో ఒక్క అర్హుడైన ఓటరు కూడా ఓటు హక్కు కోల్పోకూడదు
- జూన్ 25 నుంచి జూలై 24 వరకు ఇంటింటి సర్వే నిర్వహించనున్న బీఎల్‌వోలు
- ప్రతి ఓటరు తప్పనిసరిగా ఎన్యూమరేషన్ ఫారాన్ని సమర్పించాలి
- జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులను అందజేసి మీడియా ప్రతినిధులతో ముఖా ముఖి మాట్లాడిన జిల్లా కలెక్టర్





ఖమ్మం, నేటి శుభోదయ ::: ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, జిల్లాలో ఒక్క అర్హుడైన ఓటరు కూడా ఓటు హక్కు కోల్పోకుండా చూడటమే జిల్లా యంత్రాంగం లక్ష్యమని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తెలిపారు.శనివారం కలెక్టరేట్ లో జర్నలిస్టులకు మంజూరై ప్రింట్ అయిన అక్రిడిటేషన్ కార్డులను జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అందజేశారు. అంతకుముందు మీడియా ప్రతినిధులతో ప్రత్యేక ఇంటరాక్షన్ నిర్వహించి ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమం, ప్రత్యామ్నాయ పంటల సాగు తదితర అంశాలపై వివరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 24 సంవత్సరాల తర్వాత ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. 2002 నాటి ఓటరు జాబితాతో ప్రస్తుత ఓటరు జాబితాను మ్యాపింగ్ చేయగా జిల్లాలో సుమారు 80 శాతం ఓటర్లు లింక్ అయ్యారని తెలిపారు. ఈ మ్యాపింగ్‌లో సుమారు 30 శాతం అనామలీలు గుర్తించబడగా, వాటన్నింటినీ క్షేత్రస్థాయిలో మరోసారి పరిశీలించి ధృవీకరిస్తామని చెప్పారు.జూన్ 25 నుంచి జూలై 24 వరకు బూత్ స్థాయి అధికారులు ఇంటింటి సర్వే నిర్వహించి ప్రతి ఓటరు నుంచి ఎన్యూమరేషన్ ఫారాలను స్వీకరిస్తారని తెలిపారు. మ్యాపింగ్ అయిన ఓటర్లు కూడా తప్పనిసరిగా ఎన్యూమరేషన్ ఫారాన్ని సమర్పించాలని సూచించారు. ఫారం సమర్పించని పక్షంలో ఓటరు హక్కు కోల్పోయే అవకాశం ఉండవచ్చని, అందు వల్ల ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా బీఎల్‌వోకు ఫారం అందించాలని కోరారు. ఇంటి పేర్లు, తండ్రి-కొడుకు పేర్లలో పోలికలు, వయస్సు వ్యత్యాసాలు తక్కువగా ఉండటం, ఇతర వివరాల్లో తేడాలు వంటి కారణాలతో, పేర్లలో లోపాలు ఉన్నా, ఇంటి పేరు మారినా, వ్యక్తిగత వివరాల్లో వ్యత్యాసాలు ఉన్నా అనామలీలుగా నమోదయ్యే అవకాశం ఉంటుందని చెప్పారు.ప్రతి బూత్ స్థాయి అధికారి తమ పోలింగ్ స్టేషన్ పరిధిలోని అనామలీల జాబితాను తీసుకొని సంబంధిత ఓటర్లకు నోటీసులు జారీ చేయాలని సూచించారు. ప్రతి కేసును క్షేత్ర స్థాయిలో పరిశీలించి అవసరమైన పత్రాలు స్వీకరించి పరిష్కరించాలని తెలిపారు. ఈ మొత్తం ప్రక్రియను ఫోటోగ్రఫీ, వీడియోగ్రఫీ ఆధారాలతో భద్రపరచాలని ఎన్నికల సంఘం ఆదేశించిందన్నారు.మ్యాపింగ్ కాని ఓటర్లు ఎన్యూమరేషన్ ఫారంతో పాటు ఎన్నికల సంఘం ఆమోదించిన 11 గుర్తింపు పత్రాల్లో ఏదో ఒకటి సమర్పించాలని తెలిపారు. అన్‌మ్యాప్డ్ ఓటర్ల ప్రస్తుత నివాస స్థితి, గ్రామంలో ఉన్నారా లేదా, జీవించి ఉన్నారా, మరణించారా, శాశ్వతంగా వలస వెళ్లారా వంటి వివరాలను సేకరిస్తామని తెలిపారు. 1987 జూలై 1కు ముందు భారతదేశంలో జన్మించిన వారు తమ స్వీయ గుర్తింపు లేదా జనన ఆధార పత్రాలు సమర్పిస్తే సరిపోతుందని తెలిపారు. 1987 జూలై 1 నుంచి 2004 డిసెంబర్ 2 మధ్య జన్మించిన వారు తమ పత్రాలతో పాటు తండ్రి లేదా తల్లి ఎవరి అయినా ఒకరి జనన లేదా గుర్తింపు పత్రం సమర్పించాల్సి ఉంటుందని చెప్పారు. 2004 డిసెంబర్ 2 తర్వాత జన్మించిన వారు తమ పత్రాలతో పాటు తండ్రి, తల్లి ఇద్దరి పత్రాలు సమర్పించాల్సి ఉంటుందని వివరించారు.భారత ప్రజాస్వామ్య వ్యవస్థ ప్రపంచానికి ఆదర్శంగా నిలిచిందని కలెక్టర్ పేర్కొన్నారు. స్వాతంత్ర్యం అనంతరం ప్రతి పౌరుడికి సమాన ఓటు హక్కు కల్పించడం భారతదేశ బలమన్నారు. ఓటు హక్కు విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం ప్రదర్శించరాదని సూచించారు.ఈ సందర్భంగా రైతు అంశాలపై స్పందిస్తూ ఈ సీజన్‌లో వరి సాగు విస్తీర్ణాన్ని కొంత మేర తగ్గిస్తూ ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని, ముఖ్యంగా కాలువల టెయిల్ ఎండ్ ప్రాంతాలు, బోర్‌వెల్ ఆధారిత గ్రామాల్లో ఈ ఏడాది వర్షపాతం తక్కువగా ఉండే అవకాశం ఉన్నందున రైతులు ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలని సూచించారు. మీడియా ద్వారా ఇట్టి అంశాలపై విస్తృతంగా ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మీడియా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



యూరియా యాప్ లో ఏవైనా సమస్యలు ఉంటే వ్యవసాయ అధికారులను సంప్రదించాలి

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జూన్ 13 నేటి శుభోదయ :నిజామాబాద్ జిల్లాలో యూరియా పంపిణీ ఫర్టిలైజర్ బుకింగ్ యాప్ ద్వారా జరుగుతున్నది.ఇప్పటివరకు జిల్లాలో 1,29,824 మంది రైతులు 3,55,795 బస్తాలను కొనుగోలు చేయడం జరిగినది.మండలం యూనిట్ గా జిల్లాలోని అన్ని మండలాలకు కూడా ఈ సదుపాయము కల్పించనైనది.జిల్లాలో ప్రస్తుతము 23 వేల మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో కలదు.రైతులకు సౌకర్యవంతంగా ఉండేటట్టు,శాస్త్రీయంగా పంటలకు నత్రజని అందించే విధంగా ఈ యాప్ ను రూపొందించడం జరిగింది.రైతు సోదరులందరూ యాప్ విషయంలో ఏమైనా సమస్యలు తలెత్తినట్లయితే వ్యవసాయ విస్తీర్ణాధికారిని లేదా మండల వ్యవసాయ అధికారిని,సొసైటీలకు సంబంధించినటువంటి అధికారులను,వాలంటీర్లను సంప్రదించి యూరియా బుకింగ్ చేపించుకోగలరు.రైతు సోదరులు యూరియా దొరకదనే ఆందోళన పడవలసిన అవసరము లేదు,పంటలకు సరిపోయే యూరియాను అందించే బాధ్యత వ్యవసాయ శాఖ తీసుకుంటుందని జిల్లా వ్యవసాయ అధికారి వీరస్వామి తెలిపారు.

ఐఎన్టియుసి ఫెడరేషన్

ఖమ్మం జిల్లా అధ్యక్షులుగా కెంబసర్తి నాగేశ్వరరావు నియామకం



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఇండియన్ నేషనల్ ట్రైడ్ యూనియన్ కాంగ్రెస్ ఫెడరేషన్ ఖమ్మం జిల్లా అధ్యక్షులుగా కెంబసర్తి నాగేశ్వరరావు ని నియమిస్తూ ఐఎన్టియుసి ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బుద్ధారం మురహరి హైదరాబాద్ లోని ఐఎన్టియుసి ఫెడరేషన్ కార్యాలయంలో నియామక పత్రాని కెంబసర్తి నాగేశ్వరరావు కి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా కెంబసర్తి నాగేశ్వరరావు మాట్లాడుతూ అసంఘిటిత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై సమరశీల పోరాటాలు నిర్వర్తించి కార్మికులకు ఒక బ్రహ్మస్త్రంగా అండగా నిలబడి కార్మికులకు కొరకు నిరంతరం కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టియుసి ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర జనరల్ సెక్రటరీ బట్టిని సుమన్, రాష్ట్ర ఉపాధ్యక్షులు కొహీర్ లింగ రెడ్డి ,తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల కుదింపు ఆలోచనలు విరమించుకోవాలి

- ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలి

- ప్రతి గ్రామ పంచాయతీలో ఒక పాఠశాలను మోడల్ స్కూల్ గా అభివృద్ధి చేయాలి- టి ఎస్ యుటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చావా దుర్గాభవాని



ఖమ్మం, నేటి శుభోదయ ::: తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టిఎస్ యుటిఎఫ్) జిల్లా కమిటీ సమావేశం శనివారం జిల్లా అధ్యక్షులు షేక్ రంజాన్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు చావా దుర్గాభవాని మాట్లాడుతూ ప్రభుత్వం 27,000 ప్రభుత్వ పాఠశాలలను 4000 పాఠశాలలుగా కుదించాలనే ఆలోచన విరమించుకోవాలని, ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసే విధంగా తగుచర్యలు తీసుకోవాలని, మొదటి దశలో ప్రతి గ్రామపంచాయతీలో ఒక పాఠశాలను ఆదర్శ పాఠశాలగా అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు. నర్సరీ ,కేజీ తరగతులను ప్రవేశపెట్టి, తరగతి ఒక ఉపాధ్యాయుడిని కేటాయించి ప్రాథమిక పాఠశాలలను బలోపేతం చేయాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో నమోదు పెంచడం కొరకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం వెంటనే పాఠ్యపుస్తకాలు, వర్క్ బుక్కులు, నోటు పుస్తకాలు, యూనిఫామ్స్ పాఠశాలలకు సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. పర్యవేక్షణ వ్యవస్థను పటిష్టం చేయాలని, పర్యవేక్షణ పోస్టులను వెంటనే భర్తీ చేయుటకు సర్వీస్ రూల్స్ సమస్యను పరిష్కరిం చాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న బడులను అభివృద్ధి చేయాలని, నూతన ఆవాసాలు పెరిగినందున పాఠశాలలను ప్రారంభించాలని, ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేయడం ద్వారా మాత్రమే సమాజంలో అంతరాలు తొలగిపోతాయని అన్నారు. పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కొరత ఉంది, ఉపాధ్యాయుల అసమతుల్యత , ప్రాథమిక పాఠశాలల్లో ప్రీ ప్రైమరీ లేకపోవడం లోపాలు. వీటిని సరిదిద్దేందుకు కృషి చేయకపోవడం శోచనీయం. 15 శాతం బడ్జెట్ కేటాయిస్తామని వాగ్దానం చేసి అధికారంలోకి వచ్చిన తర్వాత మూడవ విడత బడ్జెట్ లో కూడా 8.22 శాతం దాటలేదు. యంగ్ ఇండియా, టిపిఎస్ పేరుతో జనాకర్షక పాఠశాలలు కాకుండా ప్రజలందరికీ అందుబాటులో ఉన్న ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర, జిల్లా నాయకులు పారుపల్లి నాగేశ్వరరావు, జి.వి.నాగమల్లేశ్వరరావు, బుర్రి వెంకన్న, షమీ, వి.రాంబాబు, బి.రాందాస్, డి.నాగేశ్వరరావు, పి.సురేష్, ఉద్దండ్, రామారావు, సుధాకర్, ప్రశాంతి తదితరులు పాల్గొన్నారు.


రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అందించాలి : భూక్యా వీరభద్రం



ఏన్కూర్, నేటి శుభోదయ ::: ఏన్కూరు మండలం సీపీఐ(ఎం) పార్టీ కార్యాలయంలో శనివారం మండల కమిటీ సమావేశం మండల కార్యదర్శి దొంతబోయిన నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం, సిపిఐ(ఎం)పార్టీ జిల్లా నాయకులు బానోతు బాలాజీ పాల్గొని మాట్లాడుతూ, ప్రస్తుత వానాకాలం సీజన్ నేపథ్యంలో రైతులకు అవసరమైన నాణ్యమైన విత్తనాలు, ఎరువులు సమృద్ధిగా అందుబాటులో ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. వ్యవసాయ శాఖ అధికారులు నకిలీ విత్తనాలు, నాసిరకం ఎరువుల విక్రయాలపై కఠిన నిఘా పెట్టి, రైతులను మోసం చేసే వ్యాపారులపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే రుణమాఫీకి నోచుకోని గిరిజన రైతుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించి, వారికి రుణమాఫీ వర్తింపజేసి కొత్త రుణాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఎస్ఐఆర్ (సర్) ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో ఎలాంటి అవకతవకలు చోటుచేసుకోకుండా, పౌరుల ఓట్లు తారుమారు కాకుండా కాపాడే బాధ్యత బూత్ లెవెల్ ఏజెంట్లదేనని స్పష్టం చేశారు. ప్రతి ఓటు విలువైనదని, ప్రజాస్వామ్య పరిరక్షణలో పార్టీ కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఇక మండల పరిధిలో రైతులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను సమావేశంలో చర్చించి, వాటి పరిష్కారానికి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని నిర్ణయించారు. రైతు సంక్షేమం, ప్రజా సమస్యల పరిష్కారంలో సీపీఐ(ఎం) పార్టీ ముందుండి పోరాడుతుందని నాయకులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి ఏర్పుల రాములు, రేపల్లెవాడ మాజీ ఎంపీటీసీ భూక్యా లక్ష్మ, ఇటికాల లెనిన్, షేక్ జానీ,రేగల్ల తిరుమలరావు,కాలసాని సాయి ,వి రవి,నండూరి శ్రీను, స్వర్ణ కృష్ణారావు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

ఓటు చోరీతో పాటు సీట్ చోరీ కూడా చేస్తున్న బిజెపి ప్రభుత్వం

జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నగేష్ రెడ్డి



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జూన్ 13 నేటి శుభోదయ :తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ రాజ్యసభ నామినేషన్ తిరస్కరణను జిల్లా కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుంది.మీనాక్షి నటరాజన్ పైన తెలంగాణలో ఎలాంటి కేసులు లేవు కోర్టు నుండి ఇప్పటి వరకు ఎలాంటి నోటీసు కూడా వారికి అందలేదు ఎవరో ఇచ్చిన లెటర్ ఆధారంగా స్క్రూటినీ పేరుతో మీనాక్షి నటరాజన్ నామినేషన్ తిరస్కరించడం సరైనది కాదు.మీనాక్షి నటరాజన్ పూర్తిగా గాందేయవాదంతో నడిచే వ్యక్తి.మేము గాంధీని చూడలేదు కానీ మేము చూసిన గాంధీతత్వం మొత్తం మీనాక్షి నటరాజ్ లో ఉంది.ఆమె తిన్న ప్లేటును ఆమెనే కడుక్కుంటుంది.ఆమె టీ గ్లాసులు ఆమెనే డస్ట్ బిన్ లో వేస్తుంది.ఆమె యొక్క దుస్తులను కూడా వారే ఉతుక్కుంటారు.ఎప్పుడు కూడా ఐరన్ చేసిన బట్టలు వేసుకోలేదు.మీనాక్షి నటరాజన్ వ్యక్తిగతంగా ఎవరి గురించి కూడా మాట్లడే వ్యక్తి కాదు.ఆమె ఎల్లప్పుడూ పాలసీల విషయంపైనే మాట్లాడుతుంది.గతంలో ఇందిరా గాంధీ ఉన్నప్పుడు బిజెపికి వాజ్పేయి,అద్వాని రెండే సీట్లు ఉండేవి మేము అనుకుంటే బీజేపీకి ఆ రెండు సీట్లు కూడా రాకుండా చేసి బిజెపిని శూన్యం చేసే వాళ్ళము.కానీ ఆ రోజు కాంగ్రెస్ పార్టీ పాలనలో తప్పొప్పులు చెప్పడానికి ప్రతిపక్షం ఉండాలనే ఆలోచనతో ఇందిరా గాంధీ బిజెపికి రెండు సీట్లలో సహరించడం జరిగింది.అదేవిధంగా ప్రస్తుతం రాజ్యసభలో బిజెపికి ప్రతిపక్షంగా మీనాక్షి నటరాజ్యం ఉంటే ఆమె వ్యక్తిగతంగా మాట్లాడకుండా బీజేపీ చేసే పాలనలో తప్పులకు పరిష్కారాన్ని బీజేపీ కి తెలిపే విధంగా ఉండేవారు.బిజెపి అన్యాయంగా మీనాక్షి నటరాజన్ నామినేషన్ దాఖలను స్క్రూటినీ పేరుతో తొలగించడాన్ని జిల్లా కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుంది.నిజంగా వారు రాజ్యసభ సీటు కావాలని ఏ రోజు కోరుకోలేదు.కానీ రాహుల్ గాంధీ మీనాక్షి నటరాజన్ అటువంటి గాంధేయవాది రాజ్యసభలో ఉంటే బీజేపీ కి సలహాలు ఇస్తూనే కాంగ్రెస్ పార్టీకి అండగా ఉండేవారు అని పెట్టడం జరిగింది.వారు గతంలో మధ్యప్రదేశ్ ఎంపీ గా చేయడం జరిగింది.దాని ద్వారా వారికి వచ్చే పెన్షన్ తో జీవనం గడుపుతున్నారు.వారు ఎక్కడికి వెళ్ళినా ట్రైన్లో వెళ్తారు ఎప్పుడూ కూడా ఇతరుల డబ్బుకు ఆశించారు.మాకు మధ్యప్రదేశ్ లో 62 ఎమ్మెల్యే స్థానాలు ఉన్నాయి.రాజ్యసభ సీటు గెలవడనికి 58 స్తనాలు అవసరం,అయిన మాకు 4 స్థానాలు ఎక్కువ ఉన్నాయి.అక్కడ మేము గెలుస్తున్నామని పథకం ప్రకారం తీసివేయడం జరిగింది.దీనిని దేశ ప్రజలు గమనిస్తున్నారు.రాబోయే రోజుల్లో బీజేపీకి బుద్ధి చెప్తారు.దీనికి మీరు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదు.2029లో కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుంది.రాహుల్ గాంధీ ప్రధాన మంత్రి అవుతారు.బీజేపీ చేస్తున్న కుట్రలను జిల్లా కాంగ్రెస్ పార్టీ తీవ్రంగ్ కండిస్తుంది.అదేవిధంగా జిల్లాలో బిజెపి నాయకులు మాట్లాడుతూ జిల్లాలో యూరియా కొరత ఉంది అని రైతులను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారు.ఫెర్టిలైజర్ యాప్ తొలగించాలని రైతులను రెచ్చగొడుతున్నారు.కానీ జిల్లాలో ఎక్కడ కూడా యూరియా కొరత లేదు.ఈ ఖరీఫ్ పంటకు సుమారు 80,840 వేల మెట్రిక్ టన్నుల యూరియ అవసరం ఉండగా కేంద్రం నుండి వచ్చింది కేవలం 38 వేల మెట్రిక్ టన్నులు మాత్రమే.దానిని మేము 15 వేల మెట్రిక్ టన్నులు ఇప్పటికే రైతులకు అందజేశాము.కేంద్రం ఏ విధంగా మాకు దశలవారీగా యూరియా పంపిస్తుందో అదే విధంగా దశలవారీగా రైతులకు అందిస్తున్నాము కేంద్రం ఒకేసారి ఈ పంటకు కావలసిన పూర్తి యూరియాను అందిస్తే మేము రైతులకు కూడా పూర్తి యూరియాను అందిస్తాము.జిల్లాలో ఫెర్టిలైజర్ యాప్ ద్వారా రైతులకు ఎకరం ఉన్నవారికి రెండు సంచులు ఒకే సారి ఇవ్వడం జరుగుతుంది.మూడు ఎకరాలు ఉన్నవారికి రెండు దశలలో ఇస్తున్నాము.ఐదు ఎకరాలు ఉన్నవారికి మూడు దశలలో మొదటి దశలో 40%,రెండవ దశలో 30%,మూడవ దశలో 30% ఇవ్వడం జరుగుతుంది.ఐదు ఎకరాల పైన ఉన్న రైతులకు నాలుగు దశలలో యూరియా అందించడం జరుగుతుంది.రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు.జిల్లాలో ఇంకా వరి నాట్లు ప్రారంభ దశలో ఉన్నాయి ఇప్పుడు పంటకు కావలసిన మొదటి దశ యూరియాను ఇప్పటికే అందించడం జరిగింది.దీని ద్వారా ఎక్కడ కూడా యూరియా దుర్వినియోగం కాకుండా ప్రభుత్వం పగడ్బందీగా ప్రాణాళిక రూపొందించింది.రైతులకు అప్ అర్థం కాకుంటే ప్రతి విలేజ్ లో గ్రామ పంచాయతీలో వ్యవసాయ అధికారులు ఏఈఓ లు..రైతుకు ఏవిధంగా యాప్ ఉపయోగించాలో వారు చెప్తున్నారు.మండల స్థాయిలో ఏవో ఉంటున్నారు.యూరియా అధికంగా వాడడం ద్వారా క్యాన్సర్ తో పాటు ఇతర రోగాలు వస్తుండడంతో వాటిని నివారించడానికి యూరియా వాడకం తగ్గించి సేంద్రియ ఎరువుల ద్వారా పంటలు పండించే విధంగా రైతును ప్రోత్సహిస్తున్నాము.సేంద్రియ ఎరువుల ద్వారా పండించిన పంటకు ప్రస్తుతం మార్కెట్లో అధిక డిమాండ్ ఉంది భూములు కూడా సారవంతం అవుతాయని శాస్త్రవేత్తలు చెబుతున్నారు.సేంద్రియ ఎరువు ద్వారా పండించిన రైతులు పంటలు పండించి అధిక లాభాలు పొందాలని ఆశిస్తున్నాము.యూరియా అధిక వాడకం ద్వారా పండించే పంటలు తినడం ద్వారా వచ్చే రోగాలను అరికట్టడానికి సేంద్రీయ ఎరువుల పంటలను తినాలని శాస్త్రవేత్తలు చెబుతున్నారు.జిల్లా రైతులు యూరియా సరఫరా గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదు.ఖరీఫ్ పంటకు కావలసిన యూరియా అందుబాటులో ఉంది అని ఆయన తెలిపారు.

వసతి గృహాలు,విద్యా సంస్థల నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు

కలెక్టర్ ఇలా త్రిపాఠి. అన్ని సదుపాయాలు అందుబాటులో ఉండాలి విద్యార్థులను సొంత బిడ్డలుగా భావించాలి. వారి భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని హితవు. మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలి





నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జూన్ 13 నేటి శుభోదయ :జిల్లాలోని అన్ని ప్రభుత్వ వసతి గృహాలు,రెసిడెన్షియల్ పాఠశాలలు,కళాశాలలు,గురుకులాల నిర్వహణలో ఎలాంటి లోటుపాట్లకు తావు లేకుండా విద్యార్థులకు అన్ని సదుపాయాలు అందుబాటులో ఉండేలా చూడాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు.బాధ్యతారాహిత్యంగా వ్యవహరించే అధికారులపై కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు.నూతన విద్యా సంవత్సరం ప్రారంభం కానున్న నేపథ్యంలో శనివారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం కాన్ఫరెన్స్ హాల్‌లో ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనారిటీ సంక్షేమ శాఖలు,విద్యాశాఖ ఆధ్వర్యంలోని వసతి గృహాలు,రెసిడెన్షియల్ విద్యా సంస్థల పనితీరుపై అదనపు కలెక్టర్ వి.భుజంగరావుతో కలిసి సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ....ఆరోగ్యకరమైన,ఆహ్లాదకర వాతావరణంలో విద్యార్థులు నాణ్యతతో కూడిన విద్యను అభ్యసించేలా నిర్వాహకులు కృషి చేయాలని అన్నారు.వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని అన్ని వసతి గృహాలు,పాఠశాలలు,కళాశాలలలో పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు.పరిసరాలను శుభ్రంగా ఉంచడంతో పాటు దోమలు,సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు.విద్యార్థులకు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు జరిపించాలని అన్నారు.ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం నాణ్యమైన,పౌష్టికాహారం అందించడంతో పాటు ఆహార పదార్థాల నాణ్యతపై నిరంతర పర్యవేక్షణ నిర్వహించాలని తెలిపారు.ప్రతి పాఠశాల,వసతి గృహంలో డైట్ మెనూ పట్టికను విధిగా ప్రదర్శించాలని ఆదేశించారు.ఫుడ్ సేఫ్టీ కమిటీలు చురుకుగా పని చేసేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.ప్రతి విద్యా సంస్థలో స్వచ్ఛమైన, రక్షిత తాగునీటి సరఫరా ఉండేలా చూడాలని, విద్యార్థుల ఆరోగ్య రక్షణ విషయంలో రాజీ పడకూడదని కలెక్టర్ స్పష్టం చేశారు. నాణ్యమైన విద్యా బోధన జరిగేలా ప్రత్యేక పర్యవేక్షణ నిర్వహించాలని, విద్యార్థుల విద్యా ప్రమాణాలు మెరుగుపడేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ప్రభుత్వ వసతి గృహాలు,రెసిడెన్షియల్ పాఠశాలలు, కళాశాలల్లో వంద శాతం విద్యార్థుల నమోదు జరిగేలా కృషి చేయాలని హితవు పలికారు.అధికారులు,సిబ్బంది సమయపాలన పాటిస్తూ బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని ఆదేశించారు. విద్యార్థులను సొంత పిల్లలుగా భావిస్తూ,వారి భద్రత, ఆరోగ్యం, సంక్షేమం, అభ్యున్నతి కోసం అంకిత భావంతో పని చేయాలని సూచించారు.ఆంగ్ల భాషలో విద్యార్థులు ప్రావీణ్యం సాధించేలా చూడాలన్నారు.బాలికల వసతి గృహాలు,పాఠశాలల్లో మరుగుదొడ్లు,మూత్రశాలలు అవసరం ఉన్నట్లయితే,ఈ నెల 20వ తేదీ లోపు వివరాలు సమర్పించాలని,అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు వెంటనే నిధులు మంజూరు చేస్తామని కలెక్టర్ తెలిపారు.విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని,విద్యా సంస్థల నిర్వహణలో నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి కృషి చేయాలని కలెక్టర్ సూచించారు.ఆయా ప్రభుత్వ విద్యా సంస్థలలో పెండింగ్ లో ఉన్న నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తయ్యేలా చొరవ చూపాలని అన్నారు.ఎవరినీ ఇబ్బంది పెట్టాలన్నది తమ అభిమతం కాదని,అయితే విద్యార్థుల భద్రత,సంక్షేమం విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే మాత్రం బాధ్యులను ఉపేక్షించబోమని కలెక్టర్ స్పష్టం చేశారు.తాను ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తానని,నిర్వహణాపరమైన లోపాలు దృష్టికి వస్తే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామని అన్నారు.సమీక్షా సమావేశంలో అదనపు కలెక్టర్ వి.భుజంగరావు,డీ.ఎస్.సీ.డీ.ఓ రజిత,జిల్లా విద్యా శాఖ అధికారి పి.అశోక్,ఆర్.సీ.ఓ,సంబంధిత సంక్షేమ శాఖల హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్లు,విద్యాశాఖ అధికారులు,రెసిడెన్షియల్ విద్యా సంస్థల ప్రిన్సిపాల్స్,స్పెషలాఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.



అత్యాశే మనిషికి శత్రువు

త్వరగా ధనవంతులు కావాలి , తక్కువ సమయంలోనే ఎక్కువ డబ్బు సంపాదించాలనే అత్యాశే మోసగాళ్లకు బ్రహ్మాస్త్రం - ఇటీవల తెలుగు రాష్ట్రాల్లో పెరుగుతున్న ఆర్థిక మోసాలు - వివేకం కోల్పోతే జీవితాంతం కష్టపడి కూడబెట్టిన సంపద క్షణాల్లో మాయమవుతుంది



అనంతపురం, నేటి శుభోదయ ::: ఒకప్పుడు దొంగలు అర్ధరాత్రి ఇళ్లలోకి చొరబడి సంపదను దోచుకెళ్లేవారు. నేడు మోసగాళ్లకు ఆ అవసరం లేదు. ఒక మొబైల్ ఫోన్, ఒక ఆకర్షణీయమైన ప్రకటన, కొన్ని మాయమాటలు చాలు. మనమే వారి వలలో పడుతూ, మన కష్టార్జిత సంపదను వారి చేతుల్లో పెడుతున్నాం. ఇదే నేటి ఆర్థిక మోసాల చేదు వాస్తవం. తెలుగు రాష్ట్రాలతో పాటు దేశవ్యాప్తంగా పెట్టుబడి మోసాలు, మైక్రో ఫైనాన్స్ కుంభకోణాలు, ఆన్‌లైన్ ట్రేడింగ్ మోసాలు, క్రిప్టో ఉచ్చులు, గోల్డ్ స్కీములు, మల్టీ లెవెల్ మార్కెటింగ్ పేరుతో జరుగుతున్న ఆర్థిక నేరాలు వేలాది కుటుంబాల జీవితాలను ఛిన్నాభిన్నం చేస్తున్నాయి. ఇటీవల వెలుగుచూసిన అనేక పెట్టుబడి స్కాంలు, మైక్రో ఫైనాన్స్ మోసాలు, నకిలీ పెట్టుబడి పథకాలు ప్రజల జీవితకాల పొదుపులను కబళించాయి. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల ప్రజలను లక్ష్యంగా చేసుకుని జరుగుతున్న ఈ మోసాలు ఆందోళన కలిగిస్తున్నాయి.డబ్బు పోవడం మాత్రమే కాదు. దానితో పాటు మానసిక ప్రశాంతత, కుటుంబ ఆనందం, భవిష్యత్తుపై నమ్మకం కూడా కోల్పోతున్నారు. జీవితాంతం శ్రమించి కూడబెట్టిన సంపద కొన్ని రోజుల్లోనే ఆవిరైపోతోంది. ఈ పరిస్థితుల్లో ఒక ప్రశ్న సహజంగానే తలెత్తుతుంది. సమాజంలో మోసగాళ్లు పెరుగుతున్నారా? లేక మోసపోయే వారి సంఖ్య పెరుగుతోందా? నిజానికి మోసగాళ్లు కొత్తవారు కాదు. యుగాలుగా ఉన్నవారే. మారింది వారి రూపం, పద్ధతి, సాంకేతికత మాత్రమే. కానీ వారి వలలో చిక్కుకునే వారి సంఖ్య పెరగడానికి ప్రధాన కారణం ఒక్కటే: అత్యాశ.

- ఆశ అవసరం, అత్యాశ ప్రమాదం

ఆశ మనిషిని ముందుకు నడిపిస్తుంది. ఆశయం జీవితానికి దారి చూపుతుంది. కానీ శ్రమ లేకుండా, సమయం పట్టకుండా, తక్కువ కాలంలో అధిక లాభాలు పొందాలని కోరుకోవడం అత్యాశ. అదే మోసాలకు మొదటి మెట్టు."అధిక వడ్డీ", "రెట్టింపు లాభాలు గ్యారెంటీ", "రిస్క్ లేని పెట్టుబడి", "ఇతరులు లక్షలు సంపాదిస్తున్నారు", "మీ బంధువులు కూడా పెట్టారు" వంటి మాటలు వినగానే చాలా మంది ఆలోచనను పక్కనపెట్టి భావోద్వేగాలతో నిర్ణయాలు తీసుకుంటారు.నిజానికి మోసగాళ్లు ముందుగా మన డబ్బును కాదు. మన ఆలోచనా విధానాన్ని దోచుకుంటారు.

- వివేకం కంటే అత్యాశ బలంగా మారిన క్షణమే మోసం విజయవంతమవుతుంది చదువుకున్నవారూ ఎందుకు మోసపోతున్నారుఈ మోసాలకు బలవుతున్నవారిలో కేవలం అమాయకులు మాత్రమే లేరు. ఉన్నత విద్యావంతులు, ప్రభుత్వ ఉద్యోగులు, వ్యాపారులు, పదవీ విరమణ చేసినవారు, సాఫ్ట్‌వేర్ నిపుణులు కూడా ఉన్నారు. ఎందుకంటే మోసగాళ్లు మన తెలివితేటలను కాదు, మన బలహీనతలను లక్ష్యంగా చేసుకుంటారు. ఎక్కువ సంపాదించాలని కోరుకోని వ్యక్తి ఉండడు. ఆ కోరికనే వారు ఆయుధంగా మార్చుకుంటారు.

సోషల్ మీడియా - మోసాలకు కొత్త వేదిక

ఒకప్పుడు మోసగాళ్లు ఇంటింటికీ తిరిగి నమ్మకం సంపాదించాల్సి వచ్చేది. ఇప్పుడు సోషల్ మీడియా ఆ పనిని సులభతరం చేసింది.నకిలీ వెబ్‌సైట్లు, కృత్రిమ విజయగాథలు, ప్రముఖుల ఫోటోలు, ఫేక్ రివ్యూలు, వాట్సాప్ గ్రూపులు, టెలిగ్రామ్ ఛానెల్లు, యూట్యూబ్ ప్రకటనలు. ఇవన్నీ నమ్మకాన్ని అమ్మే సాధనాలుగా మారిపోయాయి. మొబైల్ స్క్రీన్‌పై కనిపించే ప్రతి అవకాశం నిజం కాదు. చాలా సందర్భాల్లో అది మోసానికి వేసిన అందమైన ముసుగు మాత్రమే.

- ఆర్థిక అక్షరాస్యత అవసరం

నేటి ప్రపంచంలో చదవడం, ఉద్యోగం చేయడం మాత్రమే సరిపోదు. డబ్బును ఎలా సంపాదించాలో తెలిసినంతగా, దాన్ని ఎలా కాపాడుకోవాలో కూడా తెలుసుకోవాలి.పెట్టుబడి పెట్టే ముందు ప్రతి ఒక్కరూ ఒక సూత్రాన్ని గుర్తుంచుకోవాలి.

- అధిక లాభం అంటే అధిక ప్రమాదం

ప్రమాదం లేకుండా భారీ లాభాలు వస్తాయని చెప్పేవాడు వ్యాపారి కాదు, మోసగాడే అయ్యే అవకాశాలు ఎక్కువ.ఏ పథకంలోనైనా పెట్టుబడి పెట్టే ముందు దాని చట్టబద్ధత, వ్యాపార నమూనా, లాభాల మూలం, నియంత్రణ సంస్థల అనుమతులు ఉన్నాయా లేదా అన్న విషయాలను పరిశీలించాలి. అర్థం కాని చోట డబ్బు పెట్టడం అంటే కళ్ళుమూసుకుని అగాధంలో అడుగు వేయడమే.

- గుర్తుంచుకోవాల్సిన ముఖ్యమైన విషయాలు

శ్రమ లేకుండా వచ్చిన సంపద ఎక్కువకాలం నిలవదు.అసాధారణ లాభాలు వస్తాయని చెప్పే ప్రతి అవకాశానికి వెనుక అసాధారణ ప్రమాదాలు కూడా దాగి ఉంటాయి. కేవలం "అందరూ పెట్టుబడి పెడుతున్నారు" కాబట్టి మనం కూడా పెట్టడం సరైన నిర్ణయం కాదు. "నాకు తెలిసిన వ్యక్తి చెప్పాడు" అనే కారణం ఏ పెట్టుబడికైనా భద్రతకు హామీ ఇవ్వదు.పెట్టుబడులు పెట్టే ముందు పూర్తిస్థాయిలో సమాచారం సేకరించడం, ప్రమాదాలను అంచనా వేయడం, వివేకంతో నిర్ణయం తీసుకోవడం అత్యంత అవసరం.

- మన డబ్బుకు మనమే కాపలాదారు

ప్రభుత్వాలు చట్టాలు చేయగలవు. పోలీసులు నేరస్తులను పట్టుకోగలరు. కోర్టులు శిక్షలు విధించగలవు. కానీ మోసపోయిన తర్వాత కోల్పోయిన డబ్బు, నమ్మకం, ప్రశాంతతను పూర్తిగా తిరిగి తీసుకురావడం చాలా కష్టం. అందుకే ప్రతి కుటుంబం, ప్రతి వ్యక్తి, ప్రతి పెట్టుబడిదారు గుర్తుంచుకోవాల్సిన సత్యం ఒక్కటే.

- "అత్యాశ మొదలైన చోట వివేకం ఉండదు వివేకం లేని చోటే మోసం ప్రారంభమవుతుంది."

త్వరగా ధనవంతులు కావాలనే ఆరాటం కంటే, కష్టపడి ఎదగాలనే సహనం గొప్పది. ఎందుకంటే డబ్బు కోల్పోతే తిరిగి సంపాదించవచ్చు. కానీ జీవితకాల శ్రమతో కూడిన పొదుపులు కోల్పోతే ఆ గాయం చాలా కాలం మానదు.అందుకే, అత్యాశను అదుపులో ఉంచండి. అవగాహనను పెంచుకోండి. వివేకంతో నిర్ణయాలు తీసుకోండి. మీ కష్టార్జిత సంపదను కాపాడుకోండి.అత్యాశ మనిషిని ధనవంతుడిని

వెంకటయ్య మృతి పార్టీకి తీరని లోటు

నమ్మకమైన సీనియర్ నాయకుడిని కోల్పోయాం- పొన్నబోయిన కుటుంబం పార్టీకి అందిస్తున్న సేవలు అభినందనీయం-బాధిత కుటుంబానికి పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుంది-సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు



కొత్తగూడెం, నేటి శుభోదయ ::: సిపిఐ సీనియర్ నాయకులు పొన్నబోయిన వెంకటయ్య మృతి పార్టీకి తీరని లోటని, ఆయన మరణం అత్యంత బాధాకరమని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. కొత్తగూడెం మేదరబస్తీ ప్రాంతానికి చెందిన సీనియర్ నేత పొన్నబోయిన వెంకటయ్య (65) ఇటీవల మృతిచెందగా, శనివారం ఆయన గృహాన్ని కూనంనేని సాంబశివరావు సందర్శించారు. ఈ సందర్భంగా వెంకటయ్య చిత్రపటానికి పూలమాల వేసి ఆయన ఘనంగా నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి తన గాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... దశాబ్దాలుగా పొన్నబోయిన కుటుంబం పార్టీ బలోపేతానికి, సిద్ధాంతాల వ్యాప్తికి అందిస్తున్న సేవలను కొనియాడారు. వెంకటయ్య లాంటి నిబద్ధత గల నాయకుడిని కోల్పోవడం విచారకరమన్నారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షిస్తూ, శోకసంద్రంలో ఉన్న కుటుంబానికి పార్టీ అన్ని విధాలా ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. నివాళులర్పించిన వారిలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, మేయర్ మూడ్ గణేష్, కార్పొరేటర్ బండి నర్సింహా, సిపిఐ నాయకులు, వెంకటయ్య కుమారుడు పొన్నబోయిన కుమార్, స్థానిక నాయకులు లింగయ్య, ఆరూరి వెంకటేశ్వర్లు తదితరులు వున్నారు.

బండి వెంకటేశ్వర్లు దశదిన కర్మలో పాల్గొన్న బి.ఆర్.ఎస్ నేతలు



ఖమ్మం, చింతకాని, నేటి శుభోదయ ::: మధిర నియోజకవర్గం, చింతకాని మండలం, తిర్లాపురం గ్రామం లో బండి వెంకటేశ్వర్లు ఇటీవల అనారోగ్యంతో మరణించారు. తిర్లాపురం బిఆర్ఎస్ పార్టీ గ్రామ సర్పంచ్ చాపలమడుగు వీరబాబు వారి దశదినకర్మ కార్యక్రమంలో తిర్లాపురం గ్రామ బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులతో కలిసి పాల్గొని వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసి, వారి కుటుంబానికి మనోధైర్యం కల్పించారు.గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ తిర్లాపురం గ్రామ లో బిఆర్ఎస్ పార్టీని బలోపేతం చేసి గ్రామపంచాయతీ ఎన్నికల్లో నన్ను వెన్న తట్టి తట్టి గెలిపించి నాకు విజయం సంకూర్చావ్. మీలాంటి వ్యక్తిని ఎప్పుడు గుర్తుపెట్టుకుంటాను. నిస్సందేహంగా, సమాజ శ్రేయస్సు కోసం నివాసం ఉంటున్న సొంత స్థలాన్ని గ్రామపంచాయతీ కార్యాలయానికి దానం చేయడం ఎంతో అభినందనీయం. నేటి తరానికి ఆదర్శప్రాయమైన గొప్ప స్ఫూర్తిదాయకమైన నిర్ణయం. ఇలాంటి సేవా దృక్పథం వల్ల గ్రామాభివృద్ధి తోడ్పడిన మొదటి వ్యక్తి మీరే,శాశ్వత గుర్తింపు భూమిని బహుకరించిన దాతల పేరు మీద గ్రామపంచాయతీ కార్యాలయం భవనం ఉండడం వల్ల, వారి త్యాగం తరతరాలుగా ప్రజల హృదయాలలో చిరస్థాయిగా నిలిచిపోతుంది. ఈ సందర్భంగా తెలియపరిచారు.ఈ కార్యక్రమంలో తిర్లాపురం బి.ఆర్.ఎస్ పార్టీ గ్రామ సర్పంచ్ చాపల మడుగు వీరబాబు,తిర్లాపురం బి.ఆర్.ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు గోగుల నరసింహారావు, బీసీ స్టూడెంట్స్ యూనియన్ ఓయూ అధ్యక్షుడు గోద రవీందర్,తిర్లాపురం బిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షుడు బండి సైదులు, బండి తిరుపతిరావు,బండి గోపీనాథ్, చింతల రామకృష్ణ ,మడిపల్లి రామకృష్ణ , మడిపల్లి మంగరావు, మడిపల్లి సైదులు,మరీదు భూపతి రావు ,మరీదు రామ్ లక్ష్మణ్ , గోగుల ఆనంద్ , నరాల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

కొత్తూరు అండర్‌పాస్ వద్ద వాహనదారులకు
ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక చర్యలు

వర్షాకాలంలో అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు సూచించిన కొత్తూరు సీఐ జి.నరసయ్య




,షాద్ నగర్ నియోజకవర్గ నేటి శుభోదయ ప్రతినిధి,జూన్ 13: వర్షాకాలంలో అండర్‌పాస్ ప్రాంతాల్లో నీరు నిల్వ ఉండి వాహనదారులకు ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు కొత్తూరు సీఐ నరసయ్య తెలిపారు శనివారం కొత్తూరు అండర్‌పాస్‌ను పరిశీలించిన ఆయన సంబంధిత సిబ్బందితో కలిసి పరిస్థితులను సమీక్షించారుఈ సందర్భంగా సీఐ నరసయ్య మాట్లాడుతూ ఇటీవల కురుస్తున్న వర్షాల నేపథ్యంలో అండర్‌పాస్‌లో నీరు నిల్వ కాకుండా శాశ్వత పరిష్కార చర్యలు అమలు చేస్తున్నామని చెప్పారు వాహనదారుల భద్రతను దృష్టిలో ఉంచుకుని నీటి పారుదల వ్యవస్థను మెరుగుపరచడం ప్రమాదకర ప్రాంతాలను గుర్తించి అవసరమైన జాగ్రత్తలు తీసుకోవడం జరుగుతోందని వివరించారు అండర్‌పాస్ పరిసరాల్లో హెచ్చరిక బోర్డులు శాశ్వత బారికేడ్లు ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించినట్లు తెలిపారు వర్షాల సమయంలో నీటి లోతు అంచనా వేయకుండా అండర్‌పాస్‌లోకి వాహనాలను తీసుకెళ్లడం ప్రమాదకరమని హెచ్చరించారు ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు నీటితో నిండిన మార్గాల్లో ప్రయాణించకుండా ప్రత్యామ్నాయ మార్గాలను వినియోగించాలని సూచించారు.

బాధితురాలి కుటుంబాన్ని
పరామర్శించిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

ఖమ్మం పట్టణం రాపర్తి నగర్ లో చిన్నారి పై అత్యాచారం ఘటన

తక్షణ సహాయ నిమిత్తం 50,000 అందించిన షాద్ నగర్ ఎమ్మెల్యే

నిందితుడి పై కఠిన చర్యలు తీసుకుంటామని బాలికా తల్లిదండ్రులకు హామీ



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి జూన్ 13: ఖమ్మం జిల్లాలోని రాపర్తి నగర్‌లో జరిగిన ఘటనలో తీవ్ర గాయాలపాలై నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న చిన్నారిని షాద్ నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ పరామర్శించారు. ఈ దారుణ ఘటనలో, మహమ్మద్ గౌస్ అనే 49 ఏళ్ల స్థానిక డ్రైవర్, 12 ఏళ్ల మైనర్ బాలికపై లైంగిక దాడికి పాల్పడి , ఆమెను ఒక అపార్ట్‌మెంట్ భవనం పైకప్పు పైనుంచి కిందకు తోసేశాడు.ఈ సంఘటన 2026 జూన్ 6వ తేదీన జరిగింది .ఆ మైనర్ బాలిక కొత్తగూడెం నుండి అపార్ట్‌మెంట్ కాంప్లెక్స్‌లో వాచ్‌మన్‌గా పనిచేస్తున్న తన తాతను కలవడానికి వచ్చింది. నిందితుడు ఆమెను ఒక మూలకు నెట్టి, లైంగికంగా వేధించడానికి ప్రయత్నించాడు. ఆమె ప్రతిఘటించి కేకలు వేయడంతో, తన నేరాన్ని కప్పిపుచ్చుకోవడానికి అతను ఆమెను భవనం పైనుంచి తోసేశాడు. మొదట ఆమె ప్రమాదవశాత్తు పడిపోయిందని వారు భావించారు. ఆమె వెన్నెముక, చేతులు, పక్కటెముకలకు తీవ్రమైన పలు విరుగుళ్లతో పాటు, అంతర్గత గాయాలకు కూడా గురైంది. జూన్ 8, 2026న, ఆమె ఆసుపత్రిలో స్పృహలోకి వచ్చి, జరిగిన దారుణాన్ని తన కుటుంబానికి వివరించినప్పుడు అసలు నిజం వెలుగులోకి వచ్చింది.ఇట్టి విషయం తెలుసుకున్న షాద్ నగర్ ఎమ్మెల్యే , ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ గారు పంజాగుట్ట నిమ్స్ ఆసుపత్రికి వెళ్ళి బాధితురాలిని పరామర్శించారు. తక్షణ సహాయంగా 50,000 అందించారు. ప్రభుత్వ పరంగా సహాయం అందిస్తామని అలాగే నిందితుడి పై కఠిన చర్యలు తీసుకుంటామని బాలికా తల్లిదండ్రులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ నాయకులు సంపత్ కుమార్, ఎన్.రాజు, ఏం. ఎన్.రావు తదితరులు పాల్గొన్నారు..

యాప్ వినియోగంపై రైతులకు, వ్యాపారులకు అవగాహన కల్పించాలి

షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

ప్రతి ఊరిలో ఆదర్శ రైతులకు శిక్షణ ఇవ్వాలి

వ్యవసాయ శాఖ ఉన్నతాధికారుల సమావేశంలో ఎమ్మెల్యే కీలక సూచనలు



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి జూన్ 13:వ్యవసాయ రంగంలో ఎరువుల పంపిణీ కోసం ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన డీఏపీ యాప్ విధానంతో రైతులు, ఫెర్టిలైజర్ వ్యాపారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, దీనిపై క్షేత్రస్థాయిలో విస్తృత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ వ్యవసాయ శాఖ అధికారులకు సూచించారు. రంగారెడ్డి జిల్లా వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులతో నందిగామ లో జరిగిన సమీక్షా సమావేశంలో ఆయన పాల్గొని రైతుల సమస్యలపై గళమెత్తారు.

అవగాహన లేకనే ఎరువుల నిల్వలు:

సమావేశంలో ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ.. రైతులు పత్తి, వరి, మొక్కజొన్న తదితర పంటలకు ఎంత మోతాదులో ఎరువులు వాడాలో సరైన శాస్త్రీయ అవగాహన లేకుండా వాడుతున్నారని పేర్కొన్నారు. గతంలో యూరియా దొరకదేమోననే వదంతులతో రైతులు భయాందోళనలకు గురై, పది బస్తాలు అవసరమయ్యే చోట



ఇరవై బస్తాలు కొనుగోలు చేసి నిల్వ చేసుకునేవారని గుర్తుచేశారు. ఈ క్రమంలో యూరియా పంపిణీకి యాప్ విధానం తీసుకురావడంతో ఆ సమస్య చాలా వరకు పరిష్కారమైందని ఆయన తెలిపారు.

కొత్త యాప్‌తో సాంకేతిక చిక్కులు:

యూరియా తరహాలోనే ఇప్పుడు పైలట్ ప్రాజెక్టుగా అమలు చేస్తున్న డీఏపీ యాప్‌లో అనేక సాంకేతిక లోపాలు (టెక్నికల్ ఎర్రర్స్) తలెత్తుతున్నాయని ఎమ్మెల్యే అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. దీనివల్ల డీలర్లు, రైతులు ఎరువులు తీసుకోలేక తీవ్ర అవస్థలు పడుతున్నారని తెలిపారు. రంగారెడ్డి జిల్లా పట్టణ ప్రాంతానికి దగ్గరగా ఉన్నప్పటికీ, సామాన్య రైతులకు స్మార్ట్‌ఫోన్ వినియోగం, యాప్ ద్వారా ఎరువుల వివరాలు నమోదు చేయడంపై ఇంకా పూర్తిస్థాయి అవగాహన రాలేదని స్పష్టం చేశారు. విధానాలు రూపొందించే అధికారుల అంచనాలకు, క్షేత్ర స్థాయిలో సామాన్యులు పడుతున్న ఇబ్బందులకు వ్యత్యాసం ఉందన్నారు.

గ్రామాల్లో ఆదర్శ రైతులకు శిక్షణ:

రాబోయే సీజన్ నాటికి ఈ యాప్ ఇబ్బందులను అధిగమించడానికి వ్యవసాయ అధికారులు దృష్టి సారించాలని ఎమ్మెల్యే శంకర్ సూచించారు. గ్రామ స్థాయిలో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ప్రతి గ్రామం నుంచి ఇద్దరు, ముగ్గురు ఆదర్శ రైతులను ఎంపిక చేసి, వారికి యాప్ వినియోగంపై ముందుగా శిక్షణ ఇస్తే.. వారు ఆయా గ్రామాల్లోని మిగతా రైతులకు ఎరువుల కొనుగోలులో సహాయపడతారని ఆయన అధికారులకు ఓ చక్కటి పరిష్కారాన్ని సూచించారు.ఈ కీలక సమావేశంలో వ్యవసాయ శాఖ అడిషనల్ డైరెక్టర్లు కే. విజయ్ కుమార్, బి. నరసింహారావు, ఏడీఏ లు మాధవి, సత్యంబాబు, ఏడీఎస్ శైలజతో పాటు రంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా ఉన్న ఏడీఎస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు..

రైతుల ముంగిటకు 'ఫెర్టిలైజర్ బుకింగ్ యాప్'

ఎరువుల పంపిణీలో పారదర్శకతే లక్ష్యం

వ్యవసాయ శాఖ అదనపు డైరెక్టర్ విజయ్ కుమార్

షాద్‌నగర్ లో ఎరువుల దుకాణాల తనిఖీ

వ్యవసాయ శాఖతో షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సమీక్ష ఎఫెక్ట్



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి జూన్ 13 :రైతులు ఎరువుల కోసం ఎదుర్కొంటున్న ఇబ్బందులను, క్షేత్రస్థాయిలో జరుగుతున్న అక్రమాలను అరికట్టేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా 'ఫెర్టిలైజర్ బుకింగ్ యాప్'ను తీసుకువచ్చిందని రాష్ట్ర వ్యవసాయ కమిషనరేట్ అదనపు డైరెక్టర్ విజయ్ కుమార్ తెలిపారు. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలో స్థానిక వ్యవసాయ శాఖ అధికారులతో కలిసి రాఘవేంద్ర ఫర్టిలైజర్ తదితర షాపులను ఆయన పరిశీలించి తనిఖీ చేశారు. అదేవిధంగా నందిగామ మండలంలో ఆయన వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులతో కలిసి ఈ యాప్ పనితీరును, డీలర్ షాపుల వద్ద అమలవుతున్న విధానాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ తనిఖీ చేశారు. నిన్న వ్యవసాయ శాఖ అధికారులతో షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సమీక్ష సందర్భంగా ప్రస్తావించిన పలు సమస్యలను గుర్తించి అధికారులు మరుసటి రోజు శనివారం రంగంలోకి దిగడం విశేషం. ఈ సందర్భంగా అదనపు డైరెక్టర్ విజయ్ కుమార్ మాట్లాడుతూ.. గత డిసెంబర్‌లో రైతులు ఎరువులు కొనుగోలు చేయడానికి గంటల తరబడి క్యూ లైన్లలో పడిగాపులు కాయడం, బ్లాక్ మార్కెటింగ్, అధిక ధరలకు విక్రయించడం, బలవంతంగా ఇతర వస్తువులను అంటగట్టడం వంటి సమస్యలు అనేకం తమ దృష్టికి వచ్చాయన్నారు. వీటన్నింటికీ శాశ్వత పరిష్కారం చూపేందుకే ఈ నూతన సాంకేతికతను అందుబాటులోకి తెచ్చినట్లు ఆయన వివరించారు. ఈ యాప్ ద్వారా రైతులు తమ ఇంటి వద్ద నుంచే సులభంగా ఎరువులను బుక్ చేసుకోవచ్చని, దీనివల్ల సమయం ఆదాతో పాటు పంపిణీలో పారదర్శకత పెరుగుతుందని పేర్కొన్నారు. ప్రాథమికంగా ఈ విధానాన్ని పైలట్ ప్రాజెక్టుగా రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాలతో సహా రాష్ట్రంలోని ఐదు జిల్లాల్లో అమలు చేస్తున్నట్లు వెల్లడించారు. సాంకేతిక సమస్యలకు తక్షణ పరిష్కారాలు యాప్ అమలులో వస్తున్న సాంకేతిక సమస్యలను ఎప్పటికప్పుడు కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తున్నట్లు విజయ్ కుమార్ తెలిపారు.

ఓటీపీ విధానం

కొనుగోలు సమయంలో కొందరు రైతుల వేలిముద్రలు పడక తలెత్తుతున్న ఇబ్బందులను గమనించి, వెంటనే కేంద్రం దృష్టికి తీసుకెళ్లామని, దీంతో వేలిముద్రల స్థానంలో ఓటీపీ ద్వారా ఎరువులు కొనుగోలు చేసే సదుపాయాన్ని అందుబాటులోకి తెచ్చామని వివరించారు.

అదే రోజు కొనుగోలు:

గతంలో యాప్‌లో ఎరువులు బుక్ చేసుకున్న రెండు రోజుల తర్వాత కొనుగోలు చేయాలన్న నిబంధన ఉండేది. కానీ, రైతుల విజ్ఞప్తి మేరకు ఇప్పుడు బుక్ చేసుకున్న రోజే ఎరువులు పొందే వెసులుబాటు కల్పించినట్లు ఆయన స్పష్టం చేశారు.

కంట్రోల్ రూమ్ ఏర్పాటు

యాప్‌లో స్టాక్ కనిపించకపోవడం, వ్యవసాయ విస్తీర్ణం (హెక్టార్లు/ఎకరాలు) నమోదులో వస్తున్న వ్యత్యాసాలు వంటి లోపాలను పరిష్కరించేందుకు రాష్ట్ర స్థాయిలో ప్రత్యేక కంట్రోల్ రూమ్ నిరంతరం పనిచేస్తోందని, డీలర్లు లేదా రైతుల నుండి వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నామని తెలిపారు. గ్రామానికో ముగ్గురు వాలంటీర్లు రైతులకు సేవలు అందించేందుకు ప్రతి గ్రామానికి ముగ్గురు 'సాయిల్ హెల్త్ వాలంటీర్ల'ను ప్రభుత్వం నియమించిందని విజయ్ కుమార్ తెలిపారు. వీరు గ్రామాల్లో మట్టి నమూనాలను పరీక్షించి తగిన ఎరువుల వాడకంపై రైతులకు సూచనలు ఇస్తారని, అలాగే స్మార్ట్‌ఫోన్ లేని రైతులకు లేదా యాప్ వాడకం తెలియని వారికి ఎరువులు బుక్ చేయడంలో ఉచితంగా సహాయపడతారని వివరించారు. పూర్తి స్థాయిలో ఈ యాప్ అందుబాటులోకి వస్తే ఎరువుల కొనుగోలు ప్రక్రియ మరింత సులభతరం అవుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా వ్యవసాయ అధికారిణి (ఞాఖా) శైలజ, వ్యవసాయ శాఖ ఏడీఎస్‌లు (ఞాఖా) సత్యం బాబు, మాధవి, షాద్‌నగర్ ఏడీ రమాదేవితో పాటు రంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా ఉన్న ఇతర ఏడీఎస్‌లు, సిబ్బంది పాల్గొన్నారు..



"బూత్‌లో గెలిస్తే రాష్ట్రంలో గెలిచినట్టే"

బిజెపి అరాచకాలను అణగదొక్కుదాం..

- షాద్‌నగర్ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్

ఓటర్ల జాబితా సవరణలో అప్రమత్తంగా ఉండాలి

డిసిసి అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి కాంగ్రెస్ నాయకుల పిలుపు. ప్రతి అర్హుడిని ఓటరుగా నమోదు చేయించాలి -- టిపిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి యోగీశ్వర్ రెడ్డి. షాద్‌నగర్‌లో కాంగ్రెస్ ఆధ్వర్యంలో బిఎల్ఎలకు ఓటర్ల జాబితా సవరణపై భారీ అవగాహన శిక్షణ శిబిరం



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి జూన్ 13షాద్‌నగర్: రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ నియోజకవర్గ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ (సర్) కార్యక్రమంపై బూత్ లెవల్ ఏజెంట్లకు (బిఎల్ఎలు) అవగాహన శిక్షణ శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి షాద్‌నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్, టీపీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి యోగీశ్వర్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి, రాష్ట్ర లీగల్ సెల్ అధ్యక్షురాలు జ్యోత్స్న చౌదరి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, బూత్ స్థాయి ఏజెంట్లు ఎన్నికల వ్యవస్థకు వెన్నెముకలాంటివారని, ప్రజాస్వామ్య పరిరక్షణలో వారి పాత్ర కీలకమని పేర్కొన్నారు. రాబోయే ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) ప్రక్రియలో ప్రతి అర్హుడైన ఓటరు పేరు ఓటర్ల జాబితాలో నమోదు అయ్యేలా చూడాలని సూచించారు."బూత్‌లో గెలిస్తే రాష్ట్రంలో గెలిచినట్టే" అంటూ శిక్షణ శిబిరంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ, ప్రతి బూత్‌లో పార్టీ బలాన్ని పెంచడమే ప్రధాన లక్ష్యమని, బూత్ స్థాయిలో విజయం సాధిస్తే రాష్ట్ర స్థాయిలో విజయం సాధించినట్టేనని అన్నారు. యువత, మహిళలు, అణగారిన వర్గాలకు చెందిన అర్హులైన ప్రతి ఒక్కరినీ ఓటర్లుగా నమోదు చేయించేందుకు బిఎల్ఎలు కృషి చేయాలని పిలుపునిచ్చారు.అలాగే ప్రతిపాదిత తొలగింపులను జాగ్రత్తగా పరిశీలించి, ఒక్క నిజమైన ఓటరు పేరు కూడా తొలగించబడకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. శిక్షణ సమయంలో అందజేసిన బిఎల్ఎ హ్యాండ్‌బుక్‌ను పూర్తిగా అధ్యయనం చేసి, చట్టపరమైన నిబంధనలు, ఎన్నికల కమిషన్ మార్గ దర్శకాలను అవగాహన చేసుకోవాలని కోరారు.ఎదేశంలో ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ పోరాటం కొనసాగుతోందని, ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత కోసం పార్టీ కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలని నాయకులు సూచించారు. బూత్ స్థాయిలో ఓట్లను కాపాడుకుంటే ప్రజాస్వామ్యాన్ని కూడా కాపాడినట్లేనని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఫరూక్‌నగర్ మండల అధ్యక్షుడు రాయికల్ శ్రీనివాస్, చౌదరిగూడ మండల అధ్యక్షుడు చంద్రశేఖర్, కొత్తూరు మండల అధ్యక్షుడు శేఖర్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సుదర్శన్ గౌడ్, నల్లమోని శ్రీధర్, నందిగామ మండల అధ్యక్షుడు కుమార్ గౌడ్, కొందుర్గు మండల అధ్యక్షుడు పురుషోత్తం రెడ్డి, కేశంపేట మండల అధ్యక్షుడు రమేష్, మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్, వైస్ చైర్మన్ అందే మోహన్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జగదీశ్వరప్ప, బాలరాజ్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ సులోచన కృష్ణారెడ్డి, వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్, కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, సర్పంచులు, బిఎల్ఎలు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..

లో లెవెల్ బ్రిడ్జి నిర్మాణం తక్షణమే చేపట్టాలి

: తాత మధుసూదన్



ఖమ్మం, కొణిజర్ల, నేటి శుభోదయ ::: కొణిజర్ల మండలం తుమ్మలపల్లి గ్రామంలోని పగిడేరు వాగు నిర్మాణం జరుగుచున్న లో లెవెల్ బ్రిడ్జి పనులు అకారణంగా నిలిచిపోవడం వల్ల గ్రామ ప్రజలు రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. వారి ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ఈ నిర్మాణ పనులను పరిశీలించిన ఖమ్మం జిల్లా స్థానిక సంస్థల ఎంఎల్సీ తాత మధుసూదన్, స్థానిక సర్పంచ్ తుమ్మపల్లి గ్రామానికి సంబందించిన రైతులతో కలిసి మండల పార్టీ నాయకులతో కలిసి బ్రిడ్జి దగ్గరకు వెళ్లి పనులను పరిశీలించి స్థానిక మహిళలను రైతులను అడిగి తెలుసుకున్నారు. పాలనా పరంగా మంజూరాయినటువంటి రూ అంచనా విలువ 75 లక్షలు అధికారులు వచ్చి మార్కింగ్ యిచ్చి పనులు స్టార్ట్ చేసి కావాలని కొంతమంది కాంగ్రెస్ నాయకులు అధికారులను బెదిరిస్తూ పనుల వద్దకు అధికారులు రానీయకుండా బెదిరిస్తున్నారు. బ్రిడ్జి నిర్మాణ పనులు జరిగితే మిమ్మల్ని సస్పెండ్ చేస్తాం ట్రాన్స్ఫర్ చేస్తాం అని బెస్తున్నారని అందువలనే బ్రిడ్జి నిర్మాణం వద్దకు రాకుండా ఆగిపోతున్నారని స్థానిక రైతులు ఎమ్మెల్సీ కి చెప్పడం జరిగింది. ఈ సందర్భంగా స్థానిక రైతులను ఉద్దేశించి ఎమ్మెల్సీ తాత మధుసూదన్ మాట్లాడుతూ అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగించే విదంగా అధికార పార్టీ నాయకులు ఎమ్మెల్యే బ్రిడ్జి నిర్మాణాన్ని సహకరించాలి తప్పా అడ్డుకోవటం తగదని ఎమ్మెల్సీ తాత సూచించడం జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం రెండున్నర సంవత్సరాల కాలంలో దోచుకోవడం దాచుకోవడం తప్పా అభివృద్ధి సంక్షేమాన్ని అడ్డుకోవడం తప్పా ఎటువంటి అభివృద్ధి లేదు. అభివృద్ధిని ఆటంకం పరచడం తప్పా ఈ రెండున్నర సంవత్సరాల కాలంలో వాళ్ళు యిచ్చిన హామీని ఏ మాత్రం అమలు చేయలేదూ ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉంది. ఇకనైనా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం సోయి తెచ్చుకొని అభివృద్ధి కార్యక్రమాలకు అడ్డు పడొద్దని అడ్డు పడితే ప్రజలు రాబోయే ఎన్నికల్లో కర్రు కాల్చి వాత పెడుతారని ఎమ్మెల్సీ తాత మధుసూదన్ హెచ్చరించారు. తుమ్మలపల్లి పగిడేరు వాగు లో లెవెల్ బ్రిడ్జి నిర్మాణానికి సంబంధిత అధికారుల తోటి మాట్లాడి బ్రిడ్జి నిర్మాణానికి సహకరిస్తామని యి సందర్భంగా తెలియజేశారు. ఈ వ్యవసాయ సీజన్ లో రైతులందరికి ఎరువులు విత్తనాలు సకాలంలో అందించి యూరియాను యాపుల ద్వారా కాకుండా షాపుల ద్వారానే రైతులకు పాసుబుక్కుతో సంబంధం లేకుండా ప్రతి రైతుకు యూరియా కట్టలు సరిపడా యివ్వాలని కోరారు. ఈ కార్యక్రమం లో తాత వెంట స్థానిక సర్పంచ్ దేరంగుల వెంకటరమణ, వైరా నియోజకవర్గం నాయకులు లకావత్ గిరిబాబు, ఖమ్మం జిల్లా నాయకులు పోట్ల శ్రీనివారావు, దేరంగుల బ్రహ్మం, బోడపోతుల బాబు, దొడ్డపనేని రామారావు, కిలారు మాధవరావు, సర్పంచ్ పోగుల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

మృతిని కుటుంబానికి ఆర్థిక సహాయం



కేశంపేట, నేటి శుభోదయ:కేశంపేట మండలం కాకునూరు గ్రామానికి చెందిన కర్రోళ్ల బాలకృష్ణయ్య అనారోగ్యంతో మృతి చెందిన విషయం గ్రామంలో విషాదాన్ని నింపింది. ఈ విషయం తెలుసుకున్న మాజీ జడ్పీటీసీ విశాల శ్రవణ్ రెడ్డి మృతుని కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పిన ఆయన, ఆర్థిక సహాయం అందజేసి కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ సర్పంచ్‌లు తైద పర్వతాలు, జట్టూరి నాగిరెడ్డి, కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు కోడూరు రాములు, దేవస్థాన కమిటీ అధ్యక్షుడు ఎదిరె మల్లేష్, నాయకులు మోటె శ్రీను, ఎదిరె శ్రీశైలం, కోడూరు నర్సింలు, బండ రాములు, గజ్జె యాదయ్య, కోడూరు వెంకటయ్య, రామస్వామి గౌడ్, పోరండ్ల సాయిలు, దన్నె శ్రీశైలం, కోడుగంటి బాలయ్యతో పాటు పలువురు గ్రామస్థులు పాల్గొన్నారు.

నిందితుడిని కఠినంగా శిక్షించాలి

- ఎస్ సి, ఎస్ టి,బిసి మైనార్టీ సంక్షేమ సంఘం, ఐయుఎంఎల్, ఎం ఆర్ పి ఎస్, టిఎం హెచ్ డి, కేవిపిఎస్ పార్టీలు, సంఘాల డిమాండ్



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ సంక్షేమ సంఘం మరియు ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్, ఐయుఎంఎల్,టిఎం హెచ్ డి, ఎం ఆర్ పి ఎస్,కేవిపిఎస్ ల ఆధ్వర్యంలో 12 ఏళ్ల బాలికపై అత్యాచారం చేసిన గౌస్ పాషా అనే వ్యక్తిని కఠినంగా శిక్షించాలని, ఇటువంటి సంఘటనలు మళ్ళీ జరగకుండా పోలీస్ యంత్రాంగం పటిష్టమైన చర్యలు తీసుకుని, శాంతిభద్రతలను కాపాడాలని, ఎస్ సి, ఎస్ టి, బి సి మైనారిటీ సంక్షేమ సంఘం, ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ (ఐయుఎంఎల్) పార్టీ, తెలంగాణ మాదిగ హక్కుల దండోరా, కేవిపిఎస్ , ఎం ఆర్ పి ఎస్ ఆధ్వర్యంలో ఆయా సంఘాల పార్టీల నేతలు ఖమ్మం పట్టణంలోని స్థానిక జడ్పీ సెంటర్లో గల అంబేద్కర్ విగ్రహం వద్ద కార్యక్రమాన్ని నిర్వహించి పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ నిందితుడిని కఠినంగా శిక్షించాలని నిరసన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున నాయకులు పాల్గొని నిందితుడని కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు మందా సంజీవరావు, ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు షేక్ బాజీ బాబా, జిల్లా ఉపాధ్యక్షులు మొహమ్మద్ అబ్దుల్ రహీం, తెలంగాణ మాదిగ హక్కుల దండోరా ఖమ్మం పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు కుక్కల రామకృష్ణ ,వగిడి ముక్కుల విజయ్ కుమార్, సామాజిక ఉద్యమకారుడు రహమాన్ ఆవాజ్ కమిటీ ఉపాధ్యక్షులు అబ్బాస్ విశ్వ బ్రాహ్మణ సంఘం మహిళా అధ్యక్షురాలు గన్నోజు గోవిందమ్మ, ఉపాధ్యక్షురాలు చిలుకూరి రమాదేవి, మెకానిక్ సంఘం జిల్లా అధ్యక్షులు వంగల కొండలు రావు, దక్కలి సంఘం జిల్లా అధ్యక్షులు సురేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు జెస్సన్ తదితరులు పాల్గొన్నారు.

శని దేవునికి ప్రత్యేక పూజలు దోషాలు నివారించే శని త్రయోదశి

అర్చకులు మారుపాక చంద్రశేఖర్



మంథని, జూన్ -13, నేటిశుభోదయ :శని త్రయోదశి పర్వదినమును పురస్కరించుకొని శనివారం శని భగవానునికి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. జీవితం లో ఎదురయ్యే కష్టాలను అధిగమించడానికి శని భగవానుని కృప కటాక్షాలు ఎల్లవేళలా ఉండాలని భక్తులు కోరుకుంటారు. ఇందులో భాగంగా శనివారం రోజు వచ్చిన శని త్రయోదశి అత్యంత పవిత్రమైన దినముగా పరిగణిస్తూ శని దోషములున్న వారు బ్రాహ్మణులకు దానధర్మాలు చేసుకుంటారు. పట్టణంలోని తమ్మిచెరువు కట్ట వీధిలోని శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయ ప్రాంగణంలో గల నవగ్రహ విగ్రహాలకు భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రదక్షిణలు చేశారు. అలాగే ఆలయ అర్చకులు మారుపాక చంద్రశేఖర్ ఆధ్వర్యంలో పెండెల సురేష్, తల్లం శ్రీనివాస్ లు వచ్చిన భక్తులచే ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమం లో రవీందర్, శ్రీనివాస్, రాజు,శివాని, రాధిక లతో పాటు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

కలెక్టర్ లో రెడ్ కొలియస్ మొక్కలు నాటిన ఉద్యాన శాఖ





ఖమ్మం, నేటి శుభోదయ :: సమీకృత ఖమ్మం జిల్లా కార్యాలయ సముదాయంలో తీవ్రమైన ఎండల కారణంగా ఎండిపోయిన గార్డెనింగ్ చెట్లను తొలగించి వాటి స్థానంలో రెడ్ కొలియస్ మొక్కలను నాటిన ఉద్యాన శాఖ సిబ్బంది ని అభినందించిన జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్. కలెక్టరేట్లో ప్రారంభ సమయంలో నాటిన మొక్కలు రెడ్ కొలియస్ మొక్కలు తీవ్రమైన ఎండల కారణంగా కొన్ని చనిపోయాయి. దీని కారణంగా ఉద్యాన శాఖ జిల్లా అధికారి ఎంపీ మధుసూదన్, ఉద్యాన సాంకేతి అధికారి అనిత శ్రీ ని ఇంచార్జ్ ఎండి హసీనా బేగం, రెడ్ కొరియర్ మొక్కలను తెప్పించి నాటించడం జరిగింది.

నూతన ఎస్సైను కలిసిన నాయకులు

శాలువాతో సన్మానించిన మాజీ వైస్ ఎంపీపీ

గుగులోతు రమేష్, మాజీ ఎంపీటీసీ ముక్కపాటి అప్పారావు



రాథోడ్, బోనకల్, జూన్ 13 :: బోనకల్ పోలీస్ స్టేషన్ కు నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్సై మాచినేని రవిని బోనకల్ మండల మాజీ వైస్ ఎంపీపీ గుగులోతు రమేష్, రామపురం మాజీ ఎంపీటీసీ ముక్కపాటి అప్పారావు శనివారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు సమర్థవంతంగా పనిచేసి ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆకాంక్షించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో పోలీసు శాఖ కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. పోలీసు-ప్రజల మధ్య సత్సంబంధాలు మరింత బలోపేతం కావాలని కోరారు.నూతన ఎస్సై మాచినేని రవి మాట్లాడుతూ... చట్ట పరిరక్షణకు కట్టుబడి పనిచేస్తానని, ప్రజల సహకారంతో మండలంలో శాంతిభద్రతలను కాపాడేందుకు కృషి చేస్తానని, మండలంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కృషి చేస్తానని తెలిపారు.

గిరిజన చట్టాలకు తూట్లు, అధికారుల మౌనం ఎందుకు

- కోర్టు ఆదేశాలు బుట్టదాఖలా..

- గిరిజన మహిళకు న్యాయం ఎప్పుడూ..

- మరొకరి భూమిలో క్షుద్ర పూజలు, ఉప్పలమ్మ ప్రతిష్ఠ ఎంతవరకు సబబు..

- భూ వివాదాన్ని మత, మూఢనమ్మకాల వైపు మళ్లించే కుట్రా..- ఉసిరికాయలపల్లిలో గిరిజనుల ఆవేదన

ఖమ్మం, కారేపల్లి, నేటి శుభోదయ ::: గిరిజనుల భూములను రక్షించేందుకు రాజ్యాంగం ప్రత్యేక హక్కులు కల్పించినా, క్షేత్రస్థాయిలో వాటి అమలు ప్రశ్నార్థకంగా మారిందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఖమ్మం జిల్లా కారేపల్లి మండలం ఉసిరికాయలపల్లి గ్రామంలో ఓ గిరిజన మహిళ తన కుటుంబానికి చెందిన భూమి విషయంలో న్యాయం కోసం ఏళ్లుగా అధికారుల చుట్టూ తిరుగుతున్నా ఫలితం కనిపించకపోవడంతో తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.భూమికి సంబంధించిన వివాదంపై పలుమార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ అధికారులు స్పందించలేదని, కోర్టులు, జాతీయ, రాష్ట్ర కమిషన్లు ఇచ్చిన ఆదేశాలు సైతం అమలుకు నోచుకోవడం లేదని బాధితురాలు ఆరోపిస్తున్నారు. దీంతో గిరిజనుల భూ హక్కుల పరిరక్షణపై అనేక ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

- మరొకరి భూమిలో ఉప్పలమ్మ ప్రతిష్ఠ, ఎవరి అనుమతితో..

వివాదాస్పద భూమిలో అసలు యజమానుల ప్రమేయం లేకుండానే ఉప్పలమ్మ విగ్రహాన్ని ప్రతిష్ఠించడం, క్షుద్ర పూజలు నిర్వహించడం ఎంతవరకు సమంజసమనే ప్రశ్నలు గ్రామస్థుల నుంచి వినిపిస్తున్నాయి. భూ వివాదం పరిష్కారం కాకముందే ఇలాంటి చర్యలకు పాల్పడటం వెనుక ఉద్దేశ్యం ఏమిటని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.ఒకవైపు భూమి యాజమాన్యంపై వివాదం కొనసాగుతుండగా, మరోవైపు ఆ స్థలంలో పూజలు, ప్రతిష్ఠాపనలు నిర్వహించడం ద్వారా అసలు సమస్యను పక్కదారి పట్టించే ప్రయత్నం జరుగుతోందా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. దీనిపై అధికారులు స్పష్టత ఇవ్వాలని గిరిజన సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

గిరిజన చట్టాలకు తూట్లు, అమలు ఎక్కడ..



గిరిజన ప్రాంతాల్లో భూములను గిరిజనేతరుల చేతుల్లోకి వెళ్లకుండా నిరోధించేందుకు ప్రత్యేక చట్టాలు అమల్లో ఉన్నాయి. అయినప్పటికీ ఉసిరికాయలపల్లి ఘటనలో ఆ చట్టాల అమలుపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. చట్టాల ప్రకారం విచారణ జరిపి బాధితులకు న్యాయం చేయాల్సిన అధికారులు స్పందించకపోవడం పట్ల గిరిజన సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి.

- గిరిజన మహిళ కాబట్టే చిన్నచూపా..

తాను గిరిజన మహిళననే కారణంతోనే తన ఫిర్యాదులను అధికారులు తేలికగా తీసుకుంటున్నారని బాధితురాలు ఆరోపిస్తున్నారు. పలుమార్లు అధికారులను కలిసినా సమస్య పరిష్కారానికి స్పష్టమైన హామీ ఇవ్వలేదని, తమ వాదనను పూర్తిగా వినకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని ఆమె వాపోయారు.మహిళా సాధికారత, గిరిజన సంక్షేమం పేరుతో ప్రభుత్వాలు ఎన్నో ప్రకటనలు చేస్తున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో గిరిజన మహిళలు న్యాయం కోసం కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఎందుకు వచ్చిందని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.

- కోర్టు, కమిషన్ ఆదేశాలు అమలు చేయాల్సిన అవసరం లేదా..

భూమి వివాదానికి సంబంధించి న్యాయస్థానాలు, జాతీయ మరియు రాష్ట్ర స్థాయి కమిషన్లు ఇచ్చిన ఆదేశాలు అమలు కాకపోవడంపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. చట్టబద్ధ సంస్థల ఆదేశాలనే పట్టించుకోకపోతే సామాన్య గిరిజనులు ఎవరిని ఆశ్రయించాలని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

- జిల్లా ఉన్నతా ధికారులు జోక్యం చేసుకోవాలి

ఈ వ్యవహారంలో జిల్లా కలెక్టర్, ఐటీడీఏ అధికారులు, గిరి జన సంక్షేమ శాఖ ఉన్నతాధికారులు వెంటనే జోక్యం చేసుకుని వాస్తవ పరిస్థితులను పరిశీలించాలని గిరిజన సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు. బాధితురాలి ఫిర్యాదులను నిష్పక్షపాతంగా విచారించి చట్టాల ప్రకారం న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. - గిరిజనుల భూములు రక్షించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే గిరిజనుల జీవనాధారమైన భూములను కాపాడడం ప్రభుత్వ రాజ్యాంగబద్ధ బాధ్యత అని సామాజిక కార్యకర్తలు పేర్కొంటున్నారు. ఉసిరికాయలపల్లి ఘటనను కేవలం ఒక వ్యక్తిగత భూ వివాదంగా కాకుండా గిరిజన హక్కుల పరిరక్షణకు సంబంధించిన కీలక అంశంగా పరిగణించాలని వారు సూచిస్తున్నారు.“మరొకరి భూమిలో క్షుద్ర పూజలు నిర్వహించి, యజమానుల ప్రమేయం లేకుండా ఉప్పలమ్మను ప్రతిష్ఠించడం ద్వారా చట్టాన్ని, గిరిజనుల హక్కులను కాలరాస్తున్నారా” అనే ప్రశ్న ఇప్పుడు ఉసిరికాయలపల్లి నుంచి జిల్లా వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. గిరిజనులకు న్యాయం జరుగుతుందా.. లేక చట్టాలు కేవలం పుస్తకాలకే పరిమితమవుతాయా.. అనే ప్రశ్నలకు అధికార యంత్రాంగమే సమాధానం చెప్పాల్సి ఉంది.




మహిళల పై జరుగుతున్న మోసాలపట్ల అప్రమత్తం గా ఉండాలి

: సి ఐ గోపాల కృష్ణ



చింతూరు, నేటి శుభోదయ ::: మహిళలపై జరుగుతున్న అన్యాయాలు, అక్రమాలు, మొబైల్లో వచ్చే మెసేజ్ మోసాల పట్ల, అప్రమత్తంగా ఉండాలని సిఐ గోపాలకృష్ణ, ఎస్సై సంతోష్ కుమార్ పేర్కొన్నారు. మహిళల భద్రత గూర్చి అవగాహన సదస్సును చట్టి గ్రామం లో నిర్వహించారు.పోలీసువున్నతాధికారులైన జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ ఆదేశాల మేరకు ఏ.ఎస్.పి హేమంత్ కుమార్ అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామ గ్రామాన పోలీసుల ఆధ్వర్యంలో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ మేరకు శనివారంచట్టి గ్రామస్తులకు అవగాహన కల్పించారు.మొబైల్ వాడకం పెరిగిన ప్రతి మోసాలు పెరుగుతున్నాయని మహిళలు, యువత అప్రమత్తంగా ఉండాలని కోరారు.మహిళలను ఎవరైనా ఈవ్ టీజింగ్ చేస్తే 112 నెంబర్ కు కాల్ చేయాలన్నారు. విద్యార్థినులు శక్తి యాప్ ను డౌన్లోడ్ చేసుకోవాలన్నారు. మొబైల్ లో డిజిటల్ అరెస్ట్ చేశామని మొబైల్ వాడకం దారులకు అక్రమ కాల్స్ వస్తుంటాయని, అలాంటి అరెస్టులు ఏమి ఉండవని, ఆ విధమైన కాల్స్ వస్తే వెంటనే తమకు తెలపాలని కోరారు. అలాగేయువతను ఉద్దేశించి చెడు వ్యసనాలపై అవగాహన కల్పించారు. బహిరంగంగా మద్యం సేవించడం కూడా నేరమేనన్నారు. డ్రోన్ కెమెరాల ద్వారా నిఘా పెంచి బహిరంగంగా మద్యం సేవించే వారిని కనుగొని కేసులు పెడతామని, వదిలిపెట్టేది లేదని, అలాగే అతివేగంగా వాహనాలు నడపటం, లైసెన్సు లేకుండా వాహనాలు నడపటం, ద్విచక్ర వాహనంపై ముగ్గురు నలుగురు కూర్చోని ప్రయాణించటం నేరం అన్నారు. వాహన యజమానులు తమ మైనర్ బాల బాలికలకు వాహనాలు నడపటానికి ఇవ్వకూడదని, అలా ఇవ్వడం నేరమని మైనర్లకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులపై కేసులు పెడతామని పేర్కొన్నారు .గంజాయి సేవించడం, అక్రమ రవాణా చేయటం, అక్రమ రవాణా చేసే వారికి సహకరించటం నేరమేనని, జైలు జీవితం గడపాల్సి వస్తుందని, గంజాయి వ్యాపారం ద్వారా సంపాదించిన ఆస్తులు ఎవరికన్నా ఉంటే ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటుందని పేర్కొన్నారు.. మహిళల భద్రత గూర్చి మాట్లాడుతూ మొబైల్ వాడకం పెరిగిన తర్వాత మహిళలను లొంగదీసుకోవటానికి, అనేక రకాలుగా మోసాలు జరుగుతున్నాయని వారిపట్ల అప్రమత్తమై పోలీసులకు 112, శక్తి యాప్ ద్వారా వెంటనే సమాచారం ఇచ్చి తమను తాము రక్షించుకోవాలని వివరించారు. అపరిచిత వ్యక్తులు, అనుమానాస్పదంగా తిరిగే వ్యక్తులు తమ గ్రామాలకు వస్తే తమకు సమాచారం అందించాలని కోరారు.అలాగే రోడ్డు భద్రత నియమాలు ప్రతి ఒక్కరు పాటించాలని కోరారు. రోడ్డు భద్రత నియమాలు పాటిస్తామని యువత, కుయిగూరు ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సిఐ గోపాలకృష్ణ, యస్ ఐ సంతోష్ కుమార్,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

జూబ్లీహిల్స్ లో నిర్వహించిన బీఎల్ఏ ల శిక్షణ శిబిరంలో పాల్గొన్న సికింద్రాబాద్ పార్లమెంటరీ నియోజకవర్గ ఇన్ చార్జ్, ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి, పలువురు ప్రముఖులు



హైదరాబాద్, నేటి శుభోదయ ::: వెంగళరావు నగర్ డివిజన్ పరిధిలోని మధురానగర్‌లో ఉన్న సాగి రామకృష్ణ కమిటీ హాల్‌లో సికింద్రాబాద్ డీసీసీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) పై బూత్ లెవల్ ఏజెంట్ల (బిఎల్ఏ) అవగాహన, శిక్షణ శిబిరం కార్యక్రమానికి సికింద్రాబాద్ పార్లమెంటరీ నియోజకవర్గ ఇన్ చార్జ్, ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి, జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే వి. నవీన్ యాదవ్ హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో ఏఐసీసీ కార్యదర్శి సచిన్ సావంత్, మహ్మద్ అజహరుద్దీన్, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, సికింద్రాబాద్ డీసీసీ అధ్యక్షులు దీపక్ జాన్ శిక్షణ కార్యక్రమ నిర్వాహకురాలు ధనలక్ష్మి , స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, బూత్ లెవల్ ఏజెంట్లు (బిఎల్ఏలు) తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి, ఎమ్మెల్యే నవీన్ యాదవ్ ప్రముఖులు మాట్లాడుతూకాంగ్రెస్ పార్టీకి బిఎల్ఏ లే వెన్నెముక అని, పార్టీ బలోపేతం, ఓటర్ల జాబితా పరిరక్షణలో వారి పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు.ప్రతి బిఎల్ఏ క్రియాశీలకంగా పనిచేస్తూ ఓటర్ల సమస్యలను గుర్తించి పరిష్కరించడంలో ముందుండాలని సూచించారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని 12 డివిజన్ల పరిధిలో ప్రజలకు మరింత చేరువయ్యేలా 25 బిఎల్ఏ కార్యాలయాలను ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఈ కార్యాలయాలు ఓటర్లకు అవసరమైన సేవలు, మార్గదర్శకత్వం అందించే కేంద్రాలుగా పనిచేస్తాయని పేర్కొన్నారు. దేశంలోని పలు రాష్ట్రాల్లో కోట్లాది మంది ఓటర్ల పేర్లు ఓటర్ల జాబితా నుంచి తొలగించబడిన సంఘటనలను ప్రస్తావిస్తూ, ప్రజల్లో ఓటు హక్కు పై చైతన్యం నింపేలా, ప్రజాస్వామ్య వ్యవస్థపై సరైన అవగాహన కల్పించేలా బీఎల్ఎలు కృషి చేయాలని పిలుపునిచ్చారు.



తంగడంచ గ్రామంలో భారీ కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్

మాదక ద్రవ్యాల నిర్మూలనే లక్ష్యం: ఎస్పై మల్లికార్జున

నంద్యాల, జూన్ 13:నంద్యాల జిల్లాను మాదక ద్రవ్యాల రహిత జిల్లాగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో జిల్లా ఎస్పీ సునీల్ షోరాన్, ఐపీఎస్ ఆదేశాల మేరకు పోలీసులు విస్తృత చర్యలు చేపడుతున్నారు. ఆత్మకూరు డీఎస్పీ రామాంజనేయ పర్యవేక్షణలో జూపాడుబంగ్లా మండలం తంగడంచ గ్రామంలో శనివారం భారీ కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. జూపాడుబంగ్లా ఎస్సై మల్లికార్జున ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది గ్రామంలోని పలు అనుమానిత గృహాలు, వాణిజ్య సంస్థల్లో క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టారు. గంజాయి మరియు ఇతర మాదక ద్రవ్యాల అక్రమ నిల్వ, విక్రయాలు, వినియోగం వంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు.అనంతరం గ్రామ యువతకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మాదక ద్రవ్యాల వినియోగం వల్ల శారీరక, మానసిక ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడటంతో పాటు యువత భవిష్యత్తు దెబ్బతింటుందని పోలీసులు వివరించారు. మాదక ద్రవ్యాల నిర్మూలనలో ప్రజల భాగస్వామ్యం అత్యంత ముఖ్యమని పేర్కొన్నారు.ఈ సందర్భంగా గ్రామస్థులతో సామూహిక మాదక ద్రవ్య వ్యతిరేక ప్రతిజ్ఞ చేయించారు. హానికరమైన మత్తు పదార్థాలకు దూరంగా ఉంటామని, చట్ట అమలులో పోలీసులకు సహకరిస్తామని, మాదక ద్రవ్య రహిత సమాజ నిర్మాణానికి కృషి చేస్తామని గ్రామస్థులు ప్రతిజ్ఞ చేశారు.తంగడంచ గ్రామంలో ప్రస్తుతం ప్రశాంత పరిస్థితులు నెలకొన్నాయని, గ్రామం పోలీసుల నిరంతర పర్యవేక్షణలో ఉంటుందని అధికారులు తెలిపారు. మాదక ద్రవ్యాల నిర్మూలన కోసం ప్రజలు పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

దొంగిలించబడిన ఎద్దులను గుర్తించి స్వాధీనం చేసుకున్న పోలీసులు

బ్రాహ్మణకొట్కూరు ఎస్సై మణికంఠ

బ్రాహ్మణకొట్కూరు, జూన్ 13:బ్రాహ్మణకొట్కూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని బ్రాహ్మణకొట్కూరు గ్రామంలో ఇటీవల దొంగిలించబడిన సుమారు రూ. 2 లక్షల విలువైన రెండు ఎద్దులను పోలీసులు నాలుగు రోజుల పాటు గాలింపు చర్యలు చేపట్టి గుర్తించి స్వాధీనం చేసుకున్నారు.బాధిత రైతు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు ప్రత్యేక బృందాలతో దర్యాప్తు ప్రారంభించారు. నాలుగు రోజుల పాటు పరిసర ప్రాంతాల్లో విస్తృతంగా గాలింపు నిర్వహించి, చోరీకి గురైన ఎద్దులను గుర్తించి స్వాధీనం చేసుకుని బాధితుడికి అప్పగించారు.ఈ సందర్భంగా రైతులు పోలీసుల తక్షణ స్పందన, సమర్థవంతమైన దర్యాప్తును అభినందించారు. గ్రామీణ ప్రాంతాల్లో పశువుల చోరీలను అరికట్టేందుకు కఠిన చర్యలు కొనసాగిస్తామని పోలీసులు తెలిపారు.ఎద్దులను తిరిగి గుర్తించి బాధిత రైతుకు అప్పగించడంతో గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. పోలీసుల అప్రమత్తత వల్ల రైతుకు జరిగిన నష్టం తప్పిందని స్థానికులు పేర్కొన్నారు.

రాత్రివేళల్లో విస్తృత విజిబుల్ పోలీసింగ్

నేర నియంత్రణ, ప్రజల భద్రతే లక్ష్యం: ఎస్పీ విక్రాంత్ పాటిల్

కర్నూలు, జూన్ 13:కర్నూలు జిల్లాలో నేర నియంత్రణ, ప్రజల భద్రత లక్ష్యంగా రాత్రి వేళల్లో విజిబుల్ పోలీసింగ్ కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ తెలిపారు. ఆయన ఆదేశాల మేరకు జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో పోలీసులు ప్రత్యేక తనిఖీలు చేపడుతున్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా అనుమానాస్పద వాహనాలను తనిఖీ చేస్తూ నేరాల నివారణకు చర్యలు తీసుకుంటున్నారు. కర్నూలు, ఎమ్మిగనూరు, పత్తికొండ, ఆదోని సబ్‌డివిజన్‌ల పరిధిలో విజిబుల్ పోలీసింగ్ నిర్వహించారు.కర్నూలు నగరంలో మూడవ పట్టణ సీఐ శేషయ్య ఆధ్వర్యంలో బ్లూ కోల్ట్స్, క్యూఆర్టీ పోలీసు బృందాలు పాల్గొని కట్టుదిట్టమైన తనిఖీలు చేపట్టాయి. ఈ సందర్భంగా డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు కూడా నిర్వహించారు.అదేవిధంగా రహదారి ప్రమాదాల నివారణ కోసం “స్టాప్, ఫేస్ వాష్ అండ్ గో” కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారు. వాహనదారులు అప్రమత్తంగా ప్రయాణించి రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని పోలీసులు సూచించారు.ప్రజలు పోలీసులకు సహకరించాలని, ఎక్కడైనా అనుమానాస్పద వ్యక్తులు లేదా ఘటనలు గమనిస్తే వెంటనే సమాచారం అందించాలని కోరారు. అత్యవసర పరిస్థితుల్లో డయల్ 112 లేదా డయల్ 100కు సమాచారం ఇవ్వాలని సూచించారు.

రహదారి ప్రమాదాల నియంత్రణే లక్ష్యం

డీఐజీ కోయ ప్రవీణ్, ఎస్పీ విక్రాంత్ పాటిల్

కర్నూలు, జూన్ 13:రహదారి ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ నిబంధనలను కచ్చితంగా అమలు చేయడం, ప్రజల్లో అవగాహన పెంపొందించడమే లక్ష్యమని కర్నూలు రేంజ్ డీఐజీ డాక్టర్ కోయ ప్రవీణ్ ఐపీఎస్, జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ తెలిపారు. ప్రతి శనివారం రోడ్డు భద్రతపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా పోలీసు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.ఈ సందర్భంగా శనివారం జిల్లా వ్యాప్తంగా వివిధ పోలీసు స్టేషన్‌ల పరిధిలో రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనలపై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. మైనర్లు వాహనాలు నడపకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, అతివేగం, ఓవర్‌లోడ్, మద్యం సేవించి వాహనాలు నడపడం వంటి చర్యలకు దూరంగా ఉండాలని వివరించారు.2026 జనవరి 1 నుంచి జూన్ 12 వరకు ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై భారీ స్థాయిలో ఈ-చలాన్లు నమోదు చేసినట్లు ఎస్పీ విక్రాంత్ పాటిల్ తెలిపారు. ఈ కాలంలో:ఓవర్ స్పీడ్‌కు పాల్పడిన 3,920 మందిపై జరిమానాలు విధించారు.హెల్మెట్ లేకుండా వాహనాలు నడిపిన 3,016 మందిపై కేసులు నమోదు చేశారు.సెల్‌ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడిపిన 1,054 మందిపై ఈ-చలాన్లు జారీ చేశారు.4,085 డ్రంకెన్ డ్రైవింగ్ కేసులు నమోదు చేశారు.7,675 ఓపెన్ డ్రింకింగ్ కేసులు నమోదు చేసినట్లు వెల్లడించారు.ప్రజలు ట్రాఫిక్ నిబంధనలను పాటించడం ద్వారా రహదారి ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని, భద్రతాయుత ప్రయాణం ప్రతి ఒక్కరి బాధ్యత అని అధికారులు పేర్కొన్నారు.

స్వచ్ఛత వైపు సమిష్టి అడుగులు

ఆపరేషన్ క్లీన్ స్వీప్‌తో ప్రతి వార్డులో పరిశుభ్రత ముద్ర

కర్నూలు, జూన్ 13:నగరాన్ని పరిశుభ్రంగా, సుందరంగా తీర్చిదిద